www.peoplesnews.in

హైదరాబాద్
# పీపుల్స్ న్యూస్
ప్రజల గొంతుక...
దినపత్రిక

ఎడిటర్ : కె. శ్రావణ్ కుమార్

తెలంగాణ - ఆంధ్రప్రదేశ్   సంపుటి : 15   సంచిక : 04   గురువారం, సెప్టెంబర్ 25, 2025, పేజీలు - 12   వెల: 2/-

Circulated to Hyderabad, Rangareddy, Karimnagar, Nalgonda, Adilabad, Mahaboobnagar, Khammam, Medak, Warangal, Nizamabad

రండి.. అక్షరాన్ని
అనుకున్న విధంగా రాద్దాం

అసలైన అక్షరాన్ని రుచి చూపేందుకు..
కన్నది విన్నది పంచుకున్నది ప్రజలకు అందించాలని..
వారి సాధకబాధకాల్లో మమేకమై
పరిష్కార మార్గాలకు దిక్సూచిగా
మారాలని అనుకుంటున్నారా? విశాలమైన జర్నలిజం
వృత్తిలో రాణించాలని కోరుకుంటున్నారా? అయితే..

హైదరాబాద్ పీపుల్స్ న్యూస్ దినపత్రిక
జిల్లా, మండల మరియు నియోజకవర్గాల
వారిగా రిపోర్టర్లు కావలెను
సంప్రదించండి
తెలంగాణ | ఆంధ్రప్రదేశ్
9866330400

## మున్నేరుకి రిటైనింగ్
# వాల్ నిర్మాణం

● రూ 525.36 కోట్ల వ్యయంతో పనులు ● ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తున్న మంత్రి పొంగులేటి



**ఖమ్మం,సెప్టెంబర్24:** ఖమ్మం నగర ప్రజల వరద ముంపు సమస్యకు శాశ్వత పరిష్కారానికి రూ 525.36 కోట్ల వ్యయంతో మున్నేరుకి రిటైనింగ్ వాల్ నిర్మాణాన్ని ప్రజా ప్రభుత్వం చేపట్టింది. తెలంగాణలో విద్య, వైద్యం, వ్యవసాయ మార్కెటింగ్, వర్తక, వ్యాపార రంగాలలో వేగంగా అభివృద్ధి చెందుతున్న నగరాల్లో ఖమ్మం అగ్రగామిగా నిలుస్తుంది. అయితే ఖమ్మం నగరం మధ్య నుండి ప్రవహిస్తున్న మున్నేరు వాగు ప్రతి ఏటా వర్షాకాలంలో ఉధృతంగా పొంగి, పరిసర ప్రాంతాల ఇండ్లు, వర్తక , వ్యాపార సంస్థలు, పంటలు వరద ముంపునకు గురవుతున్నాయి. మారిన వాతావరణ మార్పుల ప్రభావం వల్ల వస్తున్న ఆకస్మిక వర్షాలు, క్లౌడ్ బస్ట్ లతో ప్రభుత్వ మౌళిక వసతులకు కూడా మిగతా2లో...

## గ్రూప్-1 విజేతలకు
# ఊరట

● పునఃమూల్యాంకన ఆదేశాలపై స్టే ● సింగిల్ జడ్జి ఉత్తర్వులు రద్దు చేసిన ధర్మాసనం ● అక్టోబర్ 16కు విచారణ వాయిదా




**హైదరాబాద్,సెప్టెంబర్ 24:** గ్రూప్-1 పరీక్షలను రద్దు చేయాలని సింగిల్ బెంచ్ ఇచ్చిన తీర్పుపై హైకోర్టు స్టే విధించింది. ఈ అంశంలో టీజీపీఎస్సీకి హైకోర్టులో ఊరట లభించింది. సింగిల్ బెంచ్ ఇచ్చిన తీర్పుపై హైకోర్టు డివిజన్ బెంచ్ స్టే విధించింది. గ్రూప్-1 నియామకాలు చేపట్టుకోవచ్చని స్పష్టం చేసింది. అనంతరం తదుపరి విచారణను వచ్చేనెల 16కి వాయిదా వేసింది.గ్రూప్-1 తుది మార్కుల జాబితా, జనరల్ ర్యాంకింగ్స్‌ను రద్దు చేస్తూ ఇటీవల సింగిల్ బెంచ్ తీర్పు వెలువరించింది. మెయిన్స్ జవాబు పత్రాలను 8 నెలల్లో పునఃమూ ల్యాంకనం చేయించాలని.. లేదంటే పరీక్షలను రద్దు చేసి మళ్లీ నిర్వహించాలని ఆదేశించింది. సింగిల్ బెంచ్ తీర్పుపై టీజీపీఎస్సీ డివిజన్ బెంచ్‌లో అప్పీల్ చేసింది. దీనిపై హైకోర్టులో బుధవారం విచారణ జరిగింది. పిటిషన్ విచారణ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం తరఫు న ఏజీ సుదర్శన్‌రెడ్డి వాదనలు వినిపించారు. తుది మార్కుల జాబితా, జనరల్ ర్యాంకింగ్ మిగతా2లో...

## విజయవాడలో ఉపరాష్ట్రపతి
# పర్యటన

● ఘనంగా స్వాగతం పలికిన గవర్నర్, చంద్రబాబు తదితరులు ● ఇంద్రకీలాద్రిపై దుర్గమ్మను దర్శించుకున్న రాధాకృష్ణన్ ● పున్నమి ఘాట్‌లో విజయవాడ ఉత్సవ్‌కు హాజరు ● ఆంధ్రప్రదేశ్ దేశానికి అన్నపూర్ణ అంటూ కితాబు



**విజయవాడ, సెప్టెంబర్ 24:** తొలిసారి విజయవాడకు వచ్చిన ఉపరాష్ట్రపతి సీపీ రాధాకృష్ణన్ విజయవాడ కనక దుర్గమ్మను దర్శించుకున్నారు. బుధవారం ఇంద్రకీలాద్రి ఆలయానికి చేరుకున్న ఉపరాష్ట్రపతికి ఎండోమెంట్ కమిషనర్ సీహెచ్ రామచంద్ర మోహన్, మంత్రి పార్థసారథి, ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ లక్ష్మీశ, మున్సిపల్ కమిషనర్ ధ్యాన్చంద్, బోర్ర గాంధీ స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఉత్సవ కమిటీ- సభ్యులను, మీడియా మిత్రులను కలిసి వైస్ ప్రెసిడెంట్ షేక్ హ్యాండ్ ఇచ్చారు. ఆపై ఇంద్రకీలాద్రి అమ్మవారిని కుటుంబ సమేతంగా దర్శించుకున్నారు. అమ్మవారి దర్శనానంతరం వేద పండితుల చేత వేద ఆశీర్వచరం పొందారు. తరువాత అమ్మవారి మిగతా2లో...



## బీహార్ ఎన్నికలతో మోడీ పాలనకు
# ముగింపు

అభివృద్ధి, సంక్షేమాన్ని కోరుకుంటున్న ప్రజలు

నితీశ్ కుమార్‌ను భారంగా భావిస్తున్న బిజెపి

ఎన్‌డిఎలో తారాస్థాయికి అంతర్గత కలహాలు

కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ సమావేశంలో ఖర్గే

**పాట్నా, సెప్టెంబర్ 24:** బిహార్ అసెంబ్లీ ఎన్నికలు ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అవినీతి పాలన ముగింపునకు నాంది పలుకుతాయని కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే అన్నారు. బిహార్ ప్రజలు బీజేపీ రెలిజియస్ పోలరైజేషన్‌పై ఏమాత్రం ఆసక్తిగా లేరని, అభివృద్ధి, సంక్షేమంతో కూడిన రాజకీయాలను కోరుకుంటున్నారని చెప్పారు. బిహార్‌లోని ఎన్డీయేలో అంతర్గత కలహాలు చాలా స్పష్టంగా కనిపిస్తున్నాయని, ముఖ్యమంత్రి నితీష్‌కుమార్‌ను ఒక భారంగా బీజేపీ భావిస్తోందని అన్నారు. మిగతా2లో...

## బీహార్‌కు కేంద్రం
# వరాల జల్లు

ఎన్నికల దృష్ట్యా పలు ప్రాజెక్టులకు ఆమోదం

రూ.6వేల కోట్ల విలువైన రైల్వే, రహదారి అభివృద్ధి ప్రాజెక్టులు

దేశవ్యాప్తంగా ప్రభుత్వ మెడికల్ కాలేజీల్లో 5023 ఎంబీబీఎస్ సీట్ల పెంపు: కేంద్ర కేబినేట్ కీలక నిర్ణయాలు



**న్యూఢిల్లీ, సెప్టెంబర్ 24:** అసెంబ్లీ ఎన్నికల వేళ బిహార్‌పై కేంద్ర ప్రభుత్వం వరాల జల్లు కురిపించింది. రాష్ట్రంలో సుమారు రూ.6వేల కోట్ల విలువైన రైల్వే, రహదారి అభివృద్ధి ప్రాజెక్టులకు ఆమోదం తెలిపింది. దీంతో పాటు దేశవ్యాప్తంగా వైద్యవిద్య సీట్ల పెంపునకు కేంద్రం ఆమోద ముద్ర వేసింది. ప్రధాని మోదీ అధ్యక్షతన జరిగిన ఆర్థిక వ్యవహారాల కేబినెట్ కమిటీ- సమావేశంలో తీసుకున్న కీలక నిర్ణయాలకు సంబంధించిన వివరాలను మిగతా2లో...

## గ్లోబల్ హెల్త్ కేర్ హబ్'గా
# హైదరాబాద్

హెచ్‌సీఏ హెల్త్‌కేర్' సంస్థ జిపిసి ప్రారంభం

హైదరాబాద్‌లో సర్వీస్ ప్రారంభించిన శ్రీధర్ బాబు



**హైదరాబాద్,సెప్టెంబర్ 24:** హైదరాబాద్‌ను 'గ్లోబల్ హెల్త్ కేర్ హబ్'గా తీర్చిదిద్దాలన్నదే తమ ప్రభుత్వ సంకల్పమని రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు అన్నారు. ఆరోగ్య సంరక్షణలో ప్రపంచ ప్రఖ్యాతి గాంచిన 'హెచ్‌సీఏ హెల్త్‌కేర్' సంస్థ గ్లోబల్ క్యాపబిలిట- సెంటర్ (జీసీసీ)ను ఆయన రాయదుర్గంలో బుధవారం లాంఛనంగా ప్రారంభించారు. 'హెచ్‌సీఏ హెల్త్‌కేర్ ప్రధానంగా అమెరికా, యూకేలలో కార్యకలాపాలను నిర్వహిస్తోంది. ఈ సంస్థకు 190 ఆసుపత్రులు, 2,400 కేర్ సైట్లు- ఉన్నాయి. మొత్తం 3.16 లక్షల మంది ఉద్యోగులు పనిచేస్తున్నారు. ఈ ఫార్చ్యూన్ 100 కంపెనీ వార్షిక ఆదాయం మిగతా2లో...

## గిగ్ వర్కర్లకు ద్రోహం
# చేసిన కాంగ్రెస్

● ఎన్నికల ముందు హామీ ఇచ్చి ఇప్పుడు మోసం ● వారి సమస్యలపై ప్రభుత్వాన్ని నిలదీస్తాం ● గిగ్ వర్కర్లకు కెటిఆర్ భరోసా



**హైదరాబాద్,సెప్టెంబర్ 24:** గిగ్ వర్కర్స్‌కు కాంగ్రెస్ పార్టీ తీరని ద్రోహం చేసిందని బిఆర్ఎస్ వర్కింగ్ ప్రసిడెంట్ కేటీఆర్ అన్నారు. అభయ హస్తం డిక్లరేషన్‌లో గిగ్, ప్లాట్‌ఫాం కార్మికులకు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఎన్నికల ప్రచారంలో గిగ్ వర్కర్స్ కోసం ప్రత్యేక డిక్లరేషన్ విడుదల చేసిన కాంగ్రెస్ పార్టీ.. అధికారంలోకి వచ్చాక వారిని పట్టించుకోవడం లేదని మండిపడ్డారు. తెలంగాణ గిగ్ అండ్ ప్లాట్‌ఫాం వర్కర్స్ యూనియన్ సభ్యులు బుధవారం తెలంగాణ భవన్‌లో కేటీఆర్‌ను కలిశారు. తాము ఎదుర్కొం టున్న సమస్యలను వివరించారు. కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీల్లో ఒక్కటి కూడా అమలు చేయడం లేదని అన్నారు. గిగ్ వర్కర్స్‌కు అండగా ఉంటామన్న కేటీఆర్... వారి సమస్యల పరిష్కారం కోసం ప్రభుత్వాన్ని నిలదీస్తామని చెప్పారు. కాంగ్రెస్ హామీ ఇచ్చినట్లు- గిగ్ వర్కర్స్ వెల్ఫేర్ మిగతా2లో...

## బిసి రిజర్వేషన్లపై హైకోర్టులో పిటిషన్లు

● కొట్టివేసిన తెలంగాణ హైకోర్టు

2లో ▶

## లద్దాఖ్‌కు రాష్ట్ర హోదా డిమాండ్

⏭ఉద్రిక్తంగా మారిన ఆందోళన ⏭పోలీస్ కాల్పుల్లో నలుగురు మృతి



**శ్రీనగర్, సెప్టెంబర్ 24:** లద్దాఖ్‌కు రాష్ట్ర హోదా కల్పించాలని డిమాండ్ చేస్తూ లేహ్ నగరంలో చేపట్టిన నిరసన కార్యక్ర మాలు హింసాత్మకంగా మారాయి. ఆందోళన కారులు, భద్రతా దళాలకు మధ్య జరిగిన ఘర్షణల్లో నలుగురు మృతి చెందారు. మరో 30 మందికి గాయాలైనట్లు అధికారులు వెల్లడించా రు. అయితే, పోలీసులు జరిపిన కాల్పుల్లోనే నలుగురు యువకులు మృతిచెందారని, గాయ పడిన వారి సంఖ్య ఎక్కువ ఉందని ఆందోళన కారులు ఆరోపించారు. లద్దాఖ్‌కు రాష్ట్ర హోదాతో పాటు- ఆరో షెడ్యూల్ పొడిగింపు డిమాండ్ చేస్తూ స్థానికంగా కొంతకాలంగా స్థానికంగా నిరసనలు కొనసాగుతున్నాయి. ఈ క్రమంలో సెప్టెంబర్ 10 నుంచి ఓ పదిహేను మంది ఆమరణ దీక్షకు దిగారు. ఇందులో ఇద్దరి పరిస్థితి విషమంగా మారడంతో సెప్టెంబర్ 23 సాయంత్రం వారిని ఆసుపత్రికి తరలించారు. ఈ నేపథ్యంలో లద్దాఖ్ అపెక్స్ బాడీ యువజన విభాగం తాజా నిరసనలకు పిలుపునిచ్చింది. ఈ క్రమంలోనే లేహ్ నగరంలో మిగతా2లో...

# విజయవాడలో ఉపరాష్ట్రపతి పర్యటన

(మొదటి పేజీ తరువాయి)

లడ్డూ ప్రసాదాన్ని, చిత్రపటాన్ని ఉపరాష్ట్రపతి సీపీ రాధాకృష్ణన్‌కు ఆలయ ఈవో అందజేశారు. తరవాత ఉపరాష్ట్రపతి సీపీ రాధాకృష్ణన్ పున్నమి ఘాట్‌లో నిర్వహిస్తున్న విజయవాడ ఉత్సవ్‌లో పాల్గొన్నారు. ఉపరాష్ట్రపతి అయ్యాక తొలిసారి విజయవాడ పర్యటనకు రావడం సంతోషంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో ఆయన ప్రసంగించారు. ఆంధ్రప్రదేశ్ దేశానికి అన్నపూర్ణలాంటిది. ఈ రాష్ట్రం అన్ని రంగాల్లో దూసుకెళ్తోంది. విజయవాడ హాట్ సిటీ–.. కూల్ పీపుల్. ఇది అభివృద్ధి చెందిన గొప్ప నగరంగా మారాలి. చంద్రబాబు నాయకత్వంలో రాష్ట్రం వికసిత్ ఆంధ్రప్రదేశ్ దిశగా దూసుకెళ్తోంది. ఈ పర్యటనను నా జీవితంలో మరిచిపోలేను. తెలుగువారి సంస్కృతి, సంప్రదాయాలు చాలా గొప్పవి. ప్రజలందరికీ దుర్గమ్మ ఆశీస్సులు ఉండాలి.. జై ఆంధప్రదేశ్‘ అని ఉపరాష్ట్రపతి అన్నారు. అంతకుముందు విజయవాడ పర్యటన నిమిత్తం గన్నవరం ఎయిర్‌పోర్ట్‌కు చేరుకున్న ఉపరాష్ట్రపతికి గవర్నర్ నజీర్, సీఎం చంద్రబాబు నాయుడు స్వాగతం పలికారు. అనంతరం అక్కడి నుంచి దుర్గమ్మ సన్నిధికి చేరుకుని అమ్మవారిని దర్శించుకున్నారు. అక్కడి నుంచి బయలుదేరి విజయవాడ ఉత్సవ్‌లో పాల్గొననున్నారు. మరోవైపు ఉపరాష్ట్రపతి దుర్గమ్మ దర్శనం నేపథ్యంలో ఆలయంలో వీఐపీ, వీవీఐపీ దర్శనాలు నిలుపుదల చేశారు. ఇంద్రకీలాద్రి అమ్మవారి ఆలయంలో బుధవారం మధ్యాహ్నం మూడు గంటల నుంచి 6 గంటల వరకు వీఐపీ దర్శనాలు రద్దు చేశారు. వీఐపీలు, వీవీఐపీలు తమకి సహకరించాలని ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ లక్ష్మీశ విజ్ఞప్తి చేశారు.

# బీహార్‌కు కేంద్రం వరాల జల్లు

(మొదటి పేజీ తరువాయి)

కేంద్ర మంత్రి అశ్వినీ వైష్ణవ్ మీడియాకు వెల్లడించారు. బిహార్‌లో రైల్వేకు సంబంధించి రూ.2192 కోట్లతో భక్తియార్‌పూర్–రాజ్‌గిర్–తిలయ్యా డబ్లింగ్ పనులకు కేబినెట్ ఆమోదం తెలిపింది. ఇక సాహెబ్‌గంజ్–అరెరాజ్–బెతియా మధ్య రూ.3822 కోట్లతో 78.9 కి.మీ నాలుగు వరుసల జాతీయ రహదారి నిర్మాణానికి గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. ఈ గ్రీన్‌ఫీల్డ్ ప్రాజెక్టుతో రాజధాని పట్నా–బెతియా మధ్య కనెక్టివిటీ– మెరుగు పడుతుందని కేంద్ర ప్రభుత్వం వెల్లడించింది. వీటితోపాటు– దేశీయ నౌకా నిర్మాణం, సముద్ర రంగాల పునరుజ్జీవనానికి కేంద్రం ఆమోదం తెలిపింది. ఇందుకోసం రూ.69,725 కోట్ల ప్యాకేజీకి కేబినెట్ ఆమోదముద్ర వేసింది. దేశవ్యాప్తంగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ వైద్య కళాశాలలను బలోపేతం చేయడంలో భాగంగా కేంద్ర కేబినెట్ మరో నిర్ణయం తీసుకుంది. కొత్తగా 5వేల పీజీ సీట్లకు ఆమోదం తెలిపింది. వీటితోపాటు– కేంద్ర ప్రాయోజిత కార్యక్రమం మూడో ఫేజ్ కింద 2028–29 నాటికి ఇప్పటికే ఉన్న ప్రభుత్వ మెడికల్ కాలేజీల్లో 5023 ఎంబీబీఎస్ సీట్లను పెంచాలని నిర్ణయించింది. ఈ పథకం అమలుకు సంబంధించి కేంద్ర ఆరోగ్య కుటుంబ సంక్షేమ శాఖ పూర్తి మార్గదర్శకాలు జారీ చేయనుంది. దేశంలో పోస్ట్ గ్రాడ్యుయేట్, అండర్ గ్రాడ్యుయేట్ వైద్య విద్య సీట్లలో భారీ పెంపునకు కేంద్రమంత్రివర్గం ఆమోదం తెలిపింది. 5,023 ఎంబీబీఎస్ సీట్లను పెంచడానికి, ప్రస్తుత ప్రభుత్వ వైద్య కళాశాలల అప్‌గ్రేడ్ కోసం సెంట్రల్ స్పాన్సర్డ్ స్కీమ్ విస్తరణకు కేంద్ర కేబినెట్ ఆమోదం తెలిపింది. ఫలితంగా దేశంలో వైద్య విద్య సామర్థ్యాన్ని గణనీయంగా పెంచేందుకు వీలవుతుంది సెంట్రల్ స్పాన్సర్డ్ స్కీమ్ 3వ దశ కింద ప్రస్తుత ప్రభుత్వ వైద్య కళాశాలల అప్‌గ్రేడేషన్ ద్వారా 5,000 కొత్త పోస్ట్‌గ్రాడ్యుయేట్ సీట్లు–, 5,023 ఎంబీబీఎస్ సీట్లు– పెంచేందుకు ఆమోదం తెలిపింది. తాజా మార్పులతో దేశవ్యాప్తంగా ఎంబీబీఎస్ సీట్లు– 1,18,190కి, పీజీ సీట్లు– 74,306కి చేరుకుంటాయి. మొత్తం రూ.15,034.50 కోట్ల బడ్జెట్ (2025–26 నుంచి 2028–29 వరకు)తో ఈ కార్యక్రమాన్ని అమలు చేస్తారు. ఇందులో కేంద్రం వాటా రూ.10,303.20 కోట్లు– కాగా.. రాష్ట్రాల వాటా రూ.4,731.30 కోట్లు. ఈ విస్తరణ వైద్యులు, స్పెషలిస్టుల సంఖ్యను పెంచి గ్రామీణ, వెనుకబడిన ప్రాంతాల్లో ఆరోగ్య సేవలను మెరుగుపరుస్తుంది. ఇది విద్యార్థులకు మరిన్ని వైద్య వృత్తి అవకాశాలు, ఉద్యోగాలు సృష్టించడంతోపాటు– భారతదేశాన్ని సరసమైన ఆరోగ్య సేవల గ్లోబల్ హబ్‌గా మార్చుతుంది. ఇప్పటికే దేశంలో 808 మెడికల్ కళాశాలలో 1,23,700 ఎంబీబీఎస్ సీట్లు– ఉన్నప్పటికీ, డిమాండ్‌కు తగ్గట్టు సామర్థం పెంచడం అవసరమని ప్రభుత్వం గుర్తించింది. ఆరోగ్య మంత్రిత్వ శాఖ ఈ మార్పుల అమలుకు మార్గదర్శకాలు వెంటనే జారీ చేస్తుంది. ఈ నిర్ణయం యూనివర్సల్ హెల్త్ కవరేజ్ లక్ష్యాన్ని సాకారం చేస్తూ, దేశ ఆరోగ్య వ్యవస్థను బలోపేతం చేస్తుందని నిపుణులు అంటున్నారు.

# మున్నేరుకి రిటైనింగ్ వాల్ నిర్మాణం

(మొదటి పేజీ తరువాయి)

తీవ్ర నష్టం జరుగుతున్నది. పనులకు వెళ్ళిన వారు, ఇంటికి వచ్చి సామాన్లు, నిత్యావసరాలు సర్దుకునే వెసులుబాటు– లభించదు. దీనితో వందలాది కుటుంబాలు సర్వస్వం కోల్పోయి, కట్టు– బట్టలతో రోడ్డున పడుతున్నాయి. రోడ్లు ,విద్యుత్ స్తంబాలు, సబ్ స్టేషన్లు, పాఠశాల భవనాలు, తాగునీటి వసతు లు, పైపు లైన్లు , ఆరోగ్య కేంద్రాలు దెబ్బతింటు–న్నవి. రూరల్ మండలం లో పంటలు ముంపుకు గురవుతాయి. ఉదాహరణకు 2024 సెప్టెంబర్లో సంభవించిన క్లౌడ్ బస్ట్ తో మున్నేరుకు వచ్చిన ఆకస్మిక వరద ముంపుతో ప్రభుత్వ మౌలిక సదుపాయాలకు రూ. 757 కోట్ల నష్టం జరిగినట్లు– అధికారులు అంచనా వేశారు. వరద ముంపు ప్రాంతాల్లో ముఖ్యమంత్రి ఎ రేవంత్ రెడ్డి పర్యటించి, బాధిత కుటు–ంబాలను పరామర్శించారు. మున్నేరు వాగు రివిట్‌మెంట్ వాల్ పనులు వేగంగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. మున్నేరు వాగుకు 5,863 చదరపు కిలోమీటర్ల విస్తీర్ణం నుండి గరిష్టంగా 10 వేల క్యుమెక్స్ వరద ప్రవహిస్తుంది. ఖమ్మం నగరం మధ్య నుండి ప్రవహిస్తున్న మున్నేరు వాగుకు ఎడమ వైపు డ్రైనేజ్ వ్యవస్థ ద్వారా 379 క్యూమెక్స్ , కుడి వైపు డ్రైనేజ్ వ్యవస్థ ద్వారా 605 క్యూమెక్స్ వరద డిశ్చార్జ్ అవుతుంది. పరివాహక ప్రాంతం, నగరం నుంచి వచ్చే వరద గరిష్ట స్థాయిని దృష్టిలో ఉంచుకుని, మున్నేరు వాగుకు రెండు వైపుల సిమెంట్ కాంక్రీట్ రక్షణ గోడ పనులను ప్రభుత్వం మంజూరు చేసింది. మున్నేరు వాగు వరద ముంపు సమస్యకు శాశ్వత పరిష్కారానికి ప్రజా ప్రభుత్వం చర్యలు చేపట్టింది. అందులో భాగంగా రూ.525.36 కోట్ల వ్యయంతో మున్నేరు వాగు కు రెండు వైపుల నిర్మాణం పనులను 2024 మార్చి నెలలో ప్రారంభించారు. మున్నేరు వాగుకు రెండు వైపుల ఖమ్మం రూరల్ మండలంలో 8.5 కిలోమీటర్లు, ఖమ్మం అర్బన్ మండలంలో 8.5 కిలోమీటర్లు మొత్తం 17 కిలోమీటర్లు పొడవున 10–15 మీటర్ల ఎత్తున రి–టైనింగ్ వాల్ తో పాటు–, సర్వీసు రోడ్డు , డ్రైనేజ్ వ్యవస్థ సదుపాయంతో ప్రారంభించిన పనులు వేగంగా జరుగుతున్నాయి. పనుల నాణ్యతకు ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తున్నది. వరంగల్ కఒ÷ నిపుణులతో పనుల ప్రమాణాలను తనిఖీ చేయిస్తున్నది. పనులను రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ సమాచార పౌర సంబంధాలశాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి, రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు లు రెగ్యులర్ గా మానిటరింగ్ చేస్తున్నారు. ఖమ్మం అర్బన్ మండలంలో మల్లేమడుగు, దానవాయి గూడెం, బుర్హాన్ పురం, ఖమ్మం గ్రామాలు , ఖమ్మం రూరల్ మండలం పోలేపల్లి, గొల్లపాడు, గుడిమల్ల, గుర్రాలపాడు, ఏదులాపురం గ్రామాలకు చెందిన మొత్తం 245.12 ఎకరాల భూసేకరణలో 106.21 ఎకరాలు ప్రభుత్వ భూమి ఉంది. 138.31 ఎకరాల పట్టా భూమిలో ఇప్పటివరకు 69.12 ఎకరాలను సేకరించడం జరిగింది. భూ సేకరణ ప్రక్రియ వేగంగా జరుగుతున్నది. నిర్వాసితులకు పరిహారంతో పాటు–, ఇండ్ల స్థలాలు కేటాయించుటకు ఖమ్మం రూరల్ మండలం పోలేపల్లి గ్రామంలో 139.27 ఎకరాల్లో లే–అవుట్ ను ప్రభుత్వం అభివృద్ధి చేస్తున్నది. ఈ లే–అవుట్ నందు 1,666 కుటు–ంబాలకు ఇండ్ల స్థలాలు కేటాయించనున్నారు. అన్ని మౌలిక వసతులతో మోడల్ కాలనీగా ఇది అభివృద్ధి చెందుతుంది. మున్నేరు రీ–టైనింగ్ వాల్ పనులు పూర్తయితే, ఖమ్మం పురోభివృద్ధికి మైలు రాయిగా నిలుస్తుంది. దశాబ్దాల సమస్యను పరిష్కరించిన ఘనత ప్రజా ప్రభుత్వానికి దక్కుతుంది.

# గ్లోబల్ హెల్త్ కేర్ హబ్‌'గా హైదరాబాద్

(మొదటి పేజీ తరువాయి)

70 బిలియన్ డాలర్లు అని ఈ సందర్భంగా ఆయన వివరించారు. ఇలాంటి దిగ్గజ సంస్థ అమెరికా వెలుపల భారత్‌లో తన మొట్టమొదటి జీసీసీని ఏర్పాటు– చేసేందుకు తెలంగాణను ఎంచుకోవడం మనందరికీ గర్వకారణం అన్నారు. ఇది హైదరాబాద్‌కు ఉన్న ప్రపంచ స్థాయి మౌలిక సదుపాయాలు, అత్యుత్తమ నైపుణ్యం కలిగిన మానవ వనరులకు నిదర్శనం అని పేర్కొన్నారు. 4 లక్షల చదరపు అడుగుల విస్తీర్ణంలో ఏర్పాటు– చేసిన ఈ కేంద్రంలో హెచ్ సీఏ హెల్త్ కేర్ 75 మిలియన్ డాలర్ల (సుమారు రూ. 620 కోట్లు–) పెట్టుబడి పెట్టనుందని తెలిపారు. ఈ జీసీసీ కేవలం ఉపాధి అవకాశాలను సృష్టించడమే కాకుండా ఆరోగ్య సంరక్షణలో నాణ్యత, నూతన ఆవిష్కరణలను ప్రోత్సహిస్తుందన్నారు. ఐటీ–, స్లపై చైన్, ప్రొక్యూర్‌మెంట్, మానవ వనరులు, ఫైనాన్స్, అకౌంటింగ్ తదితర విభాగాల్లో ప్రస్తుతం 1200 మందికి, 2026 నాటికి 3 వేల మందికి కొత్తగా ఉద్యోగాలు లభిస్తాయని చెప్పారు. హైదరాబాద్ గ్లోబల్ హెల్త్‌కేర్, ఫార్మాస్యూటికల్స్, లైఫ్ సైన్సెస్ రంగాలకు ముఖద్వారంగా ఎదుగుతోందని, ప్రపంచ స్థాయి ఆసుపత్రులు, 800కు పైగా ఫార్మా కంపెనీలు, ప్రముఖ గ్లోబల్ లైఫ్ సైన్సెస్ జీసీసీలు, అత్యుత్తమ ఆరోగ్య సంరక్షణ మౌలిక సదుపాయాలతో గ్లోబల్ హెల్త్ కేర్ హబ్ గా రూపాంతరం చెందుతోందని వివరించారు. అత్యున్నత ప్రమాణాలను పాటిస్తూనే సరసమైన ఆరోగ్య సంరక్షణను ప్రపంచానికి అందిస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో స్పెషల్ సీఎస్ సంజయ్ కుమార్, తెలంగాణ లైఫ్ సైన్సెస్ డైరెక్టర్ శక్తి నాగప్పన్, ఐటీ– సలహాదారు సాయికృష్ణ, హెచ్ సీఏ హెల్త్ కేర్ ఎగ్జిక్యూటివ్ వైస్ ప్రెసిడెంట్, చీఫ్ ఫైనాన్షియల్ ఆఫీసర్ మైక్ మార్క్, గ్లోబల్ క్యాపబిలిటీ– సెంటర్ సీనియర్ వైస్ ప్రెసిడెంట్ ఎమిలీ డంకన్, హైదరాబాద్ సెంటర్ హెడ్, వైస్ ప్రెసిడెంట్ అతుల్ కపూర్ తదితరులు పాల్గొన్నారు. హెచ్ సి ఏ హెల్త్‌కేర్ ఓ ప్రముఖ అమెరికన్ హెల్త్‌కేర్ సర్వీసెస్ ప్రొవైడర్‌గా హైదరాబాద్ కేంద్రంగా పనిచేస్తుంది. 4 లక్షల చదరపు అడుగుల విస్తీర్ణంలో నిర్మించబడిన ఈ కేపబిలిటీ– సెంటర్‌లో ఆర్టిఫిషియల్ ఇం–టె–లిజెన్స్ , మెషిన్ లెర్నింగ్, డేటా సైన్స్, అనలిటిక్స్ రంగాలలో ప్రతిభావంతులను తీర్చిదిద్దడంపై దృష్టి సారించనుంది. కాగా జీసీసీ, హెచ్ సి ఏ హెల్త్‌కేర్ కెపబిలిటీ– సెంటర్ గ్లోబల్ ఆపరేషన్స్‌కు కీలకమైన హబ్‌గా పని చేస్తుంది. టెక్నలాజికల్ ఆవిష్కరణలను ప్రోత్సహించి అధిక నాణ్యత గల హెల్త్‌కేర్ అందించేందుకు ఈ సెంటర్ దన్నుగా పని చేయనుంది. 2025 చివరి నాటికి హెచ్‌సీఏ హెల్త్ కేర్ గ్లోబర్ కేపబిలిటీ–

# బిసి రిజర్వేషన్లపై హైకోర్టులో పిటిషన్లు

## ● కొట్టివేసిన తెలంగాణ హైకోర్టు

**హైదరాబాద్,సెప్టెంబర్ 24:**బీసీ రిజర్వేషన్లపై దాఖలైన పిటిషన్లను తెలంగాణ హైకోర్టు కొట్టి వేసింది. 42 శాతం రిజర్వేషన్లు బీసీలకు కేటాయిస్తూ ప్రభుత్వం తెస్తున్న జీవోపై హైకోర్టులో రెండు పిటిషన్లు దాఖలయ్యాయి. స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు సరికాదని పిల్ దాఖలు కాగా... బుధవారం హైకోర్టులో విచారణ జరిగింది. ఈ క్రమంలో పిటిషనర్లపై న్యాయస్థానం ఆగ్రహం వ్యక్తం చేసింది. పత్రికల్లో కథనాల ఆధారంగా పిల్ ఎలా వేస్తారని హైకోర్టు ధర్మాసనం ప్రశ్నించింది. సుప్రీంకోర్టు నిబంధనల ప్రకారం పత్రికల్లో వచ్చిన వార్తలను పరిగణలోకి తీసుకోలేమని స్పష్టం చేస్తూ.. రిజర్వేషన్ల అంశంపై దాఖలైన పిటిషన్లను కొట్టివేస్తూ హైకోర్టు ఉత్తర్వుల జారీ చేసింది. రిజర్వేషన్లు 50 శాతం మించకుండా ఆదేశాలు ఇవ్వాలని, 42 శాతం బీసీ రిజర్వేషన్లపై ప్రభుత్వ చేస్తున్న ప్రయత్నాలు అడ్డుకోవాలని హైకోర్టులో పిటిషన్లు దాఖలయ్యాయి. రిజర్వేషన్లు 50 శాతానికి మించితే స్థానిక సంస్థల్లో ఇతర వర్గాలకు అన్యాయం జరుగుతుందని పిటిషనర్లు పేర్కొన్నారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్స్ ఇస్తే 50 శాతం దాటు–తుందని.. సుప్రీంకోర్టు తీర్పు, పంచాయతీ రాజ్ చట్టం ప్రకారం 50 శాతం మించకూడదని పిటిషన్లు

# బీహార్ ఎన్నికలతో మోడీ పాలనకు ముగింపు

(మొదటి పేజీ తరువాయి)

బిహార్ అసెంబ్లీ ఎన్నికల వ్యూహాన్ని ఖరారు చేసేందుకు, ఓట్ చోరీ అంశంపై బీజేపీని మరింత ఇరకాటంలో పెట్టే విషయమై చర్చించేందుకు కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ సమావేశం బిహార్ రాజధాని పాట్నాలోని కాంగ్రెస్ ప్రధాన కార్యాలయమైన సదాకత్ ఆశ్రమంలో బుధవారంనాడు నిర్వహించారు. ఖర్గే అధ్యక్షత వహించిన ఈ కార్యక్రమంలో పార్టీ నేత రాహుల్ గాంధీ, కోశాధికారి అజయ్ మాకెన్, ప్రధాన కార్యదర్శులు కేసీ వేణుగోపాల్, సచిన్ పైలట్, బిహార్ కాంగ్రెస్ చీఫ్ రాజేష్ కుమార్ తదితరులు పాల్గొన్నారు. శాశ్వత, ప్రత్యేక ఆహ్వానితులు, పార్టీ ముఖ్యమంత్రులు, పీసీసీ అధ్యక్షులు, సీఎల్‌పీ నేతలు హాజరయ్యారు. జాతీయంగా, అంతర్జాతీయంగా దేశం పెక్కు సవాళ్లు ఎదుర్కొంటున్న తరుణంలో సీడబ్ల్యూసీ సమావేశం జరుగుతోందని ఖర్గే అన్నారు. మోదీ, ఆయన ప్రభుత్వ దౌత్య వైఫల్యాల కారణంగానే అంతర్జాతీయంగా మనం సమస్యలను ఎదుర్కొంటున్నామని విమర్శించారు. మోదీ నా ఫ్రెండ్ అని చెప్పుకునే అమెరికా అధ్యక్షుడు ట్రంపే ఇప్పుడు ఇండియాను ఇబ్బందులకు గురిచేస్తున్నారని అన్నారు. ఓటు చోరీ అంశాన్ని ప్రస్తావిస్తూ ఎన్నికల కమిషన్ నిష్పాక్షికత, పారదర్శకతపై ఆందోళనలు తలెత్తుతున్నాయని ఖర్గే అన్నారు. వివిధ రాష్ట్రాల్లో అవకతవకలను రాహుల్ లేవనెత్తుతుంటే వాటిని పరిష్కరించకుండా అఫిడవిట్లు సమర్పిం చాలని ఈసీ ఒత్తిడి తెస్తోందన్నారు. బిహార్ తరహాలోనే దేశవ్యాప్తంగా లక్షలాది మంది ఓటర్లను తొలగించేం దుకు ప్రస్తుతం కుట్ర జరుగుతోందని ఖర్గే ఆరోపించారు. ఓట్ చోరీ అంటే రేషన్, పెన్షన్, మెడిసన్, దళితులు, గిరిజనులు, వెనుకబడిన తరగతులు, మైనారిటీలు, పేదల హక్కులను దొంగిలించడ మేనని అన్నారు. ప్రజలు బహిరంగంగానే మోడీ తీరును ఎండగడుతున్నారని మండిపడ్డారు.

# లద్దాఖ్‌కు రాష్ట్ర హోదా డిమాండ్

(మొదటి పేజీ తరువాయి)

అనేక మంది వీధుల్లోకి వచ్చి ఆందోళన చేపట్టారు. వీరిని చెదరగొట్టేందుకు వచ్చిన భద్రతా దళాలపై ఆందోళనకారులు రాళ్లు రువ్వారు. స్థానిక భాజపా కార్యాలయానికి, పోలీసు వాహనాలకు నిప్పు పెట్టారు. ఒక్కసారిగా పరిస్థితులు హింసాత్మకంగా మారాయి. వీటిని అదుపులోకి తెచ్చేందుకు ప్రయత్నించిన పోలీసులు ఫైరింగ్ చేశారు. అనంతరం లేహ్ జిల్లాలో నిషేధాజ్ఞలు విధించారు. లేహ్‌లో చోటు–చేసుకున్న హింసపై పర్యావరణ ఉద్యమకారుడు సోనమ్ వాంగ్‌చుక్ తీవ్ర విచారం వ్యక్తం చేశారు. శాంతియుతంగా చేపట్టిన నిరసనలు ఎలాంటి ఫలితాలు ఇవ్వకపోవడంతోనే యువత నిస్పృహ చెందారన్నారు. ఇవే తాజా ఘటనలకు దారితీశాయన్న ఆయన.. పలువురు యువకులు ప్రాణాలు కోల్పోయారని చెప్పారు.

# గ్రూప్–1 విజేతలకు ఊరట

(మొదటి పేజీ తరువాయి)

లిస్ట్‌ను సింగిల్ బెంచ్ రద్దు చేసింది. మెయిన్స్ పత్రాలను పునఃమూల్యాంకనం చేయాలని ఆదేశించింది. 8 నెలల్లోపు చేయకపోతే మెయిన్స్ పరీక్షలు మళ్లీ నిర్వహించాలని స్పష్టం చేసింది. 2011లో గ్రూప్–1 నిర్వహించారు. ఆ తర్వాత 2022లో నిర్వహిస్తే సుప్రీంకోర్టు రద్దు చేసింది. 14 ఏళ్ల తర్వాత గ్రూప్–1 నియామకాలు జరుగుతున్నాయి. ఈ సమయంలో పక్రియను సింగిల్ బెంచ్ రద్దు చేసింది. తెలుగులో మెయిన్స్ జవాబులు రాసిన వారిపట్ల పక్షపాతం చూపించార నడానికి ఎలాంటి ఆధారాలు లేవని కోర్టుకు ఏజీ తెలిపారు. దీనిపై సీజే జస్టిస్ అపరేశ్‌కుమార్ సింగ్ స్పందిస్తూ మాల్ ప్రాక్టీస్, పేపర్ లీక్‌లాంటి ఘటనలు ఏమైనా చోటు–చేసుకున్నాయా? పక్షపాతం చూపించారనడానికి ఏమైనా ఆధారాలున్నాయా?అని ఏజీని ప్రశ్నించారు. ఎలాంటి ఆధారాలు చూపించలేకపోయారని ఆయన తెలిపారు. ఏపీలో నిర్వహించిన గ్రూప్స్ పరీక్షల్లో తెలుగులో రాసిన అభ్యర్థులు తక్కువగా ఎంపికయ్యారని చెప్పారు. కోఠి మహిళా విశ్వవిద్యాలయంలో పురుషులకు వాష్‌రూమ్‌లు లేవని.. అందుకే ఆ రెండు కేంద్రాల్లో మహిళలకు మాత్రమే కేటాయించామని కోర్టు దృష్టికి తీసుకెళ్లారు. దివ్యాంగులను దృష్టిలో ఉంచుకుని వాళ్లకు సమీపంలోని కేంద్రాలు కేటాయించామన్నారు. ప్రిలిమ్స్, మెయిన్స్‌కు వేర్వేరు హాల్ టికెట్లు– జారీ చేయడాన్ని సైతం తప్పుబట్టారని ఏజీ తెలిపారు. హాల్ టికెట్ల జారీ విషయంలో టీజీపీఎస్సీకి అధికారం ఉంటుందని.. పరీక్ష కేంద్రాల కేటాయింపును తప్పుబట్టలేమని సీజే అన్నారు. అనంతరం సింగిల్ బెంచ్ తీర్పుపై స్టే విధిస్తూ డివిజన్ బెంచ్ ఆదేశాలు ఇచ్చింది. తుది తీర్పునకు లోబడే నియామకాలు ఉంటాయని సీజే జస్టిస్ ఏకే సింగ్ స్పష్టం చేశారు. డివిజన్ బెంచ్ స్టే విధించడంతో గ్రూప్–1 ర్యాంకర్లకు ఊరట లభించింది. ఈ తీర్పుతో పలువురు విద్యార్థుల తల్లిదండ్రులు ఆనందం వ్యక్తం చేశారు.

# గిగ్ వర్కర్లకు ద్రోహం చేసిన కాంగ్రెస్

(మొదటి పేజీ తరువాయి)

బోర్డు ఏర్పాటు–, బీమాతో కూడిన సామాజిక భద్రత, సరైన వేతనాలతో పాటు– మరణించిన కార్మికులకు పరిహారం చెల్లింపు వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ హామీల అమలు బాధ్యతను తీసుకుంటానన్న రాహుల్ గాంధీ, వీరి సమస్యలపై వెంటనే స్పందించాలన్నారు. కరోనా వంటి క్లిష్ట పరిస్థితుల్లోనూ ప్రజలకు సేవలు అందించిన గిగ్ వర్కర్లకు కాంగ్రెస్ ద్రోహం చేస్తోందని విమర్శించారు. గిగ్, ప్లాట్‌ఫాం కార్మికుల సంక్షేమం కోసం ప్రత్యేక చట్టం తీసుకొస్తే భారత రాష్ట్ర సమితి పార్టీ సంపూర్ణ మద్దతు ఇస్తుందని కేటీఆర్ తెలిపారు.గిగ్, ప్లాట్‌ఫారమ్ కార్మికుల సంక్షేమం కోసం ప్రత్యేక చట్టాన్ని తీసుకువస్తే బీఆర్ఎస్ పార్టీ సంపూర్ణ మద్దతు ఇస్తుందని కేటీ–ఆర్ తెలిపారు. కేవలం ఓట్ల కోసం హామీలు ఇచ్చి విస్మరించడం కాంగ్రెస్ పార్టీకి అలవా–టైపోయిందని, కాంగ్రెస్ కు చిత్తశుద్ధితో ఉంటే గిగ్ వర్కర్లకు ఇచ్చిన హామీలను వెంటనే నెరవేర్చాలని డిమాండ్ చేశారు. గిగ్ కార్మికుల సంక్షేమాన్ని కేవలం ప్రకటనలకే పరిమితం చేయకుండా, వారి భద్రత, గౌరవం, హక్కులను కాపాడటం ప్రభుత్వ నైతిక, రాజకీయ బాధ్యత అని కేటీ–ఆర్ స్పష్టం చేశారు. 'గిగ్ వర్కర్స్'కు కాంగ్రెస్ తీరని ద్రోహం చేసిందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీ–ఆర్ అన్నారు. అభయహస్తం డిక్లరేషన్‌లో గిగ్, ప్లాట్‌ఫారమ్ కార్మికులకు ఇచ్చిన హామీలను వెంటనే రేవంత్ సర్కార్ అమలు చేయాలని డిమాండ్ చేశారు. దురదృష్టవశాత్తు ప్రాణాలు కోల్పోయిన గిగ్ వర్క్లంల్గ÷న అహ్మద్ బిన్ అబ్దుల్ ఖదర్, శ్యామ్ సుందర్, లొకుర్తి నరేశ్‌లకు ప్రభుత్వం ప్రకటించిన ...5 లక్షల ప్రమాద బీమా పరిహారం ఇప్పటికీ అందలేదని తెలిపారు. వీరి కుటు–ంబాలు అవసరమైన అన్ని పత్రాలను సమర్పించినప్పటికీ పరిహారం అందలేదన్నారు. కరోనా వంటి క్లిష్ట పరిస్థితుల్లోనూ ప్రజలకు సేవలు అందించిన గిగ్ వర్కర్లకు కాంగ్రెస్ ద్రోహం చేస్తోందని ఆవేదన వ్యక్తం చేశారు. మరణించిన గిగ్ వర్కర్స్ కుటు–ంబాలకు తక్షణమే ...5 లక్షల పరిహారాన్ని చెల్లించడంతో పాటు– గిగ్ వర్కర్స్ వెల్ఫేర్ బోర్డును వెంటనే ఏర్పాటు– చేయాలని డిమాండ్ చేశారు.

# బెట్టింగ్ యాప్‌ల కేసు

## ● ఇడి విచారణకు హాజరైన సోనూసూద్

**న్యూఢిల్లీ,సెప్టెంబర్24:** బాలీవుడ్ నటుడు సోనూ సూద్ బుధవారం ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ విచారణకు హాజరయ్యారు. నిషేధిత బెట్టింగ్ యాప్‌లకు ప్రచారం చేసిన కేసులో విచారణకు రావాలని ఈడీ గతంలో సోనూ సూద్‌కి సమన్లు జారీ చేసింది. అయితే కొన్నిరోజులుగా పంజాబ్‌లోనే ఉండి వరద బాధితులకు అండగా నిలిచిన సోనూ తాజాగా ఢిల్లీలోని ఈడీ కార్యాలయానికి చేరుకున్నారు. విచారణలో భాగంగా.. బెట్టింగ్ యాప్‌ల ప్రచారం వాటితో

# ములుగు జిల్లా రవాణా శాఖ అధికారిగా యరబోలు వినోద్ రెడ్డి



**ములుగు జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 24 (పీపుల్స్ న్యూస్):**తెలంగాణ రాష్ట్ర రవాణా శాఖలో నూతనంగా ఎన్నికైనటువంటి 102 మంది అసిస్టెంట్ మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్స్ లో ములుగు జిల్లాకి కేటాయించిన యరబోలు వినోద్ రెడ్డి ఆరు నెలల శిక్షణ పూర్తి చేసుకుని సోమవారం విధులలో చేరడం జరిగింది అని ములుగు జిల్లా రవాణా శాఖ అధికారి బారగాడి శ్రీనివాస్ తెలిపారు ఈ సందర్భంగా ములుగు రవాణా శాఖ కార్యాలయంలో నూతనంగా విధుల్లో చేరిన అసిస్టెంట్ మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ కి రవాణా శాఖ అధికారి బారాగాడి శ్రీనివాస్ శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది

## జేఎన్టీయూహెచ్ యూనివర్సిటీ విద్యార్థి ఇస్రో శాస్త్రవేత్తగా ఎంపికైన సుధీర్ కుమార్ కు ఘన సన్మానం



**కూకట్పల్లి, సెప్టెంబర్ 24 పీపుల్స్ న్యూస్ :** ఇటీవల ఇస్రో నిర్వహించిన పోటీ పరీక్షలలో జాతీయ స్థాయిలో 51 వ ర్యాంకు సాధించి శాస్త్రవేత్తగా జెఎన్టిహెచ్ విద్యార్థి సుధీర్ కుమార్ ఎంపికయ్యాడు ఈ సందర్భంగా జెఎన్టిహెచ్ వైస్ ఛాన్సలర్ టి కిషన్ కుమార్ రెడ్డి బుధవారం ఘనంగా సన్మానించి అభినందించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యూనివర్సిటీ విద్యార్థి సుధీర్ కుమార్ ఇస్రోలో జాబ్ రావడం జేఎన్టీయూహెచ్ యూనివర్సిటీ కి గర్వకారణం అని అన్నారు ముమ్ముందు ఉన్నత స్థాయిలో ఉండాలని కోరారు విద్యార్థులు దీక్షతో దక్షిత పట్టుదలతో కష్టపడితే పలు రంగాలలో అద్భుతాలు సృష్టిస్తారు అన్నారు సుధీర్ కుమార్ మరింత ఉన్నత స్థాయికి ఎదిగి సమాజానికి ఉపయోగపడే నూతన ఆవిష్కరణలు చేసి సాంకేతిక పరిజ్ఞానం అందించాలని కోరారు ఈ కార్యక్రమంలో జేఎన్టీయూహెచ్ యూనివర్సిటీ డి యు పి ఆర్ డైరెక్టర్ ప్రొఫెసర్ వసుమతి డి ఏ పి డైరెక్టర్ కామాక్షి ప్రసాద్ సిఎస్సి విభాగం అధిపతి ప్రొఫెసర్ సు ప్రీతి విద్యార్థి సంఘాల సంఘాల నాయకులు ఎర్రవల్లి జగన్ రూప్ సింగ్ తదితరులు పాల్గొన్నారు

## ములుగు జిల్లా రవాణా శాఖ అధికారిగా యరబోలు వినోద్ రెడ్డి






**ములుగు జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 24 (పీపుల్స్ న్యూస్)** తెలంగాణ రాష్ట్ర రవాణా శాఖలో నూతనంగా ఎన్నికైనటువంటి 102 మంది అసిస్టెంట్ మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్స్ లో ములుగు జిల్లాకి కేటాయించిన యరబోలు వినోద్ రెడ్డి ఆరు నెలల శిక్షణ పూర్తి చేసుకుని సోమవారం విధులలో చేరడం జరిగింది అని ములుగు జిల్లా రవాణా శాఖ అధికారి బారగాడి శ్రీనివాస్ తెలిపారు ఈ సందర్భంగా ములుగు రవాణా శాఖ కార్యాలయంలో నూతనంగా విధుల్లో చేరిన అసిస్టెంట్ మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ కి రవాణా శాఖ అధికారి బారాగాడి శ్రీనివాస్ శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది

# జర్నలిస్టుల సంక్షేమానికి ప్రభుత్వం వెనుకాడదు

**ఇళ్ల స్థలాలపై ఉన్న సాంకేతిక సమస్యను పరిష్కరిస్తాం**
**హెల్త్ కార్డుల పై దృష్టి సారిస్తం**
**జర్నలిస్టులు పరిశోధనాత్మక వార్తలపై దృష్టి సారించాలి**
**రాష్ట ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు వెల్లడి**
**జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తాం**
**భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు**







**జయశంకర్ జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 24 (పీపుల్స్ న్యూస్) :** రాష్ట్రంలోని జర్నలిస్టుల సంక్షేమానికి ప్రభుత్వం వెనుకాడ బోదని జర్నలిస్టుల ఇండ్ల ,హెల్త్ కార్డుల సమస్యలపై నెలకొన్న సాంకేతిక సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేస్తామని రాష్ట్ర ఐటీ, శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు వెల్లడించారు.బుధవారం భూపాలపల్లి మంజూరునగర్ లోని ఇల్లందు క్లబ్ లో తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్(టీడబ్ల్యూజేఎఫ్) 3వ మహాసభ సీనియర్ జర్నలిస్టు, టీడబ్ల్యూజేఎఫ్ జిల్లా నాయకులు ఎర్రం సతీష్ కుమార్ అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా రాష్ట్ర ఐటీ, ఎలక్ట్రానిక్స్, కమ్యూనికేషన్స్, పరిశ్రమలు, శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు హాజరయ్యారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ జర్నలిజం సమాజంలో గౌరవప్రదమైన వృత్తి అని, ప్రజాస్వామానికి నాలుగో స్తంభంగా జర్నలిజం పిలువ పడుతుందని అన్నారు.స్వాతంత్ర పోరాటంలో గాంధీ లాంటివారు పత్రికలు స్థాపించి జర్నలిజం ద్వారా ప్రజలలో మార్పు తీసుకువచ్చారని, అలాంటి ప్రతిష్టాత్మకమైన వృత్తిలో జర్నలిజం సమాజాన్ని మేలుకొలపాలని పిలుపునిచ్చారు. ప్రస్తుతం సోషల్ మీడియా యుగం నడుస్తుందని, జర్నలిస్టులు టెక్నాలజీని ఒక విప్లవమైన శక్తిగా మార్చాలని ఆలోచనతో ఉన్నప్పటికీ పెన్ను విలువ ఎప్పటికీ తగ్గదని వెల్లడించారు. అసలు సిసలైన వార్తలు రాసి జర్నలిస్టులు సమాజం లోని రుగ్మతలను రూపుమాపాలని, ప్రభుత్వాలకు మార్గదర్శకంగా నిలవాలని పిలుపునిచ్చారు.జర్నలిస్టులు పరిశోధనాత్మక వార్తలు రాసి శాస్త్రీయమైన సాంకేతికని జోడించి ప్రజలకు మేలు చేకూర్చేలా చూడాలని సూచించారు. జర్నలిస్టుల సమస్యలపై త్వరలోనే ఒక పరిష్కారం కనుగొనే దిశగా ప్రభుత్వ ముందుకు సాగుతుందని స్పష్టం చేశారు. జర్నలిస్టులకు ఇళ్ల స్థలాల కేటాయింపు పై సాంకేతిక సమస్యలు ఉన్నప్పటికీ వాటిని ఎలా అధిగమించాలని విషయంపై ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని స్పష్టం చేశారు. జర్నలిస్టుల ఆరోగ్య భద్రత ప్రభుత్వం దృష్టి సారించిందని చాలామంది జర్నలిస్టులకు ఆరోగ్యపైన సమస్యలు ఉత్పన్నమవుతున్నాయని అన్నారు. కొంతమంది సొంత కథనాలు రాయలేదని మీడియాపై అక్కాస్ వెలగడం ఖండిస్తున్నానని వెల్లడించారు భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు మాట్లాడుతూ జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని, జిల్లా కేంద్రంలో ప్రెస్ క్లబ్ భవనానికి అవసరమైన నిధులను కేటాయిస్తానని హామీ ఇచ్చారు. భూపాలపల్లి జిల్లాలో జర్నలిస్టులకు అవసరమైన ఇండ్ల స్థలాల కేటాయింపుపై ముఖ్యమంత్రి, సంబంధిత శాఖ మంత్రి తో చర్చించి త్వరలోనే నిర్ణయం తీసుకుంటామన్నారు. జర్నలిస్టులు సమాచారం సేకరించడంలో, నివేదించడంలో, న్యాయంగా, ధైర్యంగా ఉండాలన్నారు. నిరంతరం సత్యాన్ని అన్వేషించాలని ఎమ్మెల్యే జర్నలిస్టులకు సూచించారు.రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బసవపునయ్య మాట్లాడుతూ రాష్ట్రంలో జర్నలిస్టుల సమస్యలు అనేకం ఉన్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. గతంలో మెడిక్లన్ హెల్త్ పాలసీ తో మెరుగైన వైద్య సేవలు అందేవని తెలిపారు. ప్రస్తుతం అందుబాటులో ఉన్న హెల్త్ కార్డుల వలన ఎలాంటి ఉపయోగం లేకుండా పోయిందని అన్నారు. ఉద్యోగుల మాదిరిగా కొత్త హెల్త్ స్కీమును జర్నలిస్టులకు వర్తింపు చేయాలని డిమాండ్ చేశారు. ఇండ్ల స్థలాలు, ఇండ్ల నిర్మాణాలు పై ప్రభుత్వం దృష్టి సారించాలని విజ్ఞప్తి చేశారు. దేశంలో 16 రాష్ట్రాలలో జర్నలిస్టులకు వృద్ధాప్య పెన్షన్ స్కీమ్ అమల్లో ఉందని, మన రాష్ట్రంలోనూ అమలు చేయాలని విజ్ఞప్తి చేశారు.ఈ సమావేశంలో రాష్ట్ర స్టేట్ కార్పొరేషన్ చైర్మన్ ఐత ప్రకాశ్ రెడ్డి, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ కోట రాజబాబు తెలంగాణ తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు రాజశేఖర్, తాటికొండ కృష్ణ ,రాష్ట్ర కార్య దర్శిలు చంద్రశేఖర్, రఘు ,బిక్షపతి వరంగల్ జిల్లా అధ్యక్షుడు అశోక్ తో పాటు జిల్లా జర్నలిస్టులు పాల్గొన్నారు

# దరువు అంజన్నకు డాక్టర్ దాసరి నారాయణరావు స్మారక ప్రతిభ అవార్డు







**కుత్బుల్లాపూర్ సెప్టెంబర్ 24 పీపుల్స్ న్యూస్ :** ప్రముఖ వాగ్గే కారుడు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ పర్యాటక సాంస్కృతిక శాఖ సలహాదారులు దరువు అంజన్న కు డాక్టర్ దాసరి నారాయణరావు స్మారక ప్రతిభ అవార్డును అందుకున్నారు బుధవారం ఫ్రెండ్షిప్ మినిస్ట్రీస్ తెలంగాణ వారి ఆధ్వర్యంలో నిర్వహించిన అవార్డు కార్యక్రమం అత్యంత ఆహ్లాద భరితంగా జరిగింది ఈ కార్యక్రమానికి ఫ్రెండ్షిప్ మినిస్ట్రీస్ వ్యవస్థాపక అధ్యక్షులు డాక్టర్ అల్లూరి విల్సన్ పాల్గొని గత 30 సంవత్సరాలుగా కళా సామాజిక సేవా రంగాలలో సేవలందించిన దరువు అంజన్నకు డాక్టర్ దాసరి నారాయణరావు స్మారక ప్రతిభ అవార్డును అందజేశారు ఈ సందర్భంగా అల్లూరు విల్సన్ మాట్లాడుతూ ప్రతి ఏటా కళ సాంస్కృతిక సేవా రంగాలలో సేవలందించిన వారికి ఈ అవార్డును అందజేస్తామని తెలిపారు 2025 గాను గత 30 సంవత్సరాలుగా సాంస్కృతిక సామాజిక సేవా రంగాలలో విశిష్టమైన సేవలు అందిస్తూ తెలంగాణ ఉద్యమకారుడిగా సామాజిక సేవకుడిగా పేరొందిన ప్రముఖ వాగ్గేయకారుడు దరువు అంజన్న న్యూ ఎంపిక చేయడం జరిగిందని తెలిపారు ప్రముఖ సినీ నటులు చింతకుంట మాణిక్ రావు మాట్లాడుతూ దరువు అంజన్న సామాజిక సాహిత్య సాంస్కృతిక రంగాలలో ఎనలేని సేవలు అందించారని ఆయనకు అవార్డు దక్కడం సమంజసమని సంతోషం వ్యక్తం చేశారు సమస్త ప్రధాన కార్యదర్శి ఇందిరా మాట్లాడుతూ దరువు అంజన్న సాంస్కృతిక సేవా కొనియాడలేనిదని సినీ రంగంలో ఎన్నలేని సేవలందించిన డాక్టర్ దాసరి నారాయణరావు అవార్డు ఇవ్వడం జరిగిందన్నారు అవార్డు అందుకున్న దరువు అంజన మాట్లాడుతూ ప్రతిష్టాత్మకమైన డాక్టర్ దాసరి నారాయణరావు పేరిట అందిస్తున్న ఈ అవార్డు ఇవ్వడం నాపై ఇంకా బాధ్యతలు పెంచిందని సాంస్కృతి సేవరంగాల్లో ఇంకా ఉత్సాహంతో పని చేస్తానని కళాకారులకు తోడుగా ఉంటానని తెలిపారు తెలంగాణ రాష్ట్ర భాషా సంస్థ తరఫున వెనుక పడ్డ కళాకారులు అందరినీ ఆదరించేలా కృషి చేస్తానని అన్నారు తనని గుర్తించిన ఫ్రెండ్షిప్ మినిస్ట్రీస్ తెలంగాణ వారికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు ఈ కార్యక్రమంలో శ్రీశైలం పుణ్యక్షేత్రం అసిస్టెంట్ పబ్లిక్ రిలేషన్ ఆఫీసర్ నరాల నాగార్జున రెడ్డి ప్రముఖ గాయని ప్రసన్న ఆరోహి తదితరులు పాల్గొన్నారు

# జర్నలిస్టుల సంక్షేమానికి ప్రభుత్వం వెనుకాడదు

**ఇళ్ల స్థలాలపై ఉన్న సాంకేతిక సమస్యను పరిష్కరిస్తాం**
**హెల్త్ కార్డుల పై దృష్టి సారిస్తం**
**జర్నలిస్టులు పరిశోధనాత్మక వార్తలపై దృష్టి సారించాలి**
**రాష్ట ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు వెల్లడి**
**జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తాం**
**భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు**

**జయశంకర్ జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 24 (పీపుల్స్ న్యూస్)** రాష్ట్రంలోని జర్నలిస్టుల సంక్షేమానికి ప్రభుత్వం వెనుకాడ బోదని జర్నలిస్టుల ఇండ్ల ,హెల్త్ కార్డుల సమస్యలపై నెలకొన్న సాంకేతిక సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేస్తామని రాష్ట్ర ఐటీ, శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు వెల్లడించారు.బుధవారం భూపాలపల్లి మంజూరునగర్ లోని ఇల్లందు క్లబ్ లో తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్(టీడబ్ల్యూజేఎఫ్) 3వ మహాసభ సీనియర్ జర్నలిస్టు, టీడబ్ల్యూజేఎఫ్ జిల్లా నాయకులు ఎర్రం సతీష్ కుమార్ అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా రాష్ట్ర ఐటీ, ఎలక్ట్రానిక్స్, కమ్యూనికేషన్స్, పరిశ్రమలు, శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు హాజరయ్యారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ జర్నలిజం సమాజంలో గౌరవప్రదమైన వృత్తి అని, ప్రజాస్వామానికి నాలుగో స్తంభంగా జర్నలిజం పిలువ పడుతుందని అన్నారు.స్వాతంత్ర పోరాటంలో గాంధీ లాంటివారు పత్రికలు స్థాపించి జర్నలిజం ద్వారా ప్రజలలో మార్పు తీసుకువచ్చారని, అలాంటి ప్రతిష్టాత్మకమైన వృత్తిలో జర్నలిజం సమాజాన్ని మేలుకొలపాలని పిలుపునిచ్చారు. ప్రస్తుతం సోషల్ మీడియా యుగం నడుస్తుందని, జర్నలిస్టులు టెక్నాలజీని ఒక విప్లవమైన శక్తిగా మార్చాలని ఆలోచనతో ఉన్నప్పటికీ పెన్ను విలువ ఎప్పటికీ తగ్గదని వెల్లడించారు. అసలు సిసలైన వార్తలు రాసి జర్నలిస్టులు సమాజం లోని రుగ్మతలను రూపుమాపాలని, ప్రభుత్వాలకు మార్గదర్శకంగా నిలవాలని పిలుపునిచ్చారు.జర్నలిస్టులు పరిశోధనాత్మక వార్తలు రాసి శాస్త్రీయమైన సాంకేతికని జోడించి ప్రజలకు మేలు చేకూర్చేలా చూడాలని సూచించారు. జర్నలిస్టుల సమస్యలపై త్వరలోనే ఒక పరిష్కారం కనుగొనే దిశగా ప్రభుత్వ ముందుకు సాగుతుందని స్పష్టం చేశారు. జర్నలిస్టులకు ఇళ్ల స్థలాల కేటాయింపు పై సాంకేతిక సమస్యలు ఉన్నప్పటికీ వాటిని ఎలా అధిగమించాలని విషయంపై ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని స్పష్టం చేశారు. జర్నలిస్టుల ఆరోగ్య భద్రత ప్రభుత్వం దృష్టి సారించిందని చాలామంది జర్నలిస్టులకు ఆరోగ్యపైన సమస్యలు ఉత్పన్నమవుతున్నాయని అన్నారు. కొంతమంది సొంత కథనాలు రాయలేదని మీడియాపై అక్కాస్ వెలగడం ఖండిస్తున్నానని వెల్లడించారు




భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు మాట్లాడుతూ జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని, జిల్లా కేంద్రంలో ప్రెస్ క్లబ్ భవనానికి అవసరమైన నిధులను కేటాయిస్తానని హామీ ఇచ్చారు. భూపాలపల్లి జిల్లాలో జర్నలిస్టులకు అవసరమైన ఇండ్ల స్థలాల కేటాయింపుపై ముఖ్యమంత్రి, సంబంధిత శాఖ మంత్రి తో చర్చించి త్వరలోనే నిర్ణయం తీసుకుంటామన్నారు. జర్నలిస్టులు సమాచారం సేకరించడంలో, నివేదించడంలో, న్యాయంగా, ధైర్యంగా ఉండాలన్నారు. నిరంతరం సత్యాన్ని అన్వేషించాలని ఎమ్మెల్యే జర్నలిస్టులకు సూచించారు.రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బసవపునయ్య మాట్లాడుతూ రాష్ట్రంలో జర్నలిస్టుల సమస్యలు అనేకం ఉన్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. గతంలో మెడిక్లన్ హెల్త్ పాలసీ తో మెరుగైన వైద్య సేవలు అందేవని తెలిపారు. ప్రస్తుతం అందుబాటులో ఉన్న హెల్త్ కార్డుల వలన ఎలాంటి ఉపయోగం లేకుండా పోయిందని అన్నారు. ఉద్యోగుల మాదిరిగా కొత్త హెల్త్ స్కీమును జర్నలిస్టులకు వర్తింపు చేయాలని డిమాండ్ చేశారు. ఇండ్ల స్థలాలు, ఇండ్ల నిర్మాణాలు పై ప్రభుత్వం దృష్టి సారించాలని విజ్ఞప్తి చేశారు. దేశంలో 16 రాష్ట్రాలలో జర్నలిస్టులకు వృద్ధాప్య పెన్షన్ స్కీమ్ అమల్లో ఉందని, మన రాష్ట్రంలోనూ అమలు చేయాలని విజ్ఞప్తి చేశారు.ఈ సమావేశంలో రాష్ట్ర స్టేట్ కార్పొరేషన్ చైర్మన్ ఐత ప్రకాశ్ రెడ్డి, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ కోట రాజబాబు తెలంగాణ తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు రాజశేఖర్, తాటికొండ కృష్ణ ,రాష్ట్ర కార్య దర్శిలు చంద్రశేఖర్, రఘు ,బిక్షపతి వరంగల్ జిల్లా అధ్యక్షుడు అశోక్ తో పాటు జిల్లా జర్నలిస్టులు పాల్గొన్నారు

# జిల్లా ఆసుపత్రిలో సిబ్బందిపై అ(న)ధికారి ఆగడాలు..

**సిబ్బందిపై అసభ్య పదజాలంతో దూషిస్తున్న తీరు**
**తక్షణమే చర్యలు తీసుకోవాలని డిమాండ్**
**టి వి వి పి , టి ఎం హెచ్ ఓ సి యు నాయకులు**

**ములుగు జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 24( పీపుల్స్ న్యూస్)** జిల్లా జనరల్ హాస్పిటల్ లో సిబ్బందిపై అ(న)ధికారి ఆగడాలు హద్దు మీరుతున్నాయి. జిల్లా గవర్నమెంట్ జనరల్ హాస్పిటల్ లో అధికారి కానీ అధికారులు నర్సింగ్ స్టాఫ్ ను ఇష్టం వచ్చిన పదాలతో దూషిస్తున్నారు. రెండు రోజుల క్రితం ఒక సీనియర్ నర్సింగ్ ఆఫీసర్ ను మిగతా స్టాఫ్ ను జిల్లా ఆసుపత్రి అ(న)ధికారి ఇష్టం వచ్చిన పదజాలంతో దూషిస్తూ “నీవు ఏమైనా తోపువా” అని అన్నట్లు వినికిడి. సీనియర్ స్టాఫ్ నర్స్ నే అసభ్య పదజాలంతో దూషించడంతో వారు తీవ్ర ఆందోళనకు ఆవేదనకు గురయ్యామని అన్నట్లు తెలిసింది. అ(న) ధికారికి స్టాప్ తో సంబంధం లేకున్నా అతనే సూపరింటెంట్ స్థాయిగా.. ఆ అ(న) ధికారి జిజిహెచ్ స్టాప్ ను తిట్టడం ఏంటని సిబ్బంది ప్రశ్నిస్తున్నారు.




క్రింది స్థాయి సిబ్బందితో మంచిగా ప్రవర్తించాల్సింది పోయి, సూపరింటెంట్ తో అంటకాగి స్టాఫ్ నర్స్, ఇతర ఉద్యోగులపై విమర్శలు చేస్తూ లేనిపోనివి సూపరింటెంట్ కు చెబుతూ సూపరింటెంట్ కు తొత్తుగా వ్యవహరిస్తున్నాడని మెడికల్ అండ్ హెల్త్ నాయకులు ఆరోపించారు. ఆఫీస్ డీఈవో స్టాఫ్ నర్స్, సిబ్బంది అందరితో మీ జీతాలు చేసేది నేనే అని బెదిరిస్తూ భయపెడుతున్నారని ఆరోపించారు. బుధవారం ఒక స్టాఫ్ నర్స్ ను వెనుక నుండి ఫోటో తీసి కామెంట్ చేయడాన్ని ఖండిస్తున్నామని, స్టాఫ్ నర్సుల ఫోటోలు ఆ వ్యక్తి తీయడమేంటని ఇది మా ఆత్మాభిమానాన్ని దెబ్బతీసే విధంగా ఉందని తెలిపారు. మాపై మానసికంగా దాడికి దిగుతూ చెప్పరాని మాటలతో దూషించడాన్ని నిరసిస్తూ ఈ విషయాన్ని కలెక్టర్ దృష్టికి తీసుకు వెళ్తామని మాకు న్యాయం జరిగే వరకు పోరాటం చేస్తామని హెచ్చరించారు.


**ఖండించిన టి వి వి పి /టి ఎం హెచ్ ఓ సి యు నాయకులు:**

ఇదిలా ఉండగా స్టాఫ్ నర్సులను అసభ్య పదజాలంతో దూషిస్తూ వెనక నుండి ఫోటోలు తీసి కామెంట్లతో అరాచకాలు చేస్తుండడాన్ని టి వి వి పి /టి ఎం హెచ్ ఓ సి యు నాయకులు తీవ్రంగా పరిగణిస్తూ సిబ్బందికి న్యాయం చేయాలని దీనికి కారణమైన వారిపై ఉన్నతాధికారులు తక్షణమే చర్యలు తీసుకోవాలని యూనియన్ తరపున డిమాండ్ చేస్తున్నామన్నారు.

# అక్రమ నిర్మాణాలే...
# వారికి అక్రమ సంపాదన. ?

- **అడ్డంగా దోచుకుంటున్న అధికారులు..!?**
- **జిహెచ్ఎంసి ఆదాయం టౌన్ ప్లానింగ్ అధికారుల జేబులోకి..?**
- **చర్యలు నిల్ వసూల్ ఫుల్..?**



OFFICE OF THE GREATER HYDERABAD MUNICIPAL CORPORATION — TS-bPASS

TS-bPASS - BUILDING PERMIT ORDER

To,

Smt. KAMALUR AFSA
W/o SHABBER SAHEB
HOUSE NO. 1-184, FATHENAGAR,
SANATHNAGAR, HYDERABAD

| | |
|---|---|
| Application No / Permit No | 310703/GHMC/13189/2023 |
| Permit No. | 310703/7348/GHMC/2023 |
| Date | 19-07-2023 |

Sir/Madam,

Sub: Greater Hyderabad Municipal Corporation - Construction of Individual Residential Building consisting of Stilt for Parking + 2 Upper Floor to an extent of 199.0 Sq.Meters (238.0 Sq.Yds)situated at Plot No: 128, Street/Road: GAJULARAMARAM, Locality: GAJULARAMARAM, Survey No: 241, 242, 243, 245 & 246, Gajularamaram(V), Gajularamaram Circle 26, Kukatpally Zone, Quthbullapur(M), GHMC, Medchal - Malkajgiri(Dist) - Building Permission-Instant Approval issued - Reg

Ref:
1. Your Application dated: 19-07-2023
2. G.O.Ms.No.168, MA&UD, dt.07-04-2012 and its time to time amendments.

Your application for individual Residential building permission submitted in the reference cited has been sanctioned based on the Self Certification given by you as detailed below and subject to conditions mentioned therein:

| | | | | |
|---|---|---|---|---|
| A | APPLICANT DETAILS | | | |
| 1 | Name | Smt KAMALUR AFSA | | |
| B | SITE DETAILS | | | |
| 1 | Survey No | 241, 242, 243, 245 & 246 | Plot No | 128 |
| 2 | Unapproved Layout | N/A | | |
| 3 | Street/Road | GAJULARAMARAM | Locality | GAJULARAMARAM |
| 4 | Village Name | Gajularamaram | | |
| 5 | Circle Name | Gajularamaram Circle 26 | | |
| 6 | Mandal Name | Quthbullapur | | |
| 7 | Zone Name | Kukatpally Zone | | |

**కుత్బుల్లాపూర్ : సెప్టెంబర్ 24 (పీపుల్స్ న్యూస్)** అక్రమ నిర్మాణాలే.. లక్ష్యంగా లక్షలు సంపాదిస్తున్న టౌన్ ప్లానింగ్ అధికారుల వలన ప్రభుత్వ అధికారులపై ప్రజలకు నమ్మకం సన్నిగిల్లుతుందని పలువురు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వ అధికారులుగా ప్రజల కోసం, ప్రభుత్వం కోసం విధులు నిర్వహించాల్సిన అధికారులు అక్రమ సంపాదన కోసం వెంపర్లాడుతున్నట్లు ప్రజలు ఆరోపిస్తున్నారు. సర్కిల్ 26 గాజులరామారం పరిధిలో జరుగుతున్న అక్రమ నిర్మాణాలు దగ్గర సర్కిల్ డిప్యూటీ కమిషనర్ ఒకవైపు, టౌన్ ప్లానింగ్ ఏసిపి మరోవైపు వారి ప్రైవేట్ వ్యక్తులు ద్వారా పెద్ద ఎత్తున అక్రమ సంపాదనకు పాల్పడుతున్నట్లు ప్రజల ఆరోపిస్తు న్నారు. బాటా షోరూం పక్కన ప్లాట్ నెంబర్ 128 లో అక్రమ నిర్మాణం జరుగుతూ ఉంటే చూస్తూ ఊరుకోవడం... ఎందుకు నిదర్శనం కాదా అని ప్రజల మండిపడుతున్నారు. వారు అక్రమ నిర్మాణాలకు అనుకూలంగా ప్రజలు భావిస్తున్నారు.

**ప్లాట్ నెంబర్ 128 పై చర్యలకు వెనకడుగు..?**

గాజులరామారం రామ్కీ సమీపంలో ఉన్న 128 ఫ్లాట్ నెంబర్ లో సదరు నిర్మాణదారుడు స్టిల్ట్ ప్లస్ రెండు అంతస్తులు రెసిడెన్షియల్ నిర్మాణానికి అనుమతి తీసుకున్నారు. సదరు పట్టణ ప్రణాళిక విభాగం అధికారులను మేనేజ్ చేయడంతో ఏకంగా ఒక భారీ సెల్లార్ నిర్మించి ఆపై అదనంగా మరో అం తస్తు ఏర్పాటు చేసి మొత్తం భవనాన్నే కమర్షియల్ గా మార్చా డు. దీనిపై స్థానికులు అనేకమంది ఫిర్యాదు



చేసినప్పటికీ టౌన్ ప్లానింగ్ అధికారులు మాత్రం దానిపై చర్యలు తీసుకునేందుకు వెనకడుగు వేస్తున్నారు. ఇప్పటికే ఆ నిర్మాణం దగ్గర పెద్ద మొత్తంలో వసూలు చేసినట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఈ కారణం తోనే అధికారులు దానిపై చర్యలు తీసుకునేందుకు ముందుకు రావడంలేదని ప్రజలు భావిస్తున్నారు.


**ప్రభుత్వ ఆదాయానికి భారీగా గండి..?**

ప్రభుత్వానికి వచ్చే ఆదాయంలో సింహ భాగం నుండి జిహెచ్ఎంసి నుండే వస్తుంది. ఇందులో పట్టణ ప్రణాళిక విభాగం నుండి కూడా అధిక మొత్తంలో రాబడి ప్రభుత్వానికి చేకూరే శాఖ . అయితే టౌన్ ప్లానింగ్ శాఖలో అవినీతి అధికారులు ఉండడం వలన... ఒకవైపు ప్రభుత్వ వేతనం తీసుకుంటూనే.. మరోవైపు అక్రమ నిర్మాణాలను ప్రోత్సహించి పెద్ద ఎత్తున అక్రమ సంపాదనకు పాల్పడడం వలన ప్రభుత్వ ఆదాయానికి భారీగా గండిపడుతోంది. ఇదిలా ఉండగా నిత్యం ప్రజలకు అందుబాటులో ఉండవలసిన అధికారులు మాత్రం.. పని వేళల్లో అందుబాటులో ఉండకుండా సొంత పనులపై బయట



విహరిస్తున్నట్లు ప్రజల పేర్కొంటున్నారు. అక్రమ నిర్మాణాలను వీరు ప్రోత్సహించి, అనంతరం నిర్మాణదారులతో కుమ్మక్కై పెద్ద ఎత్తున పైసలు గుంజుతున్నట్లు ప్రజలు ఆరోపిస్తున్నారు. బాధ్యత కలిగిన అధికారులుగా.. ప్రభుత్వానికి ఆదాయం సమకూర్చాలా... లేక అక్రమ సంపాదనతో వారు ఆస్తులు సంపాదించుకోవాలా.. అన్నది వారి విజ్ఞతకే వదిలేస్తున్నామంటూ ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

## వారిపై పీడీయాక్ట్ కేసులు ఖాయం



**అమరావతి, సెప్టెంబర్ 24:** పీడీఎస్ బియ్యం అక్రమ రవాణాను నిరోధించడంపై శాసనమండలిలో ఎమ్మెల్సీలు అడిగిన ప్రశ్నలకు పౌరసరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ సమాధానం ఇచ్చారు. పౌర సరఫరాల వ్యవస్థలో లోపాలను సరిదిద్దేందుకు చర్యలు తీసుకుంటున్నామన్నారు. టెక్నాలజీ వాడి పౌర సరఫరాల వ్యవస్థను పారదర్శకత పెంచేలా ప్రభుత్వం చర్యలు తీసుకుందని చెప్పారు. స్మార్ట్ రైస్ కార్డులను అందించడం సహా ఈపోస్ యంత్రాలను ఆధునీకరించి అందిస్తున్నామని తెలిపారు. కూటమి ప్రభుత్వ వచ్చాక రూ. 234 కోట్ల విలువైన పీడీఎస్ రైస్‌ను స్వాధీనం చేసుకున్నామని సభలో తెలిపారు.రైస్ స్మగ్లింగ్ చేస్తే పీడీయాక్ట్ కింద కేసులు నమోదు చేయాలని నిర్ణయించి అమలు చేస్తున్నామన్నారు. రేషన్ బియ్యం పక్కదారి పట్టకుండా ఎన్‌ఫోర్స్‌మెంట్‌ను పటిష్టంగా అమలు చేస్తున్నామని తెలిపారు. కాకినాడ పోర్ట్‌లో 3 , విశాఖలో 3 , నెల్లూరు 1 చెక్ పోస్టు ఏర్పాటు చేసి పర్యవేక్షిస్తున్నామన్నారు. 5.65 లక్షల మెట్రిక్ టన్నుల బియ్యాన్ని ఏడాదిలోనే స్వాధీనం చేసుకున్నామని అన్నారు. కైకలూరు ఎంఎల్ఎస్ పాయింట్ నుంచి 5.45 కోట్ల విలువైన బియ్యాన్ని పక్కదారి పట్టించారని.. రెండు రోజుల్లో ఈ అంశంపై ప్రభుత్వానికి నివేదిక ఇచ్చి క్రిమినల్ కేసులు నమోదు చేస్తామని మంత్రి నాదెండ్ల మనోహర్ పేర్కొన్నారు.

## జగన్ కేసులు తుది దశకు ఎమ్మెల్యే సంచలన వ్యాఖ్యలు



**అమరావతి:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అసెంబ్లీ సమావేశాలు వాడివేడీగా కొనసాగుతున్నాయి. ఈ నేపథ్యంలో మాజీ సీఎం జగన్ మోహన్ రెడ్డిపై రాజమండ్రి రూరల్ ఎమ్మెల్యే గోరంట్ల బుచ్చయ్య చౌదరి విమర్శలు గుప్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. అవినీతి కేసుల్లో 16 నెలలు జైలుకెళ్లి బయటకొచ్చిన జగన్ పుష్కరోత్సవం జరుపుకుంటున్నారని విమర్శించారు. జగన్ రాజకీయ జీవితం చరమాంకంలో ఉందని ఆరోపించారు. జగన్ రాష్ట్రమంతా.. అవినీతికి పాల్పడ్డారని మండిపడ్డారు. రాష్ట్రాన్ని ఇష్టానుసారంగా దోచుకున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు.జగన్‌పై ఉన్న అవినీతి కేసులు, ఈడీ కేసులు తుది దశకు చేరుకున్నాయని ఎమ్మెల్యే గోరంట్ల బుచ్చయ్య చౌదరి సంచలన వ్యాఖ్యలు చేశారు. ఈ కేసుల్లో ఇంకెన్నేళ్లు జైల్లో మగ్గాల్సి ఉంటుందో..? అని అనుమానం వ్యక్తం చేశారు. సోషల్ మీడియా ద్వారా అసభ్య పదజాలం మరింత విస్తృతం చేయాలని తాడేపల్లి ప్యాలెస్‌లో బూతోత్సవం పెట్టారని మండిపడ్డారు. ప్రజలు ఇవ్వని ప్రతిపక్ష హోదా కోసం పట్టుబట్టటం జగన్ అవివేకమని ఎద్దేవా చేశారుఒక్క అవకాశం అని మాజీ సీఎం జగన్ ప్రజలను మోసం చేశారని మండిపడ్డారు. ప్రజలు మళ్లీ మళ్లీ మోసపోయేంత అమాయకులు కాదని స్పష్టం చేశారు. గత వైసీపీ పాలకులు పనికట్టుకొని కూటమి ప్రభుత్వంపై బురద చల్లుతున్నారని ఆరోపించారు. ప్రజలకు మంచి చేస్తుంటే.. ఓర్వలేక పోతున్నారని మండిపడ్డారు. వైసీపీ నేతల మాటలు నమ్మడం ప్రజలు ఎప్పుడో ఆపేసారని.. అది వైసీపీ నేతలు గ్రహించాలని ఎమ్మెల్యే బుచ్చయ్య చౌదరి హితవు పలికారు.

## శ్రీశైలంలో 10గేట్లతో నీటి విడుదల

**- నీటి నిల్వ సామర్థ్యం 203 టీఎంసీలు**



**శ్రీశైలం:** శ్రీశైలం రిజర్వాయర్‌కు ఎగువ జూరాల స్పిల్‌వే, సుంకేసుల, హంద్రీ నుంచి డ్యాంకు 3.58లక్షల క్యూసెక్కులు ఇన్‌ఫ్లోగా వచ్చి చేరాయి. శ్రీశైలం పది గేట్ల ద్వారా సాగర్‌కు నీటిని విడుదల చేస్తున్నారు. వరద వేగం పుంజుకోవడంతో గేట్ల ఎత్తును 14 అడుగులకు ఇంజనీర్లు పెంచారు. రెండు విద్యుత్ కేంద్రాల్లో విద్యు దుత్పత్తి అనంతరం 65,482 క్యూసెక్కులు విడుదల చేశారు. గడిచిన ఇరవై నాలుగు గంటల్లో 31.869 మిలియన్ యూనిట్ల విద్యుత్‌ను ఉత్పత్తి చేసి గ్రిడ్‌కు జెన్‌కో అధికారులు అనుసంధానం చేశారు. మంగళవారం సాయంత్రం నీటినిల్వ సామర్థ్యం 203 టీఎంసీలుగా ఉంది.

## పవన్ కల్యాణ్‌కు రాజకీయాలు ఎందుకు.



**అమరావతి:** ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్‌పై మాజీ మంత్రి ఆర్కే రోజా తీవ్ర విమర్శలు గుప్పించారు. రైతులు చనిపోతుంటే పవన్ కల్యాణ్ పట్టించుకోవడం లేదని.. ఓజీ సినిమా ప్రమోషన్‌లో బిజీగా గడిపేస్తున్నారని విమర్శించారు. తన సినిమాలకు టికెట్ల ధరలను పెంచుకుంటున్నారని అన్నారు. అసలు పవన్ కల్యాణ్‌కు పాలిటిక్స్ ఎందుకు.. షూటింగ్‌లు చేసుకోవచ్చు కదా అని సూచించారు.పేదల ఆరోగ్యంతో ప్రభుత్వం చెలగాటం ఆడుతోందని మాజీ మంత్రి ఆర్కే రోజా ఆరోపించారు. పథకాలను పట్టించుకోవడం మానేశారని విమర్శించారు. పేదల చదువును చంద్రబాబు, లోకేశ్ గాలికి వదిలేశారని అన్నారు. పవన్ కల్యాణ్ మాత్రం ఓజీ ప్రమోషన్‌లో బిజీగా ఉన్నారని తెలిపారు. రైతులు చనిపోతుంటే పవన్ కల్యాణ్ పట్టించుకోవడం లేదని అన్నారు. తన సినిమాలు మాత్రం టికెట్ ధరలు పెంచుకుంటున్నారని విమర్శించారు. షూటింగ్‌ల కోసం ప్రజాధనం దుర్వినియోగం చేస్తున్నారని మండిపడ్డారు.ప్యాకేజి ఇస్తే చాలు అన్నట్లుగా పవన్ తీరు ఉందని రోజా విమర్శించారు. సీఎం తప్పు చేస్తే డిప్యూటీ సీఎంగా నిలదీయాలని అన్నారు. కానీ పిఠాపురంలో అత్యాచారం జరిగినా పట్టించుకోరని విమర్శించారు. అభిమానులు చనిపోతున్నా పట్టించుకోరని అన్నారు. పవన్ కల్యాణ్‌కు ఎందుకు డిప్యూటీ సీఎం పదవి అని డిమాండ్ చేశారు. పాలిటిక్స్ ఎందుకు.. షూటింగ్‌లు చేసుకోవచ్చు కదా అని సూచించారు. తలరాతలు మారుస్తానని గెలిచిన పవన్.. ఏ వర్గం కోసం పనిచేశారని ప్రశ్నించారు.

## తిరుమలలో బ్రహ్మోత్సవాలు భక్తులు పాటించాల్సిన నిబంధనలు ఇవే



**తిరుమల:** తిరుమలలో శ్రీవారి బ్రహ్మోత్సవాల సందర్భంగా భక్తుల రద్దీ అధికంగా ఉండే అవకాశం ఉన్నందున పోలీసులు కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు చేస్తున్నారు. ఈ మేరకు జిల్లా ఎస్పీ ఎల్. సుబ్బరాయుడు వీడియో సందేశం ద్వారా ప్రజలకు పలు కీలక సూచనలు చేశారు . బ్రహ్మోత్సవాల సమయంలో తిరుమలలో పాటించాల్సిన నియమ నిబంధనలను తెలియజేశారు. దసరా సెలవులు కావడంతో తిరుపతికి భక్తుల తాకిడి అధికంగా ఉంటుందని అంచనా వేస్తున్నారు.శ్రీవారి దర్శనం, వాహన సేవలు సజావుగా సాగేందుకు కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు చేసినట్టు జిల్లా ఎస్పీ తెలిపారు . అలిపిరి నుంచి తిరుమల వరకు భద్రతా చర్యలు పటిష్టం చేశామని, చిన్నారుల రక్షణ కోసం చైల్డ్ ట్యాగింగ్ సిస్టం అమలు చేస్తున్నామని తెలిపారు. భక్తులు తక్కువ లగేజీతో తిరుమలకు రావాలని, క్యూ పద్ధతిని తప్పనిసరిగా పాటించాలని, వాహన సేవ సమయంలో చిల్లర నాణేలు విసరరాదని సూచించారు. వాహనాలను నిర్దేశిత పార్కింగ్ ప్రదేశాల్లో మాత్రమే నిలపాలని, ట్రాఫిక్ రద్దీ తగ్గించేందుకు ఆర్టీసీ లేదా టీటీడీ బస్సులను వినియోగించాలని పేర్కొన్నారు మత్తు పదార్థాలు, మద్యం తీసుకొని తిరుమలకు వస్తే కఠిన చర్యలు తప్పవని, ఘాట్ రోడ్లలో ర్యాష్ డ్రైవింగ్ నిషేధమని జిల్లా ఎస్పీ తెలిపారు. గ్యాలరీల్లో కూర్చుని ఇతరులకు ఇబ్బంది కలిగించకుండా శ్రీవారి సేవలను తిలకించాలని, ఏవైనా సమస్యలు ఎదురైతే వెంటనే 112 నంబర్ కు కాల్ చేసి ఫిర్యాదు చేయాలని సూచిం చారు. అలాగే సోషల్ మీడియాను బాధ్యతగా వాడుకోవాలని, టీటీడీ గురించి నిరాధార ఆరోపణ లు, అసభ్య చేయకూడదని జిల్లా ఎస్పీ పేర్కొన్నారు.

## రెడ్ బుక్ తరహాలో డిజిటల్ బుక్ లాంచ్ చేసిన వైఎస్ జగన్



నారా లోకేశ్ రెడ్ బుక్ తరహాలోనే వైఎస్ జగన్ డిజిటల్ బుక్‌ను లాంఛ్ చేశారు. కూటమి పాలనలో ఇబ్బంది పడుతున్న వైసీపీ కార్యకర్తలు ఇందులో ఫిర్యాదు చేసేందుకు వైఎస్ జగన్ ఈ డిజిటల్ బుక్‌ను తీసుకొచ్చారు. ఈ మేరకు వెబ్‌సైట్‌ను లాంఛ్ చేశారు. వైసీపీ కార్యకర్తలతో తాడేపల్లి కేంద్ర కార్యాలయంలో జరిగిన విస్తృత స్థాయి సమావేశంలో జగన్ ఈ డిజిటల్ బుక్‌ను ఆవిష్కరించారు.అన్యాయం జరిగిన సరే ఫిర్యాదు చేయవచ్చని పేర్కొన్నారు. ఈ వెబ్‌సైట్‌తో పాటు ఐవీఆర్ఎస్ కాల్ సౌకర్యం కూడా ఏర్పాటు చేశారు. 040-49171718 నంబర్‌కు కాల్ చేసి ఫిర్యాదు చేయవచ్చు. ఫిర్యాదు చేసిన ప్రతి సంఘటనను శాశ్వత డిజిటల్ లైబ్రరీలో నమోదు చేసి భద్రపరుస్తారు. ఈ డిజిటల్ బుక్‌కు సంబంధించి ఒక క్యూఆర్ కోడ్‌ను కూడా వైఎస్ జగన్ లాంచ్ చేశారు. వెబ్‌సైట్‌లోకి వెళ్లి సమస్యలపై ఫిర్యాదు చేయలేని వాళ్లు.. ఈ క్యూఆర్ కోడ్ స్కాన్ చేసి తమ సమస్యలకు సంబంధించిన వీడియో అప్‌లోడ్ చేయవచ్చు.ఇలా వచ్చిన ఫిర్యాదులు అన్నింటిపైనా అధికారంలోకి వచ్చిన తర్వాత కచ్చితంగా చర్యలు ఉంటాయని వైఎస్ జగన్ వివరించారని వైసీపీ నేతలు, కార్యకర్తలు తెలిపాయి. అన్యాయం చేసిన వారు ఎక్కడున్నా సరే తీసుకొచ్చి చట్టం ముందు నిలబెట్టే చర్యలు ఉంటాయని జగన్ చెప్పారన్నారు. ఈ విస్తృత స్థాయి సమావేశంలో భాగంగా గ్రామ స్థాయి నుంచి పార్టీని బలోపేతం చేయాలని వైఎస్ జగన్ పిలుపునిచ్చారని తెలిపారు. ఎన్నికలు ఎప్పుడు వచ్చినా అందుకు వైసీపీ సిద్ధంగా ఉందని నేతలు స్పష్టం చేశారు.ఇదిలా ఉంటే.. హైకోర్టులో వైఎస్ జగన్ పిటిషన్. ఏపీ అసెంబ్లీ స్పీకర్ అయ్యన్నపాత్రుడు, అసెంబ్లీ వ్యవహారాల శాఖ మంత్రి పయ్యావుల కేశవ్‌కు ఏపీ హైకోర్టు నోటీసులు జారీ చేసింది. వైఎస్ జగన్ దాఖలు చేసిన పిటిషన్‌పై విచారణ చేపట్టిన న్యాయస్థానం.. వారిని కౌంటర్ దాఖలు చేయాలని ఆదేశించింది. తదుపరి విచారణను అక్టోబర్ 4వ తేదీకి వాయిదా వేసింది.ఏపీ అసెంబ్లీలో తనకు ప్రతిపక్ష హోదా ఇచ్చేందుకు తిరస్కరిస్తూ స్పీకర్ అయ్యన్నపాత్రుడు ఈ ఏడాది ఫిబ్రవరి 5వ తేదీన ఇచ్చిన రూలింగ్‌ను సవాలు చేస్తూ మాజీ సీఎం, వైసీపీ అధినేత వైఎస్ జగన్ హైకోర్టును ఆశ్రయించారు. ఈ రూలింగ్‌ను రద్దు చేయాలని కోరుతూ పిటిషన్ దాఖలు చేశారు. ఈ రూలింగ్ ఏపీ జీతభత్యాలు, పెన్షన్లు, అనర్హత తొలగింపు చట్టానికి విరుద్ధంగా ప్రకటించాలని కోరారు. తనకు ప్రతిపక్ష నేత హోదా ఇచ్చేలా ఆదేశాలు జారీ చేయాలని కోరారు. ఈ వ్యాజ్యంలో శాసనసభ కార్యదర్శి, స్పీకర్ కార్యదర్శి, న్యాయ, అసెంబ్లీ వ్యవహారాల శాఖ మంత్రిని వ్యక్తిగత హోదాలో ప్రతివాదులుగా పేర్కొన్నారు.ఈ వ్యాజ్యంపై బుధవారం విచారణ చేపట్టిన హైకోర్టు.. స్పీకర్ అయ్యన్నపాత్రుడు, అసెంబ్లీ వ్యవహారాల శాఖ మంత్రి పయ్యావుల కేశవ్ స్పీకర్ కార్యదర్శికి నోటీసులు జారీ చేసింది. జగన్ పిటిషన్ ఆధారంగా ఈ ప్రతివాదులు కౌంటర్ దాఖలు చేయాలని ఆదేశించింది. తదుపరి విచారణను అక్టోబర్ 4వ తేదీకి వాయిదా వేసింది. కూటమి ప్రభుత్వ వేధింపులపై రెడ్‌బుక్ యాప్‌ను తీసుకొస్తామని గతంలో వైఎస్ జగన్ ప్రకటించిన సంగతి తెలిసిందే. ‘ వైసీపీలో చురుగ్గా ఉండే నేతలు, కార్యకర్తలపై తప్పుడు కేసులు పెట్టి వేధిస్తున్నారు. ప్రతి కార్యకర్త కష్టాన్ని చూస్తున్నాం. ఆ అన్యాయాలు చేసిన వారికి సినిమాలు చూపిస్తాం. రిటైర్డ్ అయిన వారికి లాక్కొస్తాం. దేశం విడిచిపెట్టి వెళ్లినా సరే, సప్త సముద్రాల అవతల ఉన్నా సరే రప్పిస్తాం.’ అన్ని అప్పట్లో వార్నింగ్ ఇచ్చారు. ఆ మాట ప్రకారమే ఇప్పుడు డిజిటల్ బుక్‌ను ఆవిష్కరించారు.

## విగ్రహాల ఏర్పాటుపై మండలిలో రచ్చ బొత్స వాకౌట్



**అమరావతి, సెప్టెంబర్ 24:** బహిరంగ ప్రదేశాల్లో అనధికార విగ్రహాలు ఏర్పాటుపై శాసనమండలిలో ప్రశ్నోత్తరాల్లో చర్చ జరిగింది. పులివెందులలో ప్రజా నిధులతో అనధికారికంగా వైఎస్ విగ్రహాలు ఏర్పాటు చేశారని టీడీపీ సభ్యుడు భూమిరెడ్డి రామగోపాల్ రెడ్డి తెలిపారు. గత ప్రభుత్వంలో వైఎస్ఆర్ విగ్రహాల కూడళ్లు అభివృద్ధి పేరిట కోట్లాది రూపాయలు దుర్వినియోగం చేశారని మండిపడ్డారు. అనధికారికంగా విగ్రహాలు ఏర్పాటు చేయకుండా చర్యలు తీసుకోవాలని టీడీపీ సభ్యుడు బి తిరుమలనాయడు, ఆలపాటి రాజేంద్రప్రసాద్ కోరారు.బొత్స అభ్యంతరం.అయితే టీడీపీ ఎమ్మెల్సీల వ్యాఖ్యలపై విపక్ష నేత బొత్స సత్యనారాయణ అభ్యంతరం వ్యక్తం చేశారు. మాజీ సీఎం వైఎస్ రాజశేఖరరెడ్డిని కించపరిచేలా సభ్యులు మాట్లాడారని మండిపడ్డారు విపక్ష నేత. ఇందుకు నిరసనగా సభ నుంచి వాకౌట్ చేస్తున్నట్లు విపక్షనేత బొత్స ప్రకటిస్తూ.. సభ నుంచి బయటకు వెళ్లిపోయారు.మంత్రి సమాధానం..ఆపై ఎమ్మెల్సీలు అడిగిన ప్రశ్నలకు రోడ్లు భవనాల శాఖ మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డి సమాధానం ఇచ్చారు. రాష్ట్రంలో బహిరంగ ప్రదేశాల్లో 2524 విగ్రహాలను అనధికారికంగా ఏర్పాటు చేసినట్లు చెప్పారు. ఇందులో జాతీయ రహదారులపై 38, రాష్ట్ర రోడ్లపై 1671, రాష్ట్ర హైవేలపై 815 ఉన్నట్లు తెలిపారు. నాయకుల విగ్రహాల ఏర్పాటులో నియంత్రణను అమలు చేస్తూ.. 2013, ఫిబ్రవరి 18న జీవో ఎంఎస్ నెంబర్ 18 ద్వారా ప్రభుత్వం కొన్ని నిర్దేశాలతో ఉత్తర్వులు ఇచ్చిందని గుర్తుచేశారు. పబ్లిక్ రోడ్లు, కాలి బాటలు, పక్క మార్గాలు, ఇతర ప్రజా వినియోగ ప్రదేశాలలో విగ్రహాల ఏర్పాటు, కట్టడాల నిర్మాణానికి ఎటువంటి అనుమతి ఇవ్వరాదని అందులో ఉందన్నారు. హై మాస్ట్ లైట్స్, స్ట్రీట్ లైట్స్, విధ్యుదీకరణ, ట్రాఫిక్, టోల్ మౌలిక సదుపాయాలు, రోడ్ల అభివృద్ధి, సుందరీకరణ వంటి పబ్లిక్ యుటిలిటీ, సుందరీకరణకు సంబ ంధించిన పనులకు ఈ నిషేధం వర్తించదని తెలిపారు. మార్గదర్శకాల ప్రకారం అనధికారికంగా ఏర్పాటు చేసిన విగ్రహాలను తొలగింపును కలెక్టర్లకు ఆదేశాలిచ్చామన్నారు. పులివెందులోని కూడళ్ల సుందరీకరణకు ప్రణాళిక శాఖ రూ. 3.50 కోట్లు నిధులు మంజూరు చేసి, పనులు చేపట్టడం జరిగిందని చెప్పారు. కడప పట్టణంలోని సర్కిళ్లను మున్సిపల్, పట్టణాభివృద్ధి శాఖ, డిఎంఎస్ రూ. 7.21 కోట్లు నిధులు మంజూరు చేసి అభివృద్ధి చేయడం జరిగిందన్నారు. 2019లో ఇచ్చిన జీవో ప్రకారం ఇప్పటి వరకు ఉన్న విగ్రహాలకు ఎటువంటి అనుమతి ఇవ్వలేదని.. ఉన్న విగ్రహాలను తొలగించడానికి కూడా అనుమతి ఇవ్వలేదని వెల్లడించారు. అనధికారికంగా ఏర్పాటు చేసిన విగ్రహాల విషయాన్ని పరిశీలించి తగు చర్యలు తీసుకుంటామని మంత్రి బీసీ జనార్ధన్ సమాధానం ఇచ్చారు.

## రాజధానిపై మూడు ముక్కలాట గత సర్కార్‌పై మంత్రి ఫైర్



**అమరావతి, సెప్టెంబర్ 24:** రాజధాని అమరావతి నిర్మాణానికి సంబంధించి బీజేపీ ఎమ్మెల్యే విష్ణుకుమార్ రాజు అడిగిన ప్రశ్నకు మంత్రి నారాయణ సమాధానం ఇచ్చారు. అమరావతిలో సీఆర్డీఏ నుంచి 21 పనులు, ఏడీసీ నుంచి 64 పనులు చేపట్టారన్నారు. రాజధాని కోసం 35,000 ఎకరాల భూమిని ల్యాండ్ పూలింగ్ స్కీం ద్వారా తీసుకున్నామని వెల్లడించారు. భూములిచ్చిన రైతులకు అభివృద్ధి చేసి తిరిగి ఇవ్వాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందన్నారు. గత ప్రభుత్వం రాజధానిని నిర్వీర్యం చేసి మూడుముక్కలాట ఆడిందని మండిపడ్డారు. అమరావతిలో చెట్లు తొలగించేందుకు రూ.30 కోట్లు ఖర్చు పెట్టాల్సి వచ్చిందని వివరించారు.ట్రంక్ రోడ్లు, లే అవుట్ రోడ్లు, ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ, జడ్జిల బంగ్లాలు, అధికారులు, ఉద్యోగుల నివాసాలు నిర్మాణం జరుగుతుందన్నారు. గత రెండు నెలలుగా వర్షాల వల్ల అమరావతి నిర్మాణ పనులకు ఆటంకం కలిగిందని తెలిపారు. ప్రస్తుతం 10 వేల మంది కార్మికులు అమరావతి పనుల్లో పాల్గొంటున్నారని.. మార్చి 31 నాటికి 3500 ఫ్లాట్ల నిర్మాణం పూర్తి చేస్తామని స్పష్టం చేశారు. జాతీయ,అంతర్జాతీయ ప్రమాణాలతో రాజధాని నిర్మాణం చేయాలనే ఉద్దేశంతో టెండర్ నిబంధనలు పెట్టామని మంత్రి నారాయణ వెల్లడించారు.విశాఖ ఎమ్మెల్యేల ప్రశ్నపై.విశాఖ మౌలిక సదుపాయాలకు సంబంధించి అసెంబ్లీ ప్రశ్నోత్తరాల్లో ఎమ్మెల్యేలు అడిగిన ప్రశ్నలకు మంత్రి నారాయ సమాధానం ఇచ్చారు. జీవీఎంసీని నియోజకవర్గాల ప్రాతిపదికన 10 జోన్‌లుగా విభజించామని... త్వరలోనే దీనిపై అధికారిక ఉత్తర్వులు జారీ చేస్తామని ప్రకటించారు. జోనల్ కమిషనర్‌లకు అధికారాలపై పరిశీలన చేసి నిర్ణయం తీసుకుంటామని చెప్పారు. విశాఖలో రూ.665 కోట్లతో సీవరేజి ప్రాజెక్ట్‌కు త్వరలో టెండర్లు పిలుస్తామన్నారు. జీవీఎంసీ పరిధిలో తాగునీటి కోసం కొత్తగా ప్రాజెక్ట్ అమలు చేయనన్నామని తెలిపారు. విశాఖపట్నంలో డ్రెయిన్లు 4863 కి.మీ మేర అవస రం ఉండగా 3583 కిమీ మేర ఉన్నాయని.. మరో 193 కిమీ మేర డ్రెయిన్ల పనులు జరుగుతున్నాయని మంత్రి వెల్లడిం చారు.విశాఖలో రోడ్లు వెడల్పు చేసిన చోట వివిధ కారణాలతో టీడీఆర్ బాండ్లు పెండింగ్‌లో ఉన్నాయన్నారు. సింహాచలం టీడీఆర్ బాండ్లపై దేవదాయ శాఖ అధికారులతో చర్చిస్తున్నా మన్నారు. తణుకు టీడీఆర్ బాండ్ల వివాదం తర్వాత ఇతర బాండ్ల జారీ ఆలస్యం అయిందని మంత్రి నారాయణ పేర్కొన్నారు.

## జగన్‌కు ప్రతిపక్ష హోదా ఇవ్వడానికి ఎందుకంత భయం



**అమరావతి, సెప్టెంబర్ 24:** వైఎస్ జగన్‌కు ప్రతిపక్ష నేత హోదా ఇవ్వాలని మాజీ మంత్రి పేర్ని నాని డిమాండ్ చేశారు. వైసీపీకి ప్రతిపక్ష హోదా ఇచ్చేందుకు ఎందుకంత భయమని ప్రశ్నించారు. వైఎస్ జగన్ అడిగే ప్రశ్నలకు సమాధానం చెప్పే సత్తా ఉంటే ప్రతిపక్ష హోదా ఇవ్వాలని సవాలు విసిరారు. తాడేపల్లి వైసీపీ కేంద్ర కార్యాలయంలో జరిగిన విస్తృతస్థాయి సమావేశానికి పేర్ని నాని హాజరయ్యారు. ఈ సమావేశం ముగిసిన అనంతరం పేర్ని నాని మీడియాతో మాట్లాడుతూ.. వైసీపీకి ప్రతిపక్ష హోదా ఇవ్వకపోవడం వల్లే కోర్టును ఆశ్రయించామని తెలిపారు. వైసీపీకి ప్రతిపక్ష హోదా ఇచ్చేందుకు చంద్రబాబు ఎందుకంత భయపడుతున్నారని ప్రశ్నించారు. జగన్ నిలదీస్తారని చంద్రబాబు భయపడుతు న్నారని అన్నారు. జగన్ ప్రశ్నలకు సమాధానం చెప్పే దమ్ముంటే ప్రతిపక్ష హోదా ఇవ్వాలని డిమాండ్ చేశారు. జగన్ సౌకర్యాలు అడగడం లేదని.. ప్రతిపక్ష హోదా మాత్రమే అడుగుతున్నారని తెలిపారు. వైసీపీ ఎమ్మెల్యేలను డిస్‌క్వాలిఫై చేస్తే చేయండి.. ప్రజలకు తప్ప జగన్ ఎవరికీ లొంగరని స్పష్టం చేశారు. అసెంబ్లీకి రాకుంటే డిస్‌క్వాలిఫై చేస్తారా అని ప్రశ్నించారు. గతంలో చంద్రబాబు అసెంబ్లీకి వచ్చారా అని నిలదీశారు. అసెంబ్లీని ఏకపక్షంగా నడపాలని చూస్తున్నారని మండిపడ్డారు. కూటమి పాలన ఎలా ఉందో ప్రజలందరికీ తెలుసని వ్యాఖ్యా నించారు. ఎన్నికలు ఎప్పుడు వచ్చినా వైసీపీదే గెలుపని స్పష్టం చేశారు. ఎన్నికలకు మేం సిద్ధంగా ఉన్నామని తెలిపారు.కాగా, నారా లోకేశ్ రెడ్ బుక్ తరహాలోనే వైఎస్ జగన్ డిజిటల్ బుక్‌ను లాంఛ్ చేశారు. కూటమి పాలనలో ఇబ్బంది పడుతున్న వైసీపీ కార్యకర్తలు ఇందులో ఫిర్యాదు చేసేందుకు వైఎస్ జగన్ ఈ డిజిటల్ బుక్‌ను తీసుకొచ్చారు. ఈ మేరకు వెబ్‌సైట్‌ను లాంఛ్ చేశారు. వైసీపీ కార్యకర్తలతో తాడేపల్లి కేంద్ర కార్యాలయంలో జరిగిన విస్తృత స్థాయి సమావేశంలో జగన్ ఈ డిజిటల్ బుక్‌ను ఆవిష్కరించారు. లాగిన అయ్యి.. ఎలాంటి అన్యాయం జరిగిన సరే ఫిర్యాదు చేయవచ్చని పేర్కొన్నారు. ఈ వెబ్‌సైట్‌తో పాటు ఐవీఆర్ఎస్ కాల్ సౌకర్యం కూడా ఏర్పాటు చేశారు. 040-49171718 నంబర్‌కు కాల్ చేసి ఫిర్యాదు చేయవచ్చు. ఫిర్యాదు చేసిన ప్రతి సంఘటనను శాశ్వత డిజిటల్ లైబ్రరీలో నమోదు చేసి భద్రపరుస్తారు. ఈ డిజిటల్ బుక్‌కు సంబంధించి ఒక క్యూఆర్ కోడ్‌ను కూడా వైఎస్ జగన్ లాంచ్ చేశారు. వెబ్‌సైట్‌లోకి వెళ్లి సమస్యలపై ఫిర్యాదు చేయలేని వాళ్లు.. ఈ క్యూఆర్ కోడ్ స్కాన్ చేసి సమస్యలకు సంబంధించిన వీడియో అప్‌లోడ్ చేయవచ్చు.

# దేశంలో భారీగా మెడికల్ సీట్లపెంపు, కేంద్ర క్యాబినెట్ నిర్ణయం

**న్యూఢిల్లీ, సెప్టెంబర్ 24:** దేశంలో పోస్ట్ గ్రాడ్యుయేట్, అండర్ గ్రాడ్యుయేట్ వైద్య విద్య సీట్లలోభారీ పెంపుకు ఇవాళ కేంద్రమంత్రివర్గం ఆమోదం తెలిపింది. 5,023 సీట్లను పెంచడానికి, ప్రస్తుత ప్రభుత్వ వైద్య కళాశాలల అప్‌గ్రేడ్ కోసం విస్తరణకు ఆమోదం తెలిపింది. ఢిల్లీలో ప్రధాని నరేంద్ర మోదీ అధ్యక్షతన జరిగిన కేంద్ర మంత్రివర్గ సమావేశంలో ఈ మేరకు పలు కీలక నిర్ణయాలు తీసుకున్నారు.ఫలితంగా దేశంలో వైద్య విద్య సామర్థ్యాన్ని గణనీయంగా పెంచేందుకు వీలవుతుంది సెంట్రల్ స్పాన్సర్డ్ స్కీమ్ 3వ దశ కింద, ప్రస్తుత ప్రభుత్వ వైద్య కళాశాలల అప్‌గ్రేడేషన్ ద్వారా 5,000 కొత్త పోస్ట్‌గ్రాడ్యుయేట్ సీట్లు, 5,023 సీట్లు పెంచేందుకు ఆమోదం తెలిపింది. తాజా మార్పులతో దేశవ్యాప్తంగా సీట్లు 1,18,190కి, సీట్లు 74,306కి చేరుకుంటాయి.మొత్తం రూ.15,034.50 కోట్ల బడ్జెట్ (2025 26 నుంచి 2028 29 వరకు)తో ఈ కార్యక్రమాన్ని అమలు చేస్తారు. ఇందులో కేంద్ర వాటా రూ.10,303.20 కోట్లు కాగా, రాష్ట్రాల వాటా రూ.4,731.30 కోట్లు. ఈ విస్తరణ వైద్యులు, స్పెషలిస్టుల సంఖ్యను పెంచి, గ్రామీణ, వెనుకబడిన ప్రాంతాల్లో ఆరోగ్య సేవలను మెరుగుపరుస్తుంది. ఇది విద్యార్థులకు మరిన్ని వైద్య వృత్తి అవకాశాలు, ఉద్యోగాలు (వైద్యులు, ఫ్యాకల్టీ, పారామెడికల్ సిబ్బంది) సృష్టించడంతో పాటు, భారతదేశాన్ని సరసమైన ఆరోగ్య సేవల గ్లోబల్ హబ్‌గా మార్చుతుంది.ఇప్పటికే దేశంలో 808 మెడికల్ కళాశాలలో 1,23,700 సీట్లు ఉన్నప్ప టికీ, డిమాండ్‌కు తగ్గట్టు సామర్థ్యం పెంచడం అవసరమని ప్రభుత్వం గుర్తించింది. రైల్వేకు సంబంధించి బీహార్‌లో రూ.2,192 కోట్లతో భక్తియార్‌పుర్-రాజ్‌గిర్-తిలయ్యా డబ్లింగ్ పనులకు కేబినెట్ ఆమోదం తెలిపింది. ఇక సాహెబ్‌గంజ్-అరెరాజ్-బెతియా మధ్య రూ.3,822 కోట్లతో 78.9 కిలోమీటర్ల నాలుగు వరుసల జాతీయ రహదారి నిర్మాణానికి కేబినెట్ గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. ఈ గ్రీన్‌ఫీల్డ్ ప్రాజెక్టుతో రాజధాని పట్నా-బెతియా మధ్య కనెక్టివిటీ మెరుగు పడుతుందని పేర్కొంది. వీటితో పాటు దేశీయ నౌకా నిర్మాణం, సముద్ర రంగాల పునరుజ్జీవనానికి కేంద్రం ఆమోదం తెలిపింది. వీటితోపాటు కేంద్ర ప్రాయోజిత కార్యక్రమం ( మూడో ఫేజ్ కింద 2028-29 నాటికి ఇప్పటికే ఉన్న ప్రభుత్వ మెడికల్ కాలేజీల్లో 5,023 ఎంబీబీఎస్ సీట్లను పెంచాలని నిర్ణయించింది. ఈ పథకం అమలుకు సంబంధించి కేంద్ర ఆరోగ్య కుటుంబ సంక్షేమ శాఖ పూర్తి మార్గదర్శకాలు జారీ చేయనుంది.ఇందుకోసం రూ.69,725 కోట్ల ప్యాకేజీకి ఆమోదం తెలిపింది.దేశవ్యాప్తంగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ వైద్య కళాశాలలను బలోపేతం చేయడంలో భాగంగా కేంద్ర కేబినెట్ మరో నిర?యం తీసుకుంది. కొత్తగా 5 వేల పీజీ సీట్లకు ఆమోదం తెలిపింది.ఆరోగ్య మంత్రిత్వ శాఖ ఈ మార్పుల అమలుకు మార్గదర్శకాలు వెంటనే జారీ చేస్తుంది. ఈ నిర్ణయం యూనివర్సల్ హెల్త్ కవరేజ్ లక్ష్యాన్ని సాకారం చేస్తూ, దేశ వ్యవస్థను బలోపేతం చేస్తుందని నిపుణులు అంటున్నారు.



# ఛత్తీస్‌గఢ్‌లో భారీ ఎన్‌కౌంటర్ ఇద్దరు మావోలు మృతి

**ఛత్తీస్‌గఢ్, సెప్టెంబర్ 24:** ఛత్తీస్‌గఢ్‌లో మరోసారి కాల్పులమోత మోగింది. భద్రతా బలగాలకు మావోయిస్టులకు మధ్య భారీ ఎన్‌కౌంటర్ జరిగింది. (బుధవారం) నారాయణపూర్ జిల్లాలో జరిగిన ఎన్‌కౌంటర్‌లో ఇద్దరు మావోయిస్టులు మృత్యువాతపడ్డారు. సంఘటనా స్థలం వద్ద భారీగా ఆయుధాలను భద్రతా బలగాలు స్వాధీనం చేసుకున్నాయి. అలాగే మృతదేహాలను కూడా స్వాధీనం చేసుకున్నారు. ప్రస్తుతం అబూజ్ మడ్ అటవీ ప్రాంతంలో సెర్చ్ ఆపరేషన్ కొనసాగుతోంది.కాగా... ఉదయం జరిగిన ఎన్‌కౌంటర్‌లో ముగ్గురు మావోయిస్టులు మృతి చెందారు. జార?ండ్ రాష్ట్రంలోని గుమ్లాలో మావోయిస్టులు ఉన్నారన్న సమాచారంతో భద్రతా బలగాలు అక్కడకు చేరుకుని కాల్పులు జరిపారు. మావోయిస్టులు, భద్రతా బలగాలకు జరిగిన కాల్పుల్లో ముగ్గురు మావోలు మరణించారు. వీరు నిషేధిత ఝూర?ండ్ జన్ ముక్తి పరిషద్ (జేజేఎంపీ) సంస్థకు చెందిన సబ్-జోనల్ కమాండర్లు గుర్తించారు. వీరిలో ఇద్దరిపై రూ.5 లక్షల రివార్డు ఉన్నట్లు అధికారులు తెలిపారు.మావోలకు బిగ్ షాక్ ఓ వైపు వరుస ఎన్‌కౌంటర్లతో ఉక్కిరిబిక్కిర అవుతున్న మావోయిస్టులకు మరో బిగ్షాక్ తగిలింది. ఇప్పటికే అనేక మంది మావోలు అడవిని వీడి వచ్చేస్తున్నారు. ఇప్పుడు తాజాగా 71 మంది నక్సల్స్.. పోలీసుల ఎదుట లొంగిపోయారు. లొంగిపోయిన వారిలో 30 మందికి రూ.64 లక్షల రివార్డ్ ఉన్నట్లు పోలీసులు తెలిపారు. వీరిలాగే మిగిలిన మావోయిస్టులు కూడా లొంగిపోయి.. ప్రశాంతమైన జీవనం గడపాలని పోలీసులు చెబుతున్నారు.



# లద్దాఖ్‌లో భగ్గుమన్న నిరసనలు తెరపైకి రాష్ట్ర హోదా డిమాండ్

**శ్రీనగర్:** కేంద్రపాలిత ప్రాంతమైన లద్దాఖ్ లో బుధవారంనాడు తీవ్ర నిరసనలు చెలరేగాయి. లద్దాఖ్‌కు రాష్ట్ర హోదా డిమాండ్‌పై పర్యావరణ ఉద్యమకారుడు సోనమ్ వాంగ్‌చుక్ సారథ్యంలో యువకులు రోడ్లపైకి వచ్చారు. కేంద్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. శాంతియుతంగా ప్రారంభమైన నిరసనలు కొద్దిసేపటికే ఉద్రిక్తంగా మారాయి. పోలీసులు, పారామిలటరీ బలగాలతో నిరసనకారులు ఘర్షణకు దిగారు. సీఆర్‌పీఎఫ్ వాహనానికి నిప్పుపెట్టారు. దీంతో ఆ ప్రాంతంలో బలగాలు భద్రతను కట్టుదిట్టం చేశారు. నిరసనకారులు లద్దాక్‌కు పూర్తి రాష్ట్రహోదా కల్పించాలంటూ పెద్దఎత్తున నినాదాలు హోరెత్తించారు.రాజ్యాంగంలోని 6వ షెడ్యూల్ కింద లద్దాఖ్‌కు రాష్ట్రహోదా కల్పించాలనే డిమాండ్‌పై వాంగ్‌చుక్ సుదీర్ఘకాలంగా ఉపవాసం సాగిస్తున్నారు. ఈ క్రమంలో రాష్ట్ర హోదా విషయంలో నిర్దిష్ట చర్యలు తీసుకోవడంలో విఫలమైందని ఆగ్రహిస్తున్న యువతకు వాంగ్‌చుక్ ఆందోళన ఆకర్షించినట్టు చెబుతున్నారు. ఈ నేపథ్యంలో లెహ్‌లో చోటుచేసుకున్న నిరసనలను కట్టడి చేసేందుకు పోలీసులు ప్రయత్నించడంతో విద్యార్థులు నినాదాలు చేస్తూ తమ ఆందోళనను ఉధృతం చేశారు. రాళ్లురువ్వడంతో పాటు బీజేపీ కార్యాలయానికి నిప్పుపెట్టారు. దీంతో వారిని చెదరగొట్టేందుకు పోలీసులు బాష్పవాయువును ప్రయోగించారు. లద్దాఖ్‌కు రాష్ట్ర హోదా కోరుతూ నిరసనకారులు రోడ్లపైకి రావడం ఇదే మొదటిసారి.జమ్మూకశ్మీర్‌కు ప్రత్యేక హోదాను కల్పించే ఆర్టికల్ 370ని కేంద్ర ప్రభుత్వం 2019 ఆగస్టు 5న రద్దు చేసింది. జమ్మూకశ్మీర్ రాష్ట్రాన్ని జమ్మూకశ్మీర్, లద్దాఖ్ కేంద్రపాలిత ప్రాంతాలుగా విభజించింది. అప్పట్నించి రాష్ట్ర హోదా పునరుద్ధరణకు డిమాండ్లు వినిపిస్తున్నాయి.



# కనిమొళికి ఈపీఎస్ కౌంటర్. అరివాలయాన్ని కాపాడింది 'అమ్మే'

**చెన్నై:** అన్నాడీఎంకే కార్యాలయాన్ని ఆ పార్టీ ప్రధాన కార్యదర్శి ఎడప్పాడి పళనిస్వామి ఢిల్లీకి మార్చారంటూ ఎద్దేవా చేసిన డీఎంకే లోక్‌సభ సభ్యురాలు కనిమొళికి ఆయన కౌంటర్ ఇచ్చారు. డీఎంకే ప్రధాన కార్యాలయమైన అన్నా అరివాలయాన్ని కాపాడింది దివంగత ముఖ్యమంత్రి జయలలితేనన్న విషయాన్ని మర్చిపోవద్దన్నారు. తమ పార్టీ కార్యాలయం రాయపేటలోనే వుందని, కష్టాల్లో ఉన్నవారిని ఆదుకోవడంలో ఎప్పుడూ అన్నాడీఎంకే ముందుంటుంద న్నారు. ఆ విధంగానే కరుణానిధి డీఎంకేలో ఉన్న సమయంలో అన్నా అరివాలయాన్ని కైవసం చేసుకునేం దుకు కొంతమంది ప్రయత్నించినప్పుడు వారిని అడ్డుకుని ఆ కార్యాలయాన్ని కాపాడింది అమ్మే (జయలలిత)నన్న నిజాన్ని కనిమొళి మర్చిపోవద్దని సూచించారు.అయితే తమ కూటమిలో ఉన్న పార్టీలకు సాయం చేసిన చరిత్ర డీఎంకేకు లేదని ఎద్దేవా చేశారు. అసెంబ్లీ ఎన్నికల ప్రచారంలో భాగంగా ఈపీఎస్ మంగళవారం నీలగిరి జిల్లా కున్నూర్, ఊటీ ప్రాంతాల్లో పర్యటించారు. కున్నూర్ బస్‌స్టేషన్ సమీపంలో రోడ్‌షోలో ఆయన మాట్లాడుతూ 2021 అసెంబ్లీ ఎన్నికల్లో ఆచరణకు సాధ్యంకాని హామీలతో అధికారంలోకి వచ్చిన డీఎంకే ప్రభుత్వం మరో 7 నెలలు మాత్రమే పెత్తనం చెలాయించనుందన్నారు. జీఎస్టీ తగ్గింపు సోమవారం నుంచే అమలులోకి వచ్చినా.. రాష్ట్రంలో మాత్రం వస్తువుల ధరలు తగ్గిన దాఖలా లేదని, దీనిపై రాష్ట్రప్రభుత్వం కూడా దృష్టిసారించలేదని ఆరోపించారు.అన్నాడీఎంకే హయాంలో అన్ని జిల్లాలకు ప్రాధాన్యత కల్పించామని, అలాగే నీలగిరి జిల్లాలో నివసిస్తున్న గిరిజనులు అనారోగ్యానికి గురైతే చికిత్స కోసం కోయంబత్తూరు వెళ్లే అవసరం లేకుండా రూ.400 కోట్లతో ప్రభుత్వ వైద్యకళాశాల ఆస్పత్రిని ప్రారంభించి ఆధునిక విధానంలో శస్త్ర చికిత్స విధానాలను కూడా తీసుకొచ్చామన్నారు. కున్నూర్‌లో ట్రాఫిక్ రద్దీని నియంత్రించేలా మల్టీలెవల్ పార్కింగ్ సౌకర్యాన్ని కల్పిస్తామని ఈపీఎస్ హామీ ఇచ్చారు. మద్యం తయారీ పరిశ్రమలు నడుపుతున్న డీఎంకే నేతలను వదిలిపెట్టే పరిస్థితేలేదని ఈపీఎస్ హెచ్చరించారు.



# న్యాయ విచారణ జరిపించండి: కేంద్ర మంత్రికి లేఖ

**న్యూఢిల్లీ, సెప్టెంబర్ 24:** అహ్మదాబాద్‌లో జరిగిన 171 విమాన ప్రమాద ఘటనపై న్యాయ విచారణ జరపాలని కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి కె. రామ్మోహన్ నాయుడిని ఫెడరేషన్ ఆఫ్ ఇండియన్ పైలట్స్ (ఎఫ్ఐపీ) డిమాండ్ చేసింది. ఈ మేరకు కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడికి ఎఫ్ఐపీ రాసింది. ఈ లేఖను సోమవారం అంటే.. సెప్టెంబర్ 22వ తేదీన కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడికి రాసింది. కానీ ఈ లేఖ బుధవారం బహిర్గతమైంది. అయితే ఈ ప్రమాదంపై ప్రస్తుతం దర్యాప్తు చేస్తున్న ఎయిర్ క్రాఫ్ట్ యాక్సిడెంట్ ఇన్వెస్టిగేషన్ బ్యూరో (ఏఏఐబీ) వైఖరిపై ఈ సందర్భంగా ఫెడరేషన్ ఆఫ్ ఇండియన్ పైలట్స్ పెదవి విరిచింది.ఆ క్రమంలో ఏఏఐబీపై తీవ్ర విమర్శలు గుప్పించింది. ఏఏఐబీ దర్యాప్తు.. విమానయాన రంగంలోని పైలట్ల నైతికతపై ప్రతికూల ప్రభావం చూపు అవకాశం ఉందంటూ ఆందోళన వ్యక్తం చేసింది. అంతేకాదు.. ఈ విచారణలో భాగంగా 171 విమాన ప్రమాదంలో మరణించిన పైలట్ సబర్వాల్ నివాసానికి ఏఏఐబీ అధికారులు ఆగస్ట్ 30వ తేదీన వెళ్లారు. ఆ క్రమంలో కెప్టెన్ సబర్వాల్ తండ్రితో ఏఏఐబీ అధికారులు వ్యవహరించిన తీరుపై ఎఫ్ఐపీ ఆక్షేపించింది.ఈ ఏడాది జూన్ 12వ తేదీన అహ్మదాబాద్ ఎయిర్ పోర్ట్ నుంచి లండన్‌కు ఎయిర్ ఇండియా విమానం టేకాఫ్ అయింది. ఆ కొన్ని సెకన్లకే విమానం హాస్టల్ భవనంపై కుప్పకూలింది. దీంతో ఒక్కరు మినహాయించి.. విమాన ప్రయాణికులతోపాటు హాస్టల్‌లో భోజనం చేస్తున్న మెడికోలు సైతం మరణించారు. ఈ ప్రమాదంలో మొత్తం 260 మందికి పైగా మరణించారు. దీంతో ఈ ప్రమాద ఘటనను దర్యాప్తు వివాదంలో చిక్కుకుంది. పైలట్ తప్పిదమే కారణమన్నట్లుగా ఏఏఐబీ నివేదిక స్పష్టం చేసింది. ఈ నేపథ్యంలో ఈ ప్రమాద ఘటనపై న్యాయ విచారణ జరిపి.. అసలు వాస్తవాలను వెలుగు లోకి రావాలని కేంద్ర మంత్రికి రాసిన లేఖలో ఎఫ్ఐపీ పేర్కొంది.



# నాలుగు రాజ్యసభ స్థానాలు మూడు వేర్వేరు ఎన్నికలు

**జమ్ముకశ్మీర్:** జమ్ముకశ్మీర్‌లో చాలాకాలం నుంచి ఖాళీగా ఉన్న నాలుగు రాజ్యసభ స్థానాలకు ఎన్నికలు నిర్వహించనున్నట్లు కేంద్ర ఎన్నికల సంఘం ప్రకటించింది. దాదాపు నాలుగేళ్లుగా నాలుగు రాజ్యసభ స్థానాలు ఖాళీగా ఉన్నాయి. వీటితోపాటు పంజాబ్ లో ఒక రాజ్యసభ స్థానానికి కూడా ఎన్నికలు నిర్వహించనున్నట్లు ఈసీ తెలిపింది.అయితే జమ్ముకశ్మీర్‌లో ఖాళీగా ఉన్న నాలుగు రాజ్యసభ స్థానాలకు మూడు వేర్వేరు ఎన్నికలు నిర్వహించనున్నట్లు ఎన్నికల సంఘం వెల్లడించింది. ఆ నాలుగు రాజ్యసభ స్థానాలు మూడు వేర్వేరు ద్వైవార్షిక సైకిళ్లలో ఉన్నాయని, కాబట్టి చట్టప్రకారం ఆ నాలుగు స్థానాలకు వేర్వేరుగా ఎన్నికలు నిర్వహించాల్సి ఉంటుందని తెలిపింది. ఈ మేరకు 'ఏకే వాలియాభారత ప్రభుత్వం (1994)' కేసులో ఢిల్లీ హైకోర్టు ఇచ్చిన చెప్పింది. జమ్ముకశ్మీర్‌లో రెండు రాజ్యసభ స్థానాలు 2021 ఫిబ్రవరి 15న ఖాళీ కాగా, మరో రెండు స్థానాలు 2021 ఫిబ్రవరి 10 కంటే ముందు ఖాళీ అయ్యాయి. ఆప్ ఎంపీ సంజీవ్ అరోరా తన పదవికి రాజీనామా చేసి రాష్ట్ర క్యాబినెట్‌లో చేరడంతో పంజాబ్‌లో ఒక స్థానం ఖాళీ అయ్యింది.ఈ ఐదు స్థానాలకు ఇప్పుడు ఎన్నికలు జరగబోతున్నాయి. అక్టోబర్ 24న ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు పోలింగ్ జరగనుంది. అదేరోజు సాయంత్రం ఐదు గంటలకు ఓట్లను లెక్కించి ఫలితాలు వెల్లడించనున్నారు.



# విద్యార్థినులపై లైంగిక వేధింపులు పరారీలో ఢిల్లీ ఇన్‌స్టిట్యూట్ డైరెక్టర్

**న్యూఢిల్లీ, సెప్టెంబర్ 24:** విద్యార్థినులపై లైంగిక వేధింపులకు పాల్పడ్డారన్న ఆరోపణలతో ఢిల్లీ ఇన్‌స్టిట్యూట్ డైరెక్టర్ మీద నమోదైంది. ప్రస్తుతం ఆయన పరారీలో ఉన్నారు. ఢిల్లీలోని వసంత్ కుంజ్‌లో ఉన్న ప్రైవేట్ ఇన్‌స్టిట్యూట్ డైరెక్టర్ చైతన్యానంద సరస్వతి (గతంలో డాక్టర్ పార్థసారథి)పై ఈ కేసు నమోదు చేశారు. అయితే, ప్రస్తుతం నిందితుడు పరారీలో ఉన్నాడని ఢిల్లీ పోలీసులు తెలిపారు.సదరు విద్యాసంస్థలో స్కాలర్‌షిప్ కింద కోర్సులు చదువుతున్న ఏకంగా 17 మంది విద్యార్థినులు డైరెక్టర్ చైతన్యానంద మీద ఫిర్యాదు చేయడం విశేషం. ఆగస్టు 4న వసంత్ కుంజ్ నార్త్ పోలీస్ స్టేషన్‌లో మొదటి ఫిర్యాదు దాఖలైంది. చైతన్యానంద విద్యార్థినులపై అసభ్య భాష, అశ్లీల మెసేజ్‌లు పంపడం, అనవసరంగా శరీర భాగాల్ని తాకడం వంటి చేష్టలు చేశాడని పోలీసులు తెలిపారు. ఫ్యాకల్టీ, అడ్మినిస్ట్రేటర్లు కూడా ఈ చర్యలకు మద్దతు ఇచ్చి, విద్యార్థినిలను ఒత్తిడి చేసినట్టు ఆరోపణలు ఉన్నాయి.పోలీసులుసెక్షన్లు 75(2)/79/351(2) కింద కేసు నమోదు చేశారు. మొత్తం 16 మంది బాధిత అమ్మాయిల వాంగ్మూలాలు పటియాలా హౌస్ కోర్టులో జ్యుడీషియల్ మెజిస్ట్రేట్ ముందు రికార్డ్ చేశారు. నిందితుడు వాడిన వోల్వో కార్‌ను (ఫేక్ డిప్లొమాటిక్ నంబర్ ప్లేట్ 39 1తో) సీజ్ చేశారు. ఇన్‌స్టిట్యూట్‌లోని ఫుటేజ్, పంపి దర్యాప్తు చేస్తున్నారు.లైంగిక వేధింపుల ఆరోపణలు రావడంతో చైతన్యానంద సరస్వతిని వెంటనే ఇన్‌స్టిట్యూట్ నుంచి తొలగించారు. శ్రీశ్రీ జగద్గురు శంకరాచార్య మహాసంస్థానం, దక్షిణామ్నాయ శారదాపీఠం, శృంగేరి సంస్థ కూడా సంబంధాలు తెగించుకుని, అతని చట్టవిరుద్ధ కార్యకలాపాలపై ఫిర్యాదు చేశాయి. పోలీసులు దాడులు, రైడ్‌లు చేసినా నిందితుడు ఇంకా పోలీసులకు చిక్కలేదు. ఈ కేసు మరోసారి విద్యా సంస్థల్లో మహిళలకు లభిస్తున్న రక్షణపై ప్రశ్నలు లేవనెత్తుతోంది.




# బీజేపీ అధికారం దక్కనందుకే జమ్ముకశ్మీర్‌కు రాష్ట్రహోదా ఇవ్వలేదు

**జమ్ముకశ్మీర్ :** కేంద్రంలోని అధికార బీజేపీ పై జమ్ముకశ్మీర్ ముఖ్యమంత్రి ఒమర్ అబ్దుల్లా మరోసారి తీవ్ర విమర్శలు గుప్పించారు. జమ్ముకశ్మీర్‌కు తిరిగి రాష్ట్రహోదా ఇవ్వకపోవడంపై ఆయన మండిపడ్డారు. జమ్ముకశ్మీర్‌లో బీజేపీ అధికారం కోల్పోయిందని, అందుకే రాష్ట్ర హోదా ఇవ్వలేదని ఆరోపించారు. జమ్ముకశ్మీర్‌కు రాష్ట్రహోదా కల్పించడంలో జాప్యం చేయడమంటే అది అక్కడి ప్రజలకు అన్యాయం చేయడమేనని వ్యాఖ్యానించారు. బుధవారం ఒమర్ అబ్దుల్లా మీడియాతో మాట్లాడుతూ. 'జమ్ముకశ్మీర్ ప్రజలు ఎన్నికల ప్రక్రియలో పాల్గొన్నారు. ఎన్నికల్లో బీజేపీ గెలువకపో ఎన్నికల్లో బీజేపీ గెలువలేకపోయినందుకే జమ్ముకశ్మీర్‌కు రాష్ట్రహోదా ఇవ్వడం లేదేమో అనిపిస్తున్నది. ఇది ప్రజలపాలిట అన్యాయం. ఫలితాలు బీజేపీ అనుకూలంగా ఉంటేనే రాష్ట్రహోదా ఇస్తామనుకోవడం కరెక్ట్ కాదు. జమ్ముకశ్మీర్‌కు రాష్ట్రహోదాపై వ్యతిరేకత బీజేపీ నుంచే వస్తోంది' అన్నారు జమ్ముకశ్మీర్‌కు రాష్ట్రహోదా కల్పించే విషయంలో తాము డీలిమిటేషన్, ఎలక్షన్స్, స్టేట్‌హుడ్ అనే 'త్రీ స్టెప్ ఫార్ములా'ను అమలుచేస్తామని కేంద్రం సుప్రీంకోర్టుకు చెప్పిందని, ఇప్పుడు త్రీ స్టెప్స్ పూర్తయినా రాష్ట్రహోదాను మాత్రం కల్పించలేదని ఒమర్ అబ్దుల్లా . జమ్ముకశ్మీర్‌కు రాష్ట్రహోదా పునరుద్ధరణ అనేది అతిపెద్ద సవాల్ అని వ్యాఖ్యానించారు.




# జమ్మూకశ్మీర్ నుంచి 4 రాజ్యసభ స్థానాలకు ఎన్నికలు ప్రకటించిన ఈసీ

**న్యూఢిల్లీ:** జమ్మూకశ్మీర్ నుంచి నాలుగు రాజ్యసభ సీట్లకు ద్వైవార్షిక ఎన్నికలను ఎన్నికల కమిషన్ బుధవారంనాడు ప్రకటించింది. 2021 నుంచి ఖాళీగా ఉన్న ఈ రాజ్యసభ స్థానాలకు అక్టోబర్ 24న ఎన్నికలు జరుగనున్నారు. అదే రోజు సాయంత్రం పోలింగ్ ముగిసిన గంట తర్వాత ఓట్లు లెక్కించి ఫలితాలు ప్రకటిస్తారు.జమ్మూకశ్మీర్ రాష్ట్రాన్ని జమ్మూ అండ్ కశ్మీర్ (లెజిస్లేచర్‌తో సహా), లద్దాక్ కేంద్రపాలిత ప్రాంతాలుగా విభజించడం జరిగిందని, రాజ్యసభకు నాలుగు ఖాళీలు ఏర్పడిన సమయంలో ఎన్నికలు నిర్వహించేందుకు తగిన ఎలక్టరేట్లు లేరని ఈసీ తెలిపింది. తాజాగా జమ్మూ కశ్మీర్ రికగ్నైజేషన్ యాక్ట్ ప్రకారం నాలుగు రాజ్యసభ స్థానాలకు ద్వైవార్షిక ఎన్నికలు నిర్వహించనున్నట్టు పేర్కొంది.షెడ్యూల్ ఇదే.ఎన్నికల షెడ్యూల్ ప్రకారం 2025 అక్టోబర్ 6న నోటిఫికేషన్ వెలువడుతుంది. అక్టోబర్ 13వ తేదీతో నామినేషన్ల గడువు ముగుస్తుంది. అక్టోబర్ 14న నామినేషన్ల పరిశీలన జరుగుతుంది. అక్టోబర్ 16వ తేదీతో నామినేషన్ల గడువు ముగుస్తుంది. 24న పోలింగ్ జరుగుతుంది. ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 4 గంటల వరకూ పోలింగ్ నిర్వహిస్తారు. సాయంత్రం 5 గంటలకు కౌంటింగ్ జరుగుతుంది.పంజాబ్ నుంచి రాజ్యసభకు ఉపఎన్నికకాగా, పంజాబ్‌లో ఖాళీగా ఉన్న ఒక రాజ్యసభ స్థానానికి ఉప ఎన్నికల తేదీని ఈసీ ప్రకటించింది. అక్టోబర్ 24న పోలింగ్, అనంతరం కౌంటింగ్ జరుగుతుంది. గత జూలైలో ఎంపీ సంజీవ్ అరోరా రాజీనామా చేయడంతో ఈ స్థానానికి ఖాళీ ఏర్పడింది. ఈ ఎన్నికకు సంబంధించి అక్టోబర్ 6న నోటిఫికేషన్, అక్టోబర్ 13వ తేదీతో నామినేషన్ల గడువు ముగింపు, అక్టోబర్ 14 నామినేషన్ల పరిశీలన, అక్టోబర్ 16తో నామినేషన్ల ఉపసంహరణకు తుది గడువు ముగుస్తుంది. అక్టోబర్ 24వ తేదీ ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 4 గంటల వరకూ పోలింగ్ జరుగుతుంది. 5 గంటలకు ఓట్లు లెక్కించి ఫలితాలు ప్రకటిస్తారు.



# పన్నుల తగ్గింపు..సంస్కరణ అవుతుందా

జిఎస్టీ తగ్గింపును సంస్కరణలుగా చెప్పుకుంటూ....ప్రచారం చేసుకోవడం సిగ్గుచేటు. ఇది ఎలా సంస్కరణ అవుతుందో ప్రధాని మోడీ, ఆయనను కీర్తిస్తున్న వారు చెప్పాలి. ప్రజలు కట్టే పన్నులతో అభివృద్ధి చేశామని చెబుతున్న వారు ఎంతగా వంచిస్తున్నారో అర్థం చేసుకోవాలి. ఎంపిలు, ఎమ్మెల్యేల జీతాలు తగ్గిస్తే సంస్కరణ అనుకోవాలి. వారికి పెన్షన్లు తొలగిస్తే అది కూడా ఓ సంస్కరణగా భావించవచ్చు. గవర్నర్ వ్యవస్థను తొలగిస్తే సంస్కరణ అనుకోవాలి. ఆరోవేలుగా ఉన్న శాసనస మండలులను రద్దు చేస్తే అదీ ఓ సంస్కరణ అనుకోవాలి. అలాగే ఎంపిటిసి, జడ్పీటిసిలను రద్దు చేసినా ఓ సంస్కరణగానే గుర్తించాలి. ఇకపోతే ఉచిత పథకాలను రద్దుచేస్తే సంస్కరణలు అనుకోవచ్చు. కానీ ఇవేవీ చేయకుండా 8ఏళ్ల క్రితం జిఎస్టీని తీసుకుని వస్తూ..ఒకే దేశం ఒకే పన్ను అంటూ గొప్పలు చెప్పుకుని ప్రజలను పన్నుల రూపంలో పీల్చి పిప్పి చేశారు. కానీ ఏనాడు తగ్గించమని అడిగినా ససేమిరా అన్నారు. హెల్త్ స్కీమ్‌లు, ఇన్సూరెన్స్‌ల పైన వేసిన జిఎస్టీని తగ్గించమని పార్లమెంట్ వేదికగా కోరితే నిర్ద్వందంగా తిరస్కరించిన ఘనత ఆర్థికమంత్రి నిర్మలా సీతారామన్‌ది. కనీసం ఆలోచిస్తామని కూడా చెప్పలేదు. స్వయంగా కేంద్రమంత్రి నితిన్ గడ్కరీ కోరినా నో చెప్పారు. అలాంటి వారు ఇవాళ ప్రజల్లో వ్యతిరేకత వస్తున్న తరుణంలో జిఎస్టీ స్లాబులను తగ్గించారు. ఇదికేవలం పెంచిన దాంటలో తగ్గింపు మాత్రమే. ఇది సంస్కరణ ఎలా అవుతుందో చెప్పాలి. మోడీని సమర్థిస్తూ..నిత్యం కీర్తిస్తున్న చంద్రబాబు సైతం గొప్ప ఆర్థిక సంస్కరణగా చెప్పుకోవడం, అసెంబ్లీలో తీర్మానం చేయడం విడ్డూరం కాక మరోటి కాదు. ఉమ్మడి ఎపిలో బియ్యం ధరలను పెంచిన చంద్రబాబు ఇప్పుడు ఎందుకు పెంచడం లేదో చెప్పాలి. ఏళ్ల తరబడి ప్రజలను పీల్చి పిప్పి చేసిన అనంతరం వస్తు సేవల పన్ను విధానంలో కేంద్ర ప్రభుత్వం అట్టహాసంగా తీసుకువచ్చిన మార్పుల తీరు చూస్తుంటే ఎంతగా రాజకీయ చతురత చూపాలనుకుంటున్నారో అర్థం చేసుకోవచ్చు. ఈ చర్యతో భారీ మొత్తంలో పన్నులు తగ్గాయని, సామాన్యులు పండగ చేసుకోవచ్చని పాలకులు చెబుతున్న ప్పటికీ వాటి ఫలితాలు సామాన్యులకు అందడంపై సందేహాలు నెలకొన్నాయి. అయినా ఇంతకాలం ఎందుకు పండగ చేసుకోనీయలేదన్న ప్రశ్నలకుకూడా సమాధానం రావాలి. ఈ నెల 22వ తేదీ నుండి నూతన జిఎస్‌టి విధానం అమలులోకి రాగా, ఒక రోజు ముందు దేశ ప్రజలనుద్దేశించి మాట్లాడిన ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ దసరా, దీపావళి పండగ సీజన్‌ను 'జిఎస్‌టి సేవింగ్స్ ఫెస్టివల్'గా అభివర్ణించడం మసిపూసి మారేడు కాయ చేయడం అంటారు. ఎన్‌డిఎ కూటమిలో భాగస్వామిగా ఉన్న రాష్ట్ర ప్రభుత్వం ప్రధానమంత్రి నరేంద్రమోడీని అభినందిస్తూ అసెంబ్లీ ఉభయ సభల్లోనూ తీర్మానాలు చేసింది. శాసనసభలో జిఎస్‌టి 2.0 వల్ల కలిగే ప్రయోజనాలపై ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సుదీర్ఘ ప్రసంగం చేశారు. అయితే, ప్రధాని నరేంద్రమోడీగానీ, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గానీ ఇన్ని సంవత్సరాల పాటు ప్రజలపై మోపిన భారాన్ని గురించి ఒక్క మాట కూడా మాట్లాడకపోవడం గమనార్హం. అలాగే ఒక కుటుంబానికి కలిగే ప్రయోజనం ఎంతో కూడా వారు చెప్పలేదు. నిజానికి, ఏ వస్తువుపై ఎంత ధర తగ్గుతుందన్న నిర్దిష్టమైన వివరాలను కూడా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు వెల్లడించడంలేదు. ఇప్పటికీ షాపుల వారు మాత్రం పాత ధరలనే అమ్ముతున్నారు. జిఎస్టీ మార్పులపై ప్రకటన చేయడం లేదు. టీవీ షోరూమ్‌లు, కార్ల షోరూమ్‌లలో మాత్రం కొంత హడావిడి కనిపిస్తోంది.




ఏకీకృత పన్ను విధానం పేరుతో కార్పొరేట్ల ప్రయోజనాల కోసం జిఎస్‌టిని 2017లో దేశంపై నరేంద్రమోడీ నేతృత్వంలోని బిజెపి ప్రభుత్వం రుద్దింది. దశాబ్దాలుగా అనుసరించిన ఉదారవాద ఆర్థిక విధానాల ఫలితంగా సామాన్యుడి కొనుగోలు శక్తి గణనీయంగా తగ్గింది. జిఎస్‌టిలో ఉన్న సంక్లిష్టత, అపరిమిత శ్లాబుల కారణంగా నిత్యావసర ధరలు భారీగా పెరిగి దేశ వ్యాప్తంగా గగ్గోలు చెరేగింది. ప్రతిపక్షాలు దీనిని గబ్బర్‌సింగ్ ట్యాక్స్‌గా అభివర్ణించా యి. మరోవైపు చిన్న, మధ్య తరగతి పరిశ్రమలు మూతపడి ఉద్యోగ, ఉపాధి అవకాశాలు భారీగా తగ్గాయి. అదే సమయంలో ట్రంప్ టారిఫ్‌ల ప్రభావమూ పడింది. దీంతో ప్రజల ప్రయోజనాలు ఎలా ఉన్నప్పటికీ కార్పొరేట్ల కోసమైనా దేశీయ మార్కెట్‌ను పెంచడం కోసం జిఎస్‌టిని తగ్గించక తప్పనిస్థితి ఏర్పడింది. వారికి లాభం చేకూర్చా లంటే జిఎస్టీ తగ్గించాలన్న పరిస్థితి ఎదురయ్యింది. దీనికితోడు చుట్టుపక్కల దేశాల్లో ప్రజల్లో అసహనం పెల్లుబికింది. ఇవన్నీ గమనించిన ఏలినవారు జిఎస్టీ తగ్గించడం తప్పదని గుర్తించారు. కార్పోరేట్లు కూడా ధరల తగ్గింపు గురించి ఇచ్చిన సూచనలు పాటించారని అర్థం అవుతోంది. అదే సమయంలో ధరలను నేరుగా తగ్గించే అవకాశాలను మాత్రం పరిశీలించడం లేదు. స్టీలు, సిమెంట్, ఔషధాల ధరలను తగ్గించడం లేదు. ప్రభుత్వ లెక్కల ప్రకారమే 55 లక్షల కోట్ల రూపాయలను గత ఏడు సంవత్సరాల్లో జిఎస్‌టి ద్వారా ప్రజల మూలుగలు పిండి మోడీ సర్కారు వసూలు చేసింది. దేశంలో కోట్లాది మందికి ఉపాధి కల్పించే చేనేత రంగానికి అవసరమయ్యే ముడి సరుకులను అదే శ్లాబులో ఉంచారు. కొన్ని రకాల ఔషధాలను జీరో శ్లాబులో ఉంచినట్లు– చెబుతున్నప్పటికి, వాటి తయారీకవసరమైన ముడి పదార్థాలపై పన్ను విధించారు. జిఎస్‌టి అమలులోకి వచ్చిన 24 గంటల తరువాత కూడా పాలతో పాటు– నిత్యావసర వస్తువుల ధరలు తగ్గలేదు. పాత స్టాక్‌కు తగ్గిం పు వర్తించదని అంటున్నారు. పలు సంస్థలు తమ ఉత్పత్తుల ధరల ను కొద్ది రోజుల కిందటే పెంచాయి. వీటిపై జిఎస్‌టిని తగ్గించినా, పెద్దగా ఫలితం కనిపించడంలేదు. సామాన్యుడికి ప్రయోజనం కలిగించాలన్న చిత్తశుద్ధి ప్రభుత్వానికి ఏమాత్రం ఉన్నా జిఎస్‌టి రేట్ల తగ్గింపు వివరాలను నిర్దిష్టంగా సరుకుల వారీగా ప్రకటించాలి. అలాగే కరోనా తరవాత ఇబ్బడిముబ్బడిగా పెంచిన ఔషధాల ధరలను తగ్గించాలి. రాజకీయనాయకులు జీతభ త్యాల ను వెంటనే తగ్గించాలి. రాజకీయ నాయకులకు పెన్షన్లు ఎత్తేయా లి. ఉద్యోగ, ఉపాధి అవకాశాల కల్పన వంటి చర్యలను యుద్ధ ప్రాతిపదికన చేపట్టాలి. అప్పుడే దేశీయ ఉత్పత్తులకు, ఎం ఎస్ఎ ంఇలకు ఊతం లభిస్తుంది. ఈవిషయాలపై స్పష్టత ఇస్తే.. అందు కు అడుగులు

---

# అన్నపూర్ణ అవతారంలో కనకదుర్గమ్మ

### ఆహారాన్ని అందించే దేవతగా శ్రీ అన్నపూర్ణదేవి అలంకారం

### వేకువజాము నుంచే ఇంద్రకీలాద్రికి పోటెత్తన భక్తజనం



**విజయవాడ, సెప్టెంబర్ 24:** విజయవాడ ఇంద్రకీలాద్రి పై దసరా శరన్నవరాత్రోత్సవాలు మూడో రోజు అట్టహాసంగా జరుగుతున్నాయి. బుధవారం అమ్మవారు అన్నపూర్ణ దేవిగా దర్శనమిచ్చారు. మంగళవారం గాయత్రీ దేవి రూపంలో దర్శనమిచ్చిన అమ్మ బుధవారం అన్నపూర్ణగా అభయం ఇచ్చారు. దేశవ్యాప్తంగా శరన్నవరాత్రులు ప్రారంభమైనాయి. దుర్గమ్మ తొలి రోజు శ్రీబాలా త్రిపుర సుందరి దేవి అవతారంలో.. రెండో రోజు వేదమాత శ్రీ గాయత్రీ దేవి అవతారంలో భక్తులకు దర్శనమిచ్చారు. ఇక ముచ్చటగా మూడోరోజు.. అంటే బుధవారం అమ్మలగన్నయమ్మ.. ముగ్గురమ్మల మూలపుటమ్మ.. దుర్గమ్మ శ్రీఅన్నపూర్ణదేవి అవతారంలో భక్తులకు దర్శనమిచ్చారు. సృష్టి, స్థితి, లయకు కారణభూతమైన దుర్గమ్మ.. సమస్త జీవకోటికి ప్రాణాధారమైన ఆహారాన్ని అందించే దేవతగా శ్రీ అన్నపూర్ణదేవిని భక్తులు కొలుస్తారు. అన్నం.. జీవుల మనుగడకు ఆధారం. అందుకే అన్నం పరబ్రహ్మ స్వరూపమని. ఉదకం నారాయణ స్వరూపమని పెద్దలు చెబుతారు. ఈ రూపంలో అమ్మవారిని పూజిస్తే బుద్ధి వికాసం, సమయస్ఫూర్తి, కుశలత, వాక్‌శుద్ధి సిద్ధిస్తాయని శాస్త్ర పండితులు ఉవాచ. అన్నపూర్ణదేవిని పూజిస్తే.. ఆకలిదప్పులు తదితర బాధలు ఉండవని చెబుతారు. అన్నపూర్ణాదేవి రూపం విశిష్టమైనది.. ఎందుకంటే.. ఎడమ చేతిలో బంగారు పాత్రతోపాటు– తన భర్త ఈశ్వరునికి భిక్ష అందించే రూపంలో అన్నపూర్ణను దర్శించుకుంటే ఆకలి బాధలు ఉండవని భక్తుల ప్రగాఢ విశ్వాసం. ఈ రూపంలో అమ్మవారిని ధ్యానిస్తే.. ధనధాన్యవృద్ధి, ఐశ్వర్య సిద్ధి కలుగుతాయి. అమ్మవారి చేతిలోని అక్షయ పాత్ర సకల శుభాలను కలిగిస్తుంది. లోకంలో జీవుల ఆకలి తీర్చడంకన్నా మించినది ఏదీ లేదని ఈ అలంకారం వెనుక ఉన్న అర్థం పరమార్థం.. అన్నపూర్ణ దేవిని తెలుపు, పసుపు పూలతో పూజించాలి. అన్నపూర్ణాదేవి స్తోత్రాలతోపాటు– ఆదిశంకరాచార్యులు రచించిన సౌందర్యలహరిని పారాయణం చేస్తే శుభ ఫలితాలు సంప్రాప్తిస్తాయని పెద్దలు చెబుతారు. అన్నపూర్ణ దేవిని తెలుపు, పసుపు పూలతో పూజించాలి. తెల్లవారుజామున 4 గంటలకే అమ్మ వారని దర్శించుకునేందుకు భక్తులు పోటెత్తారు. మంగళవారం ఒక్క రోజు అమ్మవారిని లక్ష మంది భక్తులు దర్శించుకున్నారని దేవాలయ ఉన్నతాధికారులు వెల్లడించారు. అలాగే ప్రసాదం, దర్శన టికెట్ల ద్వారా దేవస్థానానికి భారీగా ఆదాయం వచ్చిందని తెలిపారు. దసరా నవరాత్రులు నేపథ్యంలో అమ్మవారి దర్శనానికి తెలుగు రాష్ట్రాల నుంచే కాకుండా... దేశంలోని వివిధ ప్రాంతాల నుంచి భారీగా భక్తులు విజయవాడకు తరలి వస్తున్నారు. అమ్మవారి భక్తులకు ఎటువంటి ఇబ్బందులు ఎదురు కాకుండా ప్రభుత్వం చర్యలు చేపట్టింది. అందుకోసం ప్రత్యేక ఏర్పాట్లు– చేసింది. అదీకాక.. విజయవాడలో కృష్ణా నదికి వరద పోటెత్తింది. దీంతో నదీ ఘాట్ల వద్ద ప్రత్యేక చర్యలు చేపట్టింది. అందుకోసం విద్యుత్, నీటి పారుదల, దేవాదాయ శాఖలకు చెందిన ఉన్నతాధికారులతో రాష్ట్ర విపత్తు నిర్వహణ సంస్థ కమిషనర్ సమన్వయంతో పటిష్టమైన చర్యలు చేపట్టారు. తెల్లవారుజామున 4 గంటల నుంచి దర్శనాల కోసం రద్దీ కొనసాగింది. పోలీసులు ఎక్కడికక్కడ ట్రాఫిక్‌ను నియంత్రిస్తున్నారు. ఇక ప్రసాద విక్రయాలు, టిక్కెట్ల అమ్మకాలతో రెండో రోజు సాయంత్రం 5 గంటలకే ఆలయానికి రూ. 25.48 లక్షల ఆదాయం సమకూరినట్లుగా ఆలయ అధికారులు వెల్లడించారు. రూ. 300 టిక్కెట్లపై రూ. 8.99 లక్షలు, రూ. 100 టిక్కెట్లపై రూ. 3.16 లక్షలు, లడ్డూ ప్రసాద విక్రయాలపై రూ. 11.53 లక్షల ఆదాయం వచ్చినట్లు–గా ఈవో వీకే శీనానాయక్ వెల్లడించారు. ఇంకోవైపు నగరంలో విజయవాడ ఉత్సవ్ అంగరంగ వైభవంగా జరుగుతోంది. ఈ ఉత్సవ్‌కు భారత ఉప రాష్ట్రపతి సీపీ రాధాకృష్ణన్ ముఖ్య అతిథిగా హాజరుకానున్నారు. ఈ నేపథ్యంలో నగరంలో భారీగా పోలీసులు మోహరించారు.

---

# ఇరాన్‌లో ఆగని ఆర్తనాదాలు



ఇరవైరెండేళ్ల మహ్సా జినా అమిని మరణం తర్వాత ఇరాన్ అంతటా 2022లో మహిళలు, జీవితం, స్వేచ్ఛ నిరసనల కోసం వీధుల్లోకి వచ్చి మూడు సంవత్సరాలు అయింది. నిరసనలకు ప్రతిస్పందనగా, ఇరాన్ అధికారులు ప్రాణాంతకమైన అణచివేతను ప్రారంభించారు. దీని ఫలితంగా హత్య, హింస, అత్యాచారం వంటి తీవ్రమైన మానవ హక్కుల ఉల్లంఘనలు, మానవాళిపై నేరాలు జరిగాయి. కానీ జవాబుదారీతనం కోసం విస్తృత డిమాండ్లు ఉన్నప్పటికీ, క్రూరమైన హింసకు గురైన బాధితులు, వారి కుటుంబాలు న్యాయం కోసం వేచి ఉన్నాయి. నిరసనల తర్వాత కూడా అధికారుల తీవ్ర హక్కుల ఉల్లంఘనలు కొనసాగాయి. సెప్టెంబర్ 16, 2022న కస్టడీలో మహ్సా అమిని మరణానికి దారితీసిన వివక్ష, అవమానకరమైన తప్పనిసరి హిజాబ్ చట్టాలు, విధానాలను అధికారులు అమలు చేస్తూనే ఉన్నారు. 2022 మహిళ, జీవితం, స్వేచ్ఛ నిరసనల సమయంలో, ఆ తర్వాత అంతర్జాతీయ చట్టం ప్రకారం తీవ్రమైన మానవ హక్కుల ఉల్లంఘనలు, నేరాలపై ఇరాన్ అధికారులు ప్రభావవంతమైన, నిష్పాక్షికమైన, స్వతంత్ర దర్యాప్తులను నిర్వహించడంలో విఫలమయ్యారని హ్యూమన్ రైట్స్ వాచ్ తెలిపింది. ఇస్లామిక్ రిపబ్లిక్ ఆఫ్ ఇరాన్‌పై ఐక్యరాజ్యసమితి నిజనిర్ధారణ మిషన్ మార్చి 2024లో తన మొదటి నివేదికలో, నిరసనలపై ఇరాన్ అధికారులు చేసిన ఘోరమైన అణచివేత ఫలితంగా హత్య, హింస, అత్యాచారాలతో సహా తీవ్రమైన మానవ హక్కుల ఉల్లంఘనలు, మానవాళిపై నేరాలు జరిగాయని తేల్చింది. పైగా, జవాబుదారీతనంకోసం దేశీయ, అంతర్జాతీయ డిమాండ్లు విస్తృతంగా ఉన్నప్పటికీ, నిరసనలను అణచివేసేందుకు, నిరసనకారులను దూషించినందుకు, బాధితులు, వారి కుటుంబాల ఫిర్యాదులను తోసిపుచ్చినందుకు, చంపినా, ఉరితీసిన కుటుంబాలను హింసించినందుకు అధికారులు భద్రతా దళాలను ప్రశంసించడం విస్మయం కలిగిస్తోంది. 'ఇరాన్ అధికారుల చేతుల్లో క్రూరమైన హింసకు గురైన బాధితులు, వారి కుటుంబాలకు న్యాయం లభించే అవకాశాలు లేవు. ఎందుకంటే పరిష్కారం అందించాల్సిన వారు ఉల్లంఘనలు, నేరాలలో చిక్కుకున్నారు. బాధ్యత వహించే ఇతరులను జవాబుదారీతనం నుండి కాపాడుతున్నారు' అని హ్యూమన్ రైట్స్ వాచ్‌లో సీనియర్ ఇరాన్ పరిశోధకుడు బహర్ సబా ఆందోళన వ్యక్తం చేశారు. 'ఇటువంటి కేసులను విచారించగల దేశాలు అలా చేయడానికి ప్రతి అవకాశాన్ని వెతకాలి' అని సూచించారు. స్త్రీ, జీవితం, స్వేచ్ఛ నిరసనలకు సంబంధించి ఇరాన్ అధికారుల మానవ హక్కుల తీవ్ర ఉల్లంఘనలు వీధి నిరసనల తర్వాత కూడా చాలా కాలం పాటు కొనసాగాయి. 2025 మార్చి లో తన రెండవ నివేదికలో, ఐరాస నిజనిర్ధారణ మిషన్, న్యాయం కోరుతూ మహిళలు, బాలికలు, మైనారిటీ సభ్యులు, బాధితులు, వారి కుటుంబాలపై అధికారులు హింసకు పాల్పడుతూనే ఉన్నారని కనుగొంది. అధికారులు ఇటీవల కనీసం ఇద్దరు పురుషులను ఉరితీశారు, నిరసనలకు

---

# సమితి వేదికపైనా ట్రంప్ అదే పాట

తనను తాను పొగుడుకుంటే తన్నుకున్నట్లే ఉంటుందన్నది సామెత. అగ్రరాజ్యాధినేత డొనాల్డ్ ట్రంప్ విషయంలో ఈ సామెత నూటికి నూరుపాళ్లూ వర్తిస్తుంది. తాను రెండోసారి పదవి చేపట్టాక ఎన్నో యుద్ధాలను ఆపానని, కాబట్టి తనకు నోబెల్ బహుమతి ఇవ్వాలని వితండవాదం చేస్తున్న ఈ పెద్దమనిషి, చివరకు ఐక్యరాజ్యసమితి సర్వప్రతినిధి సభలోనూ అదే పాట పాడారు. గత ఏడు నెలల్లో ఏడు యుద్ధాలను ఆపానంటూ చిట్టా విప్పిన ట్రంప్ మహాశయుడు పాకిస్తాన్–భారత్ ఘర్షణను కూడా మరొకసారి తన ఖాతాలోకే వేసుకున్నారు. ఆయన ఏకరువు పెట్టిన జాబితాలో ఇజ్రాయెల్– ఇరాన్, రువాండా –కాంగో, థాయ్‌లాండ్– కంబోడియా, ఆర్మేనియా –అజర్ బైజాన్, ఈజిప్ట్– ఇథియోపియా, సెర్బియా– కోసావో ఘర్షణలు ఉన్నాయి. పైపెచ్చు, తాను ఇంతగా కష్టపడుతుంటే, ఐక్యరాజ్యసమితి చేసిందేమీ లేదంటూ నిందలు మోపారు. యుద్ధాలను విరమింపజేసేందుకు జరిగిన చర్చల ప్రక్రియలో సమితినుంచి ఏమాత్రం సాయం అందకపోగా, తనను అభినందిస్తూ సమితి నుంచి ఒక్క ఫోన్ కాల్ కూడా రాలేదని ఆయన దుయ్యబట్టారు. సమితినుంచి తమకు అందినవి కేవలం శూన్యహస్తాలు.. శు ష్కప్రియాలూ మాత్రమేనంటూ నిరసించారు. అంతటితో ఆగారా అంటే, తాను రెండోసారి పదవి చేపట్టాక అమెరికాలో మార్పు వచ్చిందని, ఇది తమ దేశానికి స్వర్ణయుగమని భుజాలు చరుచుకున్నారు. చిల్లర యుద్ధాల గురించి మాట్లాడిన ట్రంప్, ఇప్పటికే వేలాదిమందిని పొట్టనబెట్టుకున్న ఇజ్రాయెల్– హమాస్ యుద్ధం విషయం వచ్చేసరికి మాత్రం పాత పాటే పాడారు. పాలస్తీనాను స్వతంత్ర దేశంగా గుర్తించేందుకు ముందుకొచ్చిన దేశాలపై ఆయన సమితి వేదికగా విరుచుకుపడ్డారు. పాలస్తీనాను స్వతంత్ర దేశంగా గుర్తించడం ద్వారా ఆయా దేశాలు పరోక్షంగా హమాస్ ఉగ్రవాదులకు సహకరిస్తున్నాయంటూ దుయ్యబట్టారు. దీంతో ఇజ్రాయెల్ పట్ల ఆయన వైఖరిలో కొద్దిగానైనా మార్పు వస్తుందని ఆశించినవారికి నిరాశే మిగిలింది. రష్యా– ఉక్రెయిన్ యుద్ధాన్ని ఆపలేని తన అశక్తతను కప్పిపుచ్చుకుంటూ, యుద్ధానికి కారకులంటూ భారత్, చైనాలపై నింద మోపడం మరో విడ్డూరం. ఉగ్రవాదులను, అమాయక జనాన్నీ ఒకే గాటన కట్టి గాజాలో నరమేధం సాగిస్తున్న ఇజ్రాయెల్ ఆట కట్టించేందుకు ఇటీవలి కాలంలో పలు దేశాలు ముందుకు రావడం అమెరికా అధ్యక్షుడికి సుతరామూ నచ్చడం లేదన్న విషయం ఆయన ప్రసంగాన్ని గమనిస్తే విశదమవుతుంది. పాలస్తీనాను స్వతంత్ర దేశంగా గుర్తిస్తున్నట్లు మొన్న బ్రిటన్, కెనడా, ఆస్ట్రేలియా ప్రకటించగా, తాజాగా ఆరు దేశాలు.. ఫ్రాన్స్, ఆండొర్రా, బెల్జియం, లక్సెంబర్గ్, మాల్టా, మొనాకో పాలస్తీనాకు అనుకూలంగా చేతులు కలిపాయి. ఐక్యరాజ్యసమితి వార్షిక సర్వప్రతినిధుల సమావేశానికి ఒక రోజు ముందు ఆయా దేశాలు తీసుకున్న ఈ నిర్ణయం ఎంతో కీలకమైనది. అంతకుమించి, హమాస్ ఉగ్రవాదుల ఏరివేతే లక్ష్యమని చెప్పుకుంటూ మారణహోమం సాగిస్తున్న ఇజ్రాయెల్‌ను, దాని ఆగడాలకు వంతపాడుతున్న అమెరికాను ఒంటరిని చేసేందుకు ప్రపంచ దేశాలు తీసుకున్న పరోక్ష నిర్ణయంగా ఈ పరిణామాన్ని భావించవచ్చు. ఒకప్పుడు తన అధీనంలోనే ఉన్న పాలస్తీనా పట్ల బ్రిటన్ వైఖరిలో మార్పు రావడం కూడా అగ్రరాజ్యానికి కంటగింపుగా మారింది. ఉగ్రవాదులను మాత్రమే లక్ష్యంగా చేసుకుంటానంటూ ప్రతిన చేసిన నెతన్యాహూ, ఆ మాట మరచి, అమాయక జనాన్ని ఊచకోత కోస్తూ గాజాలో నెత్తుటేర్లు పారిస్తున్నారు. ఇజ్రాయెల్



సాగిస్తున్న నరమేధానికి గాజాలో ఇప్పటివరకూ బలైనవారి సంఖ్య అక్షరాలా 63 వేలకు పైమాటే. అమెరికా అండదండలు ఉండటంతో ఇప్పటివరకూ ఇజ్రాయెల్ ఆగడాలను ఓపికగా సహించిన మిత్రదేశాలు ఇప్పుడు ఒక్కటై ముందుకొస్తున్నాయి. ఇజ్రాయెల్ కోరలు పెరకివేయాలంటే ముందుగా అగ్రరాజ్యం వైఖరిలో మార్పు తీసుకురావడం అవసరం. అమెరికానుంచి అందుతున్న ఆర్థిక, ఆయుధ సహాయాలే ఇజ్రాయెల్ కు కొండంత అండ. అమెరికాపై ఒత్తిడి పెంచడం ద్వారా ఇజ్రాయెల్ ఆటకట్టించేందుకు ప్రపంచదేశాలు కార్యాచరణను ముమ్మరం చేయాలి. వాణిజ్య సుంకాల విషయంలో దేశదేశాలన్నీ ఒక్కటవుతున్న మాదిరిగానే గాజాలో ఇజ్రాయెల్ నరమేధాన్ని అడ్డుకోవడానికి కూడా ప్రపంచదేశాలన్నీ ఏకం కావాలసిన తరుణమిది. మిత్రదేశమైన ఇజ్రాయెల్ తో అంటకాగుతూ అగ్రరాజ్యం తప్పుమీద తప్పు చేస్తూనే ఉంది. మొన్నటికి మొన్న గాజాలో కాల్పుల విరమణ ప్రకటించాలని, బందీలను తక్షణమే విడుదల చేయాలంటూ ఐక్యరాజ్యసమితి భద్రతామండలిలో ప్రవేశపెట్టిన తీర్మానానికి అనుకూలంగా 14 దేశాలు ఓటు వేసినా, అమెరికా మాత్రం వీటో

గురువారం,
సెప్టెంబర్ 25, 2025

హైదరాబాద్ పీపుల్స్ న్యూస్ దినపత్రిక



## మంద మరియమ్మ కి నివాళులు అర్పించిన మంద కృష్ణ మాదిగ



**మదనపల్లి** :పద్మశ్రీ మంద కృష్ణ మాదిగ పెద్దమ్మ మరియు ఎం ఆర్ పి ఎస్ డ్రైవర్ బాబు మాదిగ అమ్మమ్మ కీ శే మంద మరియమ్మ నిన్న మరణించడం జరిగింది. ఈ సందర్భంగా హన్మకొండ జిల్లా శాయంపేటలోని వారి స్వగృహంలో మంద మరియమ్మ భౌతిక దేహానికి మంద కృష్ణ మాదిగ పూలమాల వేసి నివాళు లర్పించారు. డ్రైవర్ బాబు తో పాటు వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి (ఎం ఆర్ పి ఎస్ )ఆదూరి రవి ఎం ఆర్ పి ఎస్. ఎం ఎస్ పిఉమ్మడి ఖమ్మం జిల్లా సోషల్ మీడియా కన్వీనర్ ఎం 7న్యూస్

## రేషన్ కార్డుదారులకు స్మార్ట్ కార్డులు ఎంతో ఉపయోగకరం ఎంపీపీ ఆదినారాయణ యాదవ్





**ముదిగుబ్బ:**రేషన్ కార్డుదారు లకు ఎన్డీఏ ఎన్డీఏ కూటమి ప్రభుత్వం ప్రవేశ పెట్టిన స్మార్ట్ రేషన్ కార్డులు ఎంతో ఉపయో గకరమని యాదవ్ స్పష్టం చేశారు. బుధవారం ముదిగుబ్బ మండలంలోని బండ్లపల్లి కొట్టాలలో రేషన్ కార్డుదారులకు స్మార్ట్ రేషన్ కార్డులు ఎంతో ఉపయోగకరమని ముదిగుబ్బ ఎంపీపీ ఆదినారాయణ యాదవ్ సూచించారు. బుధ వారం ముదుగుబ్బ మండలంలోని బండపల్లి కొట్టాలలో ఆయన చేతుల మీదుగా లబ్ధిదారులకు కొత్తగా ప్రవేశపెట్టిన స్మార్ట్ రేషన్ కార్డులను అందజేశారు. ఈ సందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ కార్డు దారులకు నిత్యావసర వస్తువులు పొందడానికి సులభతరం అయ్యేలా ఈ స్మార్ట్ కార్డులను రూపొందించడం జరిగిందన్నారు. స్మార్ట్ రేషన్ కార్డులను సులభతంగా భద్రపరుచుకోవచ్చని, సక్రమంగా రేషన్ సరుకులు పొందవచ్చన్నారు. రేషన్ దారుల సౌలభ్యం కోసం కూటమి ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఈ స్మార్ట్ కార్డులు లబ్ధిదారులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు ఈ కార్యక్రమం లోఎన్ డి ఏ కూటమి నాయకులు మరియు కార్యాకర్తలు పాల్గొన్నారు.

## ఆంధ్రప్రదేశ్ ఇరిగేషన్ డెవలప్మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ ప్రమాణ స్వీకారంలో పాల్గొన్న ఎమ్మెల్యే అమిలినేని



**అనంతపురం** :ఆంధ్రప్రదేశ్ ఇరిగేషన్ డెవలప్మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ గా ప్రమాణస్వీకారం చేసిన బాల లోకేష్ కు అభినందనలు తెలిపారు ఎమ్మెల్యే అమిలినేనిసురేంద్ర బాబు కళ్యాణదుర్గం నియోజకవర్గం నుంచి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఇరిగేషన్ డెవలప్మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ గా నియమితులైన బాలా లోకేష్ యాదవ్ ప్రమాణస్వీకారం కార్యక్రమానికి ఎమ్మెల్యే అమిలినేని సురేంద్ర బాబు పాల్గొని అభినందనలు తెలియజేసారు. తనకు ఇంతటి గొప్ప అవకాశం కల్పించి రాష్ట్ర డైరెక్టర్ గా నియమింపజేసిన ఎమ్మెల్యే అమిలినేని సురేంద్ర బాబు కి ఎల్లప్పుడూ ఋణపడి ఉంటానని శాలువాతో ఘనంగా సన్మానించారు

## సెక్యూరిటీ గార్డ్ నాగేశ్వరావు మృతికి నివాళులర్పించిన ఏఐటీయూసీ నాయకులు



**మదనపల్లి** :మదనపల్లి ప్రభుత్వ ఆసుపత్రిలో సేవలు అందించిన సెక్యూరిటీ గార్డు నాగేశ్వరరావు మృతికి ఏఐటియూసి ఆధ్వర్యంలో ఏఐటి యూసి నాయకులు సెక్యూరిటీ గార్డులు బుధవారం నివాళులు అర్పించారు జోహార్ నాగేశ్వరరావు

## నూతన కలెక్టర్ ని డిఆర్ఓ ను మర్యాదపూర్వకంగా కలిసిన ఈడిగా సంఘం నాయకులు






**అనంతపురం** :అనంతపురం జిల్లా నూతన కలెక్టర్ ఓ. ఆనంద్ ని మరియు డిఆర్ఓ మలోల ని ఈడిగసంఘంనాయకులుమర్యాదపూర్వకంగా కలిసారు. ఈ కార్యక్రమంలో మేకల వేణుగోపాల్, మేకల శీన, శ్రీరాములు, లాలెప్ప, గోపాల్, రామాంజనేయులు, లక్ష్మీనారాయణ, వెంకటేష్, కృష్ణమూర్తి, నక్కల గోపాల్, జగదీష్, నక్కల రాము, రాజేంద్ర బాబు, సొల్లెం వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు

## అల్లూరి జిల్లాలో 17 అంగన్వాడీ పోస్టులు భర్తీ : కలెక్టర్



**అల్లూరి జిల్లా** జిల్లాలో పీఎం జన్మన్ కింద మంజూరైన 17 అంగన్వాడీ పోస్టులు భర్తీకి చర్యలు తీసుకుంటున్నట్లు కలెక్టర్ దినేష్ కుమార్ తెలిపారు. పాడేరు డివిజన్ పరిధిలో అరుకు, పాడేరు అసెంబ్లీ నియోజకవర్గాల పరిధిలో 14, రంపచోడవరం చొప్పున, అంగన్వాడీ పోస్టులు ఖాళీగా ఉన్నాయన్నారు. మహిళా అభ్యర్థులు అక్టోబర్ 8,వ తేదీలోగా దరఖాస్తు చేసుకోవాలన్నారు. వివరాలకు ఆయా స్థానిక ఐసిడిఎస్ కార్యాలయాల్లో సంప్రదించాలన్నారుద

## అల్లూరు జిల్లాలో రాగల ఐదు రోజుల్లో మోస్తారు వర్షాలు



**అల్లూరి జిల్లా :** అల్లూరి జిల్లాలో రాగల ఐదు రోజుల్లో మోస్తారు వర్షాలు కురుస్తాయని చింతపల్లి ప్రాంతీయ వ్యవసాయ పరిశోధన స్థానం, ఎ డిఆర్ డాక్టర్ ఆళ్ల అప్పలస్వామి తెలిపారు. ఈనెల 28,వరకు చింతపల్లి,పాడారు. అరకు,రంపచోడవరం డివిజన్ల పరిధిలో కనిష్టంగా, 13. 7 మిల్లీమీటర్ల నుంచి గరిష్టంగా 40 మీటర్లు వర్షపాతం నమోదు అవుతుందన్నారు. గాలిలో తేమ 82 నుంచి 92 శాతం ఉంటుందన్నారు.

# ఆరోగ్య కేంద్రం ల్యాబ్ రికార్డులు తనిఖీ

### మలేరియా సబ్ యూనిట్ అధికారి చిగురుపాటి శ్రీనివాసులు





**యాడికి** :మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం మెడికల్ డాక్టర్ పరమేష్ డాక్టర్ సాయి సుమంత్ రెడ్డి ఆధ్వర్యంలో తాడిపత్రి మలేరియా సబ్ యూనిట్ ఆఫీసర్ శ్రీనివాసులు బుధవారం ఆరోగ్య కేంద్రంలోని ల్యాబ్ ను తనిఖీ చేసి చేశారు. ఈ సందర్భంగా శ్రీనివాసులు మాట్లాడుతూ ల్యాబ్ రికార్డులు తనిఖీ చేసి ఏం ఎఫ్ టు ఎమ్ ఎఫ్ సెవెన్ ఎం ఎఫ్ 8 రికార్డులను చూసి ఏఎన్ఎంలు గ్రామాలను తీసిన రక్తపుతలను తప్పక పరీక్షించాలని అన్నారు. అదేవిధంగా జ్వరము అని వచ్చిన ప్రతి ఒక్కరికి డెంగ్యూ మలేరియా టైఫాయిడ్ చికెన్ గునియా మొదలగు రక్త పరీక్ష నిర్వహించాలన్నారు. అనంతరం ల్యాబ్ టెక్నీషియన్ శిరీష కు తగు సూచనలు సలహాలు వచ్చారు . ప్రజలకు జ్వరం వచ్చిన ప్రతి ఒక్కరికి రక్త పూతలు తీయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఏఎన్ఎం విజయ్ కుమారి ల్యాబ్ టెక్నీషియన్ శిరీష ఆశా కార్యకర్తలు సులోచన సునీత ముస్కినా పాల్గొన్నారు

# అడిషనల్ వర్కర్స్‌కు ఉద్యోగ భద్రత కల్పించండి





**అనంతపురం** :ఈ పి ఎఫ్. ఈ ఎస్ ఐ కల్పించాలికనీస వేతనం ప్రకారం జీతం ఇవ్వాలిఔట్సోర్సింగ్‌లో సర్వీసులో చనిపోయినవారికుటుంబాలకుఉద్యోగాలుకల్పించాలని అనంతపురం మున్సిపాలిటీలో పనిచేస్తున్న అడిషనల్ పారిశుద్ధ కార్మికులు ఉద్యోగ భద్రత లేకపోవడం, ఈ పి ఎఫ్. ఈ ఎస్ ఐ వంటి సౌకర్యాలు లభించకపోవడం, కనీస వేతనం ఇవ్వకపోవడం వంటి సమస్యలతో బాధపడుతున్నారు. సర్వీసులో ఉన్నట్లుగా చనిపోయిన అడిషనల్ వర్కర్స్ కుటుంబాలు ఆర్థిక ఇబ్బందుల్లో పడిపోతున్నాయి. ఈ సమస్యలను పరిష్కరించేందుకు మరియు ఔట్సోర్సింగ్‌లో సర్వీసులో చనిపోయిన కుటుంబాలకు ఉద్యోగాలు సమయానికి కల్పించడానికి ఎస్సీ మున్సిపల్ వర్కర్స్ అసోసియేషన్ అధ్యక్షులు అజయ్ బాబు ఆధ్వర్యంలో కొత్తగా నియమిత కలెక్టర్ ఆనంద్ కు వినతిపత్రం సమర్పించారు. ఈ కార్యక్రమంలో గౌరవాధ్యక్షులు డాక్టర్ సి. తిరుపాల్, ఉపాధ్యక్షులు కేఆర్. సురేష్ బాబు, మన్నల ఓబులేసు, వెంకట నర్సయ్య, కె హర్షవర్ధన్ తదితరులు పాల్గొన్నారు. అసోసియేషన్ విజ్ఞప్తి చేసింది అడిషనల్ పారిశుద్ధ కార్మికులకు పూర్తి ఉద్యోగ భద్రత, కనీస వేతనం, ఇ పి ఎఫ్ ఈఎస్ఐలభ్యత, మరియు చనిపోయిన వారి కుటుంబాలకు తగిన ఉద్యోగాలు వీలైనంత త్వరగా కల్పించాలి, తద్వారా వారి కుటుంబాలు సురక్షితంగా ఉండగలుగుతాయి.

# జీఎస్టీ సంస్కరణలు...పేద-మధ్య తరగతి ప్రజల అభ్యదయానికి శ్రీరామ రక్షా

### ప్రజారోగ్య రంగంలో 18% నుంచి 0% శాతానికి జీఎస్టీ సంస్కరణలు
### అంగరంగ వైభవంగా మోదీ, నిర్మలా సీతారామన్, చంద్రబాబు నాయుడు గార్లకు ధన్యవాదాలు తెలుపుతూ భారీ ర్యాలీ



**రేణిగుంట** :–కోలా ఆనంద్, సామంచి శ్రీనివాస్, బీజేపీ నేతలు శ్రీకాళహస్తి అసెంబ్లీ నియోజకవర్గ పరిధిలో వాడవాడలా ప్రధాని నరేంద్ర మోదీ గారికీ, ఆర్థిక మంత్రి శ్రీమతి నిర్మలా సీతారామన్, నారా చంద్రబాబు నాయుడు గార్లకు ధన్యవాదాలు తెలుపుతూ భారీ ఎత్తున ర్యాలీలు అంగరంగ వైభవంగా నిర్వహించారు. మోదీ, నిర్మలా సీతా రామన్, చంద్రబాబు నాయుడు గార్లకు – ధన్యవాదాలు, ధన్య వాదాలు అనియు, జీఎస్టీ తగ్గింపు పేదలకు – వరం అనియు, విదేశీవస్తువులు వద్దువద్దు – స్వదేశీవస్తువులు ముద్దుముద్దే అనే నినాదాలుతో ఎన్డీయే కూటమి బీజేపీ, టీడీపీ, జనసేన నాయకులు, కార్యకర్తలు, అభిమానులతో మారుమ్రోగింది. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు సామంచి శ్రీనివాస్, రాష్ట్ర ఉపాధ్యక్షులు కోలా ఆనంద్ మాట్లాడుతూ కేంద్ర బీజేపీ నరేంద్ర మోదీ ప్రభుత్వం గతంలో నాలుగు స్లాబ్లుగా ఉన్న 5% 12% 18% 28% వాటిని రెండు స్లాబ్లుగా అంటే పేదల నిత్యవసర సరుకులుపై 0%, 5% 18%గా మరియు పాపం వస్తువులైనా ప్రజలకు హాని కలిగించే పొవ్వకు ఉత్పత్తులపై 40% జీఎస్టీగా సంస్కరణలు ప్రవేశ పెట్టిన నరేంద్ర మోదీ, నిర్మలా సీతారామన్, చంద్రబాబు నాయుడు, పవన్ కళ్యాణ్ గార్లకు ధన్యవాదాలు తెలుపుతూ కోలా ఆనంద్, సామంచి శ్రీనివాస్ మార్కెట్ వర్తకులు మరియు వినియోగదారులుతో ధన్యవాద తీర్మానాలు చేయడం జరిగినది. తదుపరి "తల్లి పేరుతో ఒక చెట్టు" ముఖ్యఅతిథి సామంచి శ్రీనివాస్, కోలా ఆనంద్ చేతుల మీదుగా మొక్కలు నాటడం జరిగినది. ఈ కార్యక్రమంలో బీజేపీ నేతలు జిల్లా అధ్యక్షులు సామంచి శ్రీనివాస్, రాష్ట్ర ఉపాధ్యక్షులు కోలా ఆనంద్,జిల్లా ప్రధాన కార్యదర్శి బీడీ బాలాజీ, జిల్లా ఉపాధ్యక్షులు మేళాగారం సుబ్రమణ్యం రెడ్డి, మండల అధ్యక్షులు పూజారి ప్రేమ్ కుమార్ రెడ్డి, టీడీపీ నేతలు మహబూబ్ భాషా, పుష్పనాథ్, కొరియర్ రవి, నెల్లూరు సుబ్రమణ్యం, అడపాల శ్రీనివాసులు, నవాబ్, బీజేపీ నాయకులు జాన్ మధుకర్, శ్యాంచంద్ గెహ్లాట్, అన్నపూర్ణమ్మ, రాజా రాయల్, భీమవరం నరేష్, అమ్మపాలెం రమణారెడ్డి, బాల గురవయ్య, హరీష్, ఆనంద్, వెంకటరమణ రెడ్డి, జనం కోసం వేణు, మునిరాజ, పురుషోత్తం, మోహన్, కిశోర్, మణి, అశోక్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# మేయర్ వసీం.ఎమ్మెల్యే దగ్గుపాటికి బహిరంగ క్షమాపణ చెప్పులేదంటే నీ ఛాంబర్ ని ముట్టడిస్తాం.అర్బన్ టీడీపీ మైనార్టీ నాయకుల హెచ్చరిక



**అనంతపురం** :అనంతపురం అర్బన్ఎమ్మెల్యేకి అభివృద్ధి పనులు ప్రారంభించే హక్కు లేదాని కమిషనర్ మీ ఇంట్లో పనిమనిషి అనుకున్నారా. నీ అంకుల్, నువ్వు నగారానికి ఏం చేశారో అందరికీ తెలుసని అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ పై తీవ్ర విమర్శలు చేసిన మేయర్ వసీం బహిరంగ క్షమాపణ చెప్పాలని. తెలుగుదేశం పార్టీ అర్బన్ టీడీపీ మైనార్టీ నాయకులు డిమాండ్ చేశారు. అర్బన్ టీడీపీ కార్యాలయంలో కార్పొరేటర్ జనబలం బాబా, టిడిపి మైనార్టీ సెల్ రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రెటరీ సైపుద్దీన్, కార్పొరేటర్ జనబలం బాబా మాట్లాడుతూ మేయర్ చేసిన వ్యాఖ్యల మీద తీవ్ర స్థాయిలో ఆగ్రహం వ్యక్తం చేశారు. సైపుద్దీన్ మాట్లాడుతూ మేయర్ తో పాటు కార్పొరేటర్లు అవగాహన లేకుండా మాట్లాడుతున్నారన్నారు. అసలు వసీం ఎప్పుడు రాజకీయాల్లో వచ్చాడు.. ఆయన కు చరిత్ర గురించి ఏం తెలుసునన్నారు. తన అంకుల్ వెంకట్రామిరెడ్డి సహకారంతో దొడ్డిదారిన మేయర్ అయ్యారన్నారు. 40ఇయర్స్ ఇండస్ట్రీ అని చెప్పుకునే అనంత వెంకట్రామిరెడ్డిని 40రోజుల్లోనే కుప్పకూలేలా ఎమ్మెల్యే దగ్గుపాటి 23వేల ఓట్ల మెజార్టీతో గెలిచారన్నారు. కేంద్ర నిధులతో వచ్చిన పనులకు ఎమ్మెల్యే శంకుస్థాపన చేయకూడదని ఎక్కడ రాసిందని నిలదీశారు. అది మీ ఇంట్లో సొమ్ము కాదన్నారు. పైగా కమిషనర్ కూటమికి అనుకూలంగా పని చేస్తున్నరాంటూ బెదిరిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. కమిషనర్ ని బెదిరించడానికి ఆయన మీ ఇంట్లో పని మనిషి కాదంటూ చురకలంటించారు. వెయ్యి కోట్ల అభివృద్ధి చేశామని చెప్పుకుంటున్నారని. కేంద్రం నుంచి నిధులు తెచ్చామని పచ్చి అబద్ధాలు చెబుతున్నారన్నారు. వాస్తవంగా ఆ నిధులు గతంలో తెలుగుదేశం పార్టీ అధికారంలో ఉన్నప్పుడు తీసుకొచ్చినవి అన్నారు. గత వెంకట్రామిరెడ్డి గురించి చిన్నపిల్లాడిని అడిగినా ఆయన 9నెంబర్ల లీడర్ అని చెబుతా రన్నారు. మైనార్టీలకు ద్రోహం చేసింది వెంకట్రా మిరెడ్డేనంటూ విమర్శలు చేశారు. మేయర్ తన వ్యాఖ్యలను ఉపసహరించుకుని బహిరంగ క్షమాపణ చెప్పాలని లేదంటే ఆయన ఛాంబర్ని ముట్టిస్తామన్నారు. మేయర్ వసీం పిచ్చెక్కి మాట్లాడుతున్నాడని.. ఆయన ఏం అభివృద్ధి చేశాడో వైసీపీ కార్పొరేటర్లే చెబుతారన్నారు. ఎన్నో సార్లు కౌన్సిల్ సమావేశాల్లో కార్పొరేటర్లు మీకు వ్యతిరేకంగా కింద కూర్చొని నిరసన తెలపలేదా అని ప్రశ్నించారు. అభివృద్ధితో పాటు పాలనపై అవగాహన లేకుండా మేయర్ గా కొనసాగుతున్నారన్నారు. ఎమ్మెల్యే దగ్గుపాటి చేస్తున్న అభివృద్ధి చూసి ఓర్వలేక.. కుల్లు, కుతంత్రాలతో ఇలాంటి విమర్శలు చేస్తున్నారన్నారు. ప్రతి నిత్యం ఆయనపై ఏదో విధంగా బురదచల్లాలని చూస్తున్నారని ఆరోపించారుమా కూటమి ప్రభుత్వంలో ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రజల సంక్షేమం, అభివృద్ధి వైపు మాత్రమే చూస్తున్నారని స్పష్టం చేశారు.

# 85నిట్టూరు గ్రామం లో చైల్డ్ ఫండ్ఇండియా లింక్ వర్కర్ స్కీం ఆధ్వర్యంలో హెచ్ఐవి ఎయిడ్స్ టిబి డ్రగ్స్ అవగాహన కార్యక్రమం





**అనంతపురం :** ఎల్లనూరు మండలం 25 మిట్టూరు గ్రామంలో చైల్డ్ ఫండ్ ఇండియా లింక్ వర్కర్ స్కీం ఐఈసి క్యాంపింగ్ ప్రోగ్రాం నిర్వహించడం జరిగింది చైల్డ్ ఫండ్ ఇండియా లింక్.వర్కర్ .లక్ష్మీనారాయణమ్మ మాట్లాడుతూ హెచ్ఐవి ఎయిడ్స్ టిబి డ్రగ్స్ సుఖ వ్యాధులపై అవగాహన కల్పిస్తూ హెచ్ఐవి ఎలా వస్తుంది ఎలా రాదు ఒకవేళ వచ్చినప్పుడు ఎక్కడ మందులు దొరుకుతాయి అనే విషయాలపై అలాగే హెచ్ఐవి ఎయిడ్స్ తో జీవిస్తున్న వారిపట్ల చిన్నచూపు వివక్షత చూడకుండా వారిని సమాజంలో కలిసి జీవించేలా చూడాలని తెలియజేయడం జరిగింది అలాగే ఏపీ శాక్స్ యాప్ యాక్ట్ 2017 టోల్ ఫ్రీ నెంబర్1097 గురించి అవగాహన కల్పించడం జరిగింది అలాగే ఏఎన్ఎం వాసైరు రాణిఎం ఎల్ హెచ్ పి లక్ష్మీరాజ్యంమ మేడం మాట్లాడుతూ వ్యక్తిగత పరిశుభ్రత ఇంటి పరిసరాలు ప్రతి ఒక్కరు పాటించాలని తెలియజేయడం జరిగింది ఈ కార్యక్రమంలో లింక్ వర్కర్ లక్ష్మీనారాయణమ్మ ఏఎన్ఎం వాసైరురాణి ఎం ఎల్ హెచ్ పి లక్ష్మి రాజ్యం ఆశ వర్కర్ సునీత మరియు 85 నిట్టూర్ గ్రామస్తులు పాల్గొనడం జరిగింది

## అల్లూరి జిల్లా నుంచి అమరావతికి 600 మంది



**అల్లూరి జిల్లా :** అల్లూరి జిల్లా నుంచి టీచర్ ఉద్యోగాలు సాధించిన 600 మంది అమరావతికి బుధవారం బయలుదేరారని,డీఈవో బ్రహ్మాజీ రావు తెలిపారు. విశాఖపట్నంలో ఏర్పాటు చేసిన 10 ప్రత్యేక బస్సుల ద్వారా తరలి వెళు న్నారన్నారు. గురువారం అమరావతిలో విద్యాశాఖ మంత్రి లోకేష్ చేతుల మీదుగా వీరికి నియామిక పత్రాలు అందుకుంటారని తెలిపారు.

## గాయత్రీ దేవి అలంకరణలో పెద్దమ్మ తల్లి





**యాడికి :**యాడికి పెద్దమ్మతల్లికి శరన్నవరాత్రులలో భాగంగా మూడవరోజు శ్రీ గాయత్రీ దేవి అలంకరణ చేయడం జరిగింది. ఆశ్వీజ శుద్ధ చవితి సందర్భంగా వేద పండితులచే హెూమాధి కార్యక్రమాలు నిర్వహించారు ప్రత్యేక పూలు పండ్లతో దేదీప్యమానంగా ఆలయ ప్రాంగణాన్ని అరటిపట్టలచే మామిడి ఆకులతో టెంకాయ పట్టలతో పచ్చదనం ఉట్టి పడేలా అలంకరించారు పెద్ద ఎత్తున వచ్చిన భక్తాదులకు తీర్థ ప్రసాదాలు పంపిణీ చేశారు జై పెద్దమ్మతల్లి జై జై పెద్దమ్మతల్లి అనే నినాదాలతో ఆలయ ప్రాంగణం అంతా మారు మోగింది రాత్రివేళ రంగురంగుల విద్యుత్ తోరణాలు ఎల్ఈడి బలుపులతో ఆలయ ప్రాంగణమంతా కాంతులు వేద చల్లడం జరుగుతున్నది పండగ వాతావరణం ముందుగానే వచ్చిందా అనే విధంగా యాడికి పెద్దమ్మ తల్లి ఆలయ అభివృద్ధి కమిటీ వారి ఆధ్వర్యంలో చాలా భక్తిశ్రద్ధలతో పూజలు నిర్వహించడం జరుగుతున్నది

## ధర్మాజీ గూడెంలో స్వస్థనారి స్వసక్తి పరివార్ ఉచిత ఆరోగ్య శిబిరం



**ఏలూరు జిల్లా :**ఏలూరు జిల్లా లింగపాలెం మండలం ధర్మాజీ గూడెం గ్రామంలో బుధవారం ప్రధానమంత్రి నరేంద్ర మోడీ గారి 75వ సంవత్సర పుట్టినరోజు సందర్భంగా కేంద్ర పార్టీ ఆదేశాల మేరకుబుధవారం స్వస్థ్ నారి స్వశక్తి పరివార్ ఆరోగ్య శిబిరాన్ని ఏర్పాటు చేయడం జరిగింది. వచ్చిన రోగులను పరీక్షించి ఉచితంగా మందులు ఇవ్వడం అయినది ఈ కార్యక్రమం లో ఏలూరు నుంచి వచ్చిన డాక్టర్లు, పీహెచ్సీ డాక్టర్స్ మరియు నర్స్ మరియు కూటమి నాయకులు తెలుగుదేశం నాయకులు గారపాటి నాగ బుద్ధ వరప్రసాద్ వేంపాటి ప్రసాద్ ధర్మాజీగూడెం తెలుగుదేశం గ్రామ కమిటీ అధ్యక్షులు పాతూరు శ్రీనివాసరావు ధర్మాజీగూడెంజనసేన ఏలూరు భారతీయ జనతా పార్టీ కార్యదర్శికుర్ర వెంకట సుబ్రహ్మణ్యేశ్వర వరప్రసాద్. హాస్పటల్ సిబ్బంది శివగోపాల్ తదితరులు పాల్గొన్నారు.

## టి ఎన్ పాల్యంలో పట్నం ఎస్ ఐ జయరాం నాయక్ ఆధ్వర్యంలో గ్రామ సభ



**కదిరి :**కదిరి రూరల్ పట్నం ఎస్సై జయరాం నాయక్ ఆధ్వర్యంలో తన సిబ్బందితో కలిసి ఫ్యాక్షన్ గ్రామమైన టి ఎన్ పాళ్యం లో గ్రామ సభ ఏర్పాటు చేసి గ్రామంలో ప్రజలు ఫ్యాక్షన్ కు గొడవలకు మత్తు పదార్థాలకు దూరంగా ఉండి ప్రశాంతమైన వాతావరణంలో జీవించాలని చట్ట వ్యతిరేక కార్యక్రమాల్లో పాల్గొన రాదని ఆలా పాల్గొన్న వారిపై చట్ట పరమైన చర్యలు తీసుకొంటామని తెలియజేసారు కార్యక్రమంలో ఎస్సై జయరాం నాయక్ తో పాటు పోలీస్ సిబ్బంది గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు

## అసెంబ్లీకి అమ్మవారి దీక్ష దుస్తుల హాజరైన మహిళ ఎమ్మెల్యేలు మంత్రులు





**అనంతపురం :**అసెంబ్లీకి అమ్మవారి దీక్షా దుస్తుల్లో హాజరైన మహిళా ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు.నవరాత్రుల సదర్భంగా రోజుకో రంగు దుస్తుల్లో అసెంబ్లీకి వెళ్లాలని నిర్ణయం తీసుకోగా..ఈరోజు అన్నపూర్ణాదేవి అలంకారం సందర్భంగా నీలం రంగు దుస్తులు ధరించిన మహిళా ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు.అసెంబ్లీలో హిందూపురం శాసనసభ్యులు నందమూరి బాలకృష్ణ ని తోటి మహిళా ప్రజాప్రతినిధులతో కలసిన రాప్తాడు శాసనసభ్యురాలు పరిటాల సునీతమ్మ

## అగాపే ఆశ్రమంలో అన్నదానం.





**యాడికి :**యాడికి మండలం, కమలపాడు రోడ్డు, రాఘవేంద్ర కాలనీలో ఉన్న అగాపే ఆశ్రమంలో బండారు చంద్రశేఖర్, భార్య కీ"శేనాగేంద్రమ్మ వారి కుమారుడు అశోక్ కుమార్, కోడలు రూప శ్రీ, మనవరాలు ఓంకారేశ్వరి వీరి కుటుంబము అగాపే ఆశ్రమంలోని నిరాశ్రయులకు అన్నదానం ఏర్పాటు చేశారు.ఎంతోమంది ఎన్నో విధాలుగా సహాయం చేస్తున్నారు.మేము కూడా మా వంతుగా ఆశ్రమంలో ఉన్న వారికి, మా చేతుల మీదుగా ఏదైనా చేయాలనుకున్నారు.అనుకున్నట్టుగానే భోజనాలు ఏర్పాటు చేయించి కుటుంబమంతా కలిసి, వారి చేతుల మీదగా ఆశ్రమంలో ఉన్న వారందరికీ భోజనాలు వడ్డించారు.అశోక్ పెద్దనాన్న రామచంద్రుడు,అక్కలు చౌడమ్మ,జయలక్ష్మి బావలు హరిప్రసాద్,రంగస్వామి మామ పుల్లయ్య, అత్త పద్మావతి కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.ఇందు నిమిత్తమై ఆశ్రమ ఫౌండర్ బత్తల ప్రసాద్, ఆశ్రమంలోని వారంతా వారి కుటుంబానికి కృతజ్ఞతలు తెలిపారు.

## ప్రభుత్వ భూములను కబ్జా చేస్తున్నా వారి పై చర్యలు తీసుకోవాలని గాలివీడు తహసిల్దారు కు వినతిపత్రం

### సిపిఐ( ఎం ఎల్ )లిబరేషన్ పార్టీ అన్నమయ్య జిల్లా కార్యదర్శి మావులూరి విశ్వనాథ్



**గాలివీడు :**మండల పరిధిలోని ప్రభుత్వ భూములను రెవెన్యూ అధికారులు కాపాడాలని బుధ వారం గాలివీడు మండల డిప్యూటీ తహసిల్దార్ గారికి వినతి పత్రం సమర్పించిన సిపిఐఎంఎల్) లిబరేషన్ జిల్లా కార్యదర్శి మా(వులూరి విశ్వనాథ్ ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండల పరిధిలోని కొంతమంది ప్రభుత్వ భూములను కబ్జా చేసిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు గాలివీడు టౌన్ పరిధిలో సర్వేనెంబర్ 475 లో షేక్ నసీబ్ జాన్ పేరుమీద డీకేటి పట్టా అక్షరాల 71 సెంటు ఉందన్నారు అయితే ఆమే వెలిగల్లు డ్యామ్ ఆనుకోని ఉన్న దాదాపు 80 సెంట్లు ప్రభుత్వ భూమిని కబ్జా చేసిందన్నారు దీని అంతటికి కారుకులైన షేక్ నసీబ్ జాన్ ను వెనకనుంచి నడిపించి భూ కబ్జాదారులకు అండగా ఉంటున్న పోరెడ్డి రమణారెడ్డి అనే వ్యక్తి పై క్రిమినల్ కేసులు తీసుకోవాలన్నారు అంతే కాకుండా 477లో పట్టా భూమి అయినా ఇతరులది 67 సెంట్లు. కూడ ఆమే కబ్జా చేసిందన్నారు అధికారులు ప్రభుత్వ భూమిని స్వాధీన పరుచుకొని గాలివీడు టౌన్ పరిధిలో ఇల్లు లేని నిరుపేదలందరికీ మూడు సెంట్ల చొప్పున ఇంటి స్థలాలు మంజూరు చేయాలని ఆయన కోరారు లేనిపక్షంలో సిపిఐ(ఎంఎల్) లిబరేషన్ పార్టీ ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమాలు చేస్తామని ఆయన హెచ్చరించారు ఈ కార్యక్రమంలో సిపిఐ(ఎంఎల్) లిబరేషన్ జిల్లా కమిటీ సభ్యులు ఎం రఘునాథ నాయుడు పాల్గొన్నారు అభినందనములతో మావులూరి విశ్వనాథ్ సిపిఐ(ఎంఎల్ )లిబరేషన్ పార్టీ అన్నమయ్య జిల్లా కార్యదర్శి

## ఏపీఎస్పీసీఎల్ కు భూమి కేటాయింపుపై ప్రతిపాదనలు వెంటనే పంపండి

### జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్



**లిరాయచోటి :**లిఆంధ్రప్రదేశ్ సోలార్ పవర్ కార్పొరేషన్ ప్రైవేట్ లిమిటెడ్ వారికి లీజ్ ప్రాతిపదికన భూముల కేటాయింపుకు సంబంధించిన ప్రతిపాదనలను ఆలస్యం చేయకుండా వెంటనే పంపించాలని జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్ అధికారులకు సూచించారు. బుధవారం విజయవాడలోని సీసీఎల్ఏ కార్యాలయం నుంచి సీసీఎల్ఏ జయలక్ష్మి ఆధ్వర్యంలో సంబంధిత జిల్లాల కలెక్టర్లు, జాయింట్ కలెక్టర్లతో భూ కేటాయింపుపై వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. రాయచోటి జిల్లా కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుంచి జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్ తో జాయింట్ కలెక్టర్ ఆదర్శ రాజేంద్రన్ కలెక్టరేట్ ల్యాండ్ సెక్షన్ సూపరింటెండెంట్ శ్రావణి తదితర అధికారులు ఈ సమావేశంలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ..ఆంధ్రప్రదేశ్ సోలార్ పవర్ కార్పొరేషన్ ప్రైవేట్ లిమిటెడ్ వారికి గాలివీడు సోలార్ పవర్ ప్రాజెక్ట్ నిర్మాణం కోసం గతంలో భూమి కేటాయింపు ప్రతిపాదనను సమర్పించారు .ఈ గాలివీడు సోలార్ పవర్ ప్రాజెక్ట్ సంబంధించిన తూము గుంట, వెలిగల్లు కు సంబంధించిన లీజ్ ప్రక్రియ పనులను ప్రభుత్వ నియమ నిబంధనల ప్రకారం తయారుచేసి ఫైళ్లను వేగవంతం చేయాలని, శనివారం లోపు నివేదికలను పంపే విధంగా చూడాలని సంబంధిత అధికారులకు ఆదేశించారు.ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ ఆదర్శ రాజేంద్రన్, ల్యాండ్ సెక్షన్ సూపరింటెండెంట్ శ్రావణి తదితరులు పాల్గొన్నారు.

## రైతులకు వరం లాంటిది కిసాన్ ధన్ ఆరోగ్య యువజన పథకం



**లక్కిరెడ్డిపల్లె :**రైతులు కిసాన్ ధన్ ఆరోగ్య యోజన భీమా పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని పివి ఆర్ గ్రూప్స్ ఆర్గనైజషన్స్ ఆధ్వర్యంలో లక్కిరెడ్డిపల్లి మండలం పర్వత రెడ్డి గారి పల్లి, అప్ప కొండయ్య గారి పల్లి, గంగనపల్లి లలో రైతులకు అవగాహన కల్పించడం జరిగింది. కిసాన్ ధన ఆరోగ్య యోజన ప్రయోజన పథకం రైతుల కోసం ప్రత్యేక ఇన్సూరెన్స్ పథకం.ఈ పథకం ద్వారా రైతులు సభ్యత్వం తీసుకోవడం వల్ల రైతుల సహాయం కోసం రైతులకు 25,000 వేలువరకు. రైతులకు పట్ట నష్టపరిహారం ?50,000 లవరకు. రైతు ఏదైనా ప్రమాదం జరుగుతేలి 3 మూడు లక్షల వరకు ప్రమాద మరణం. పి టి డి మరియు పి పి డి కవర్ చేయబడ తాయి . మహిళలకు యూనిట్ 5 వేల రూపాయల నుండి 1 లక్ష రూపాయలు రుణ సౌకర్యం. మహిళా రైతులు వ్యవసాయ పరికరాలపై 30% వరకు సబ్సిడి. అలాగేఆర్గానిక్ పర్టిలైజర్స్ మీద 40% వరకు సబ్సిడీఇవ్వడం జరుగుతుందన్నారు రైతు సమూహానికి ప్రయోజనాలు – కోళ్ల పెంపకం, గోశాల, చేపల పంపకం, తేనెటి గల పెంపకం, కోల్డ్ స్టోరేజ్. గొడన్స్, మొదలుగున వాటికి రుణ సౌకర్యం కల్పించబడునని దీనికి సంబంధించిన పూర్తి వివరాల కోసం మీ మండల కోఆర్డినేటర్ ని సంప్రదించాలన్నారు. ఈ కార్యక్రమంలో రాయలసీమ కో ఆర్డినేటర కే. మల్లికార్జున, కడప అన్నమయ్య జిల్లాల అవేర్నెస్ మేనేజర్ సంపత్, రాయలసీమ అవేర్నెస్ మేనేజర్ మణికంఠ, మేనేజర్ సాయి ఇంకా సంస్థ ప్రతినిధులు రమాదేవి హరికృష్ణ తేజ తదితరులు పాల్గొన్నారు. మండల కోఆర్డినేటర్లు పి తేజ, రహమత్ జాన్, శివ కుమార్, రైతులు తదితరులు పాల్గొన్నారు,

## అవినీతిపరులపై చర్యలు తీసుకునే వరకు మా ఉద్యమం ఆగదు





**అల్లూరి: :**కూనవరం మండలం కూనవరం మేజర్ పంచాయతీ కి సంబంధించిన నిధుల దుర్విని యోగం అవినీతిపై ఆదివాసి సంక్షేమ పరిషత్ ఉద్యమం మరియు ఉన్నత అధికారులకు ఫిర్యాదులు చేయడంతో బుధవారంనాడు జిల్లా పంచాయతీ అధికార ఆదేశాలతో విచారణ అధికారిగా డివిజనల్ డెవలప్మెంట్ అధికారి(డి ల్ డి ఒ మరి ఏ ఓ ) వారిని నియమించడం జరిగింది. ఈ సందర్భంగా కూనవరం పంచాయతీ కార్యాలయంలో విచారణ నిమిత్తం వచ్చిన విచారణ అధికారి వారికి ఆదివాసి సంక్షేమ పరిస్థితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కుంజే శ్రీను కలిసి వినతి పత్రం అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన విచారణ అధికారితో మాట్లాడుతూ పోనవరం పంచాయతీ పరిధిలో పలు అభివృద్ధి కార్యక్రమాలు చేయకుండానే చేసినట్లు నిధులు స్వాహా చేసినట్లు ఆదివాసి సంక్షేమ పరిషత్ దృష్టికి రావడంతోటి పలు ఆధారాలతోటి ఉన్నత అధికారులు దృష్టికి తీసుకు వెళ్లడం జరిగిందని వారిలో ముఖ్యంగా పైప్ లైన్ డ్రైనేజీ డ్రింకింగ్ వాటర్ పనులు శానిటైజేషన్ పనులు హెల్త్ మానిటరింగ్ పనులు చేయకుండానే చేసినట్లుగా బినామీల పేర్లతోటి నిధులు డ్రా చేసినట్లు అధికారికి తెలియజేశారు. అదేవిధంగా కూనవరం పడవ రేవు పాటకు సంబంధించి పంచాయతీ ద్వారా ప్రభుత్వాన్ని అందాల్సినటువంటి సొమ్మును సంక్రమంగా పంచాయతీ ఎకౌంటు ద్వారా పంపకుండా నిధులు దుర్వినియోగానికి పాల్పడినట్టు ఆయన అధికారికి తెలియజేశారు. 2022,2023, 2024 వరదలు నిమిత్తం మంజూరైన నిధులు విషయంలో కూడా అవినీతి జరిగినట్లు ఆయన తెలియజేశారు. రాజకీయ ఒత్తిళ్లకు తావు లేకుండా అధికారులు సమగ్ర విచారణ జరిపితే పంచాయితీలో అనేక అవినీతి అక్రమాలు భయపడతాయని ఆయన విచారణ అధికారిని కోరారు. అనంతరం మీడియా సమావేశంలో మాట్లాడుతూ ఆదివాసి సర్పంచ్ మరణం అనంతరం సర్పంచ్ పదవి స్వీకరించిన హేమంత్ మరియు ఇక్కడ నుండి బదిలీపై వెళ్లిన సురేష్ అనే కార్యదర్శి ఇద్దరు కలిసి కూడా పంచాయతీ నిధులను దుర్వినియోగానికి అవినీతికి పాల్పడ్డారని ఆయన మీడియా ముఖంగా విమర్శించారు. అవినీతిపై ప్రశ్నించిన వారిని బెదిరించే ప్రయత్నాలు కూడా చేశారని ఇటువంటి తాటాకు చెప్పులకు ఎవరూ బాధపడేది లేదని ఆయన అన్నారు. విచారణ అధికారులు కూడా సక్రమంగా చేయకుంటే న్యాయస్థానంలో కేసు వేస్తామని ఆయన హెచ్చరించారు. రాజకీయ పార్టీలు కూడా అవినీతి వైపై ఉంటారా? లేక అవినీతిని అరికట్టే వైపు ఉండి ప్రజలకు న్యాయం జరిగేలా చూస్తారా? తేల్చుకోవాలని ఆయన ఈ సందర్భంగా హితవు పలికారు. అవినీతికి పాల్పడిన వారిని రక్షించాలని చూస్తే వారు ఎంతటి ప్రజా ప్రతినిధులైన రాజకీయ నాయకులైన ద్రోహులుగా మిగిలిపోతారని ఆయన అన్నారు. లక్షలాది రూపాయలు అభివృద్ధికి కేటాయించకుండా పలు అభివృద్ధి కార్యక్రమాలు చేసినట్లుగా నిధులు రాచేసినటువంటి వారిని కఠినంగా శిక్షించాలని క్రిమినల్ కేసులు వెయ్యాలని ఆయన ఈ సందర్భంగా డిమాండ్ చేశారు. కార్యక్రమం లో ఆదివాసి సంక్షేమ పరిషత్ నాయకులు కారం రవి, బొడ్డు బాలు కొమరం వెంకన్న బాబు, పంచాయతీ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.. కుంజ శ్రీను ఆదివాసి ప్రధాన రాష్ట్ర కార్యదర్శి

## అసెంబ్లీ వద్ద ఎమ్మెల్యే బాలకృష్ణను ప్రత్యేకంగా కలిసిన మంత్రి సవితా, ఎమ్మెల్యేలు పల్లె సింధూర రెడ్డి,పరిటాల సునీత, బండారు శ్రావణి లు





**శ్రీ సత్య సాయి జిల్లా :**అనంత ,సత్యసాయి ఉమ్మడి జిల్లా అభివృద్ధి, ఆర్డిటి సంస్థ ఎఫ్ సి ఆర్ ఎఫ్ రెన్యువల్ విషయం చర్చించారుపుట్టపర్తి సత్యసాయి వేడుకలకు హాజరుకావాలని నందమూరి బాలకృష్ణ ను కోరిన పుట్టపర్తి ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి,మంత్రి సవితా,ఎమ్మెల్యేలు పరిటాల సునీత, బండారు శ్రావణి .విజయవాడ లో జరుగుతున్న శాసనసభ సమావేశాల సందర్భంగా అసెంబ్లీ లాబీ వద్ద సీని అగ్రహీరో హిందూపురం ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణను కలసిన అనంతపురం సత్యసాయి ఉమ్మడి జిల్లాల నుంచి పుట్టపర్తి నియోజకవర్గ ఎమ్మెల్యే శ్రీమతి పల్లె సింధూర రెడ్డి తో పాటు మంత్రి సవితా, మాజీ మంత్రి రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత, శింగనమల ఎమ్మెల్యే బండారు శ్రావణి కలిశారు ఆర్డిటి సంస్థ కు ఎఫ్ సి ఆర్ ఏ రెన్యువల్ అయ్యేలా కేంద్ర ప్రభుత్వ పెద్దల దృష్టికి తీసుకెళ్లి న్యాయం చేయాలని హిందూపురం ఎమ్మెల్యే బాలకృష్ణ దృష్టికి తీసుకెళ్లిన ఎమ్మెల్యేలు.అసెంబ్లీ లాబీ వద్ద హిందూపురం ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ ను ప్రత్యేకంగా కలసి నవంబర్ మాసంలో జరిగే పుట్టపర్తి భగవాన్ శ్రీ సత్య సాయి బాబా 100 వ జయంతోత్సవాలకు రావాలని ప్రత్యేకంగా ఆహ్వానించిన పుట్టపర్తి ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి.సానుకూలంగా స్పందించి ఆర్డిటీ సంస్థకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నాయకత్వంలో కూటమి ప్రభుత్వం కేంద్రం దృష్టికి తీసుక వెళ్లి ఆర్డిటి సంస్థకు ఎఫ్ సి ఆర్ ఎ రెన్యువల్ అయ్యేవిధంగా కేంద్ర ప్రభుత్వం తో మాట్లాడి తప్పకుండా న్యాయం చేస్తుందనే నమ్మకం విశ్వాసం ఉందని నందమూరి బాలకృష్ణ హామీ ఇచ్చారు.అదేవిధంగా పుట్టపర్తి భగవాన్ శ్రీ సత్య సాయి బాబా ఉత్సవాలకు ప్రభుత్వం ద్వారా అన్ని సహాయ సహకారాలు అందిస్తామని బాబా వేడుకలు ప్రభుత్వం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహిస్తామని సినీ హీరో హిందూపురం ఎమ్మెల్యే బాలకృష్ణ పుట్టపర్తి నియోజకవర్గ ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి కి హామీ ఇచ్చారు.దసరా వేడుకల దుర్గమ్మ నవరాత్రుల సందర్భంగా బుధవారం మహిళా మంత్రులు ఎమ్మెల్యేలందరూ ఒకే కలర్ బ్లూ చీరను ధరించి అసెంబ్లీ సమావేశాల్లో ప్రత్యేక ఆకర్షణగా కనిపించారు.

# జీఎస్టీ అధికారి ఎస్ సుభాష్ చంద్రబోస్ పై సస్పెన్షన్ను ఎత్తివేయాలని ప్రభుత్వానికి రిజర్వేషన్ ఎంప్లాయిస్ ఫెడరేషన్ (ఆర్ ఈ ఎఫ్) విజ్ఞప్తి

**అనంతపురం ప్రతినిధి 24:**అనంతపురం జిల్లా కేంద్రంలోని అనంతపూర్ క్లబ్ నందు రిజర్వేషన్ ఎంప్లాయిస్ ఫెడరేషన్ ఆర్ఈఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ ఆర్ నారాయణ నాయక్ మాట్లాడుతూ.ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రాజధాని అమరావతిపై ఫేస్బుక్లో పోస్టు చేసిన కారణంగా ప్రభుత్వం తిరుపతి జీఎస్టీ అసిస్టెంట్ కమిషనర్ ఎస్ సుభాష్ చంద్రబోస్ ని సస్పెండ్ చేయడం జరిగింది. ప్రభుత్వానికి వ్యతిరేకమైన లేదా ఇబ్బంది కరం అనిపిస్తే ఆ అధికారిని పిలిచి మందలించి పంపించి ఉంటే బాగుండేదని ఈ సందర్భంగా తెలియజేస్తున్నాం. ఎందుకంటే ప్రతి మనిషి తెలిసో, తెలియకో లేదా తన మనసుకు బాగుంది అనిపిస్తేనోఇలాంటివిజరుగుతుంటాయని ఏ ఉద్యోగి అయినా ఇబ్బంది పడడానికో లేదా నష్టపోవడానికి సిద్ధపడరు. ఏ



ప్రభుత్వం వచ్చినా ఉద్యోగులు తమ హక్కులను కాపాడుకుంటూ తమ విధులు నిర్వర్తించడానికి సిద్ధంగా ఉంటారు. ఆ అధికారి తనకున్న ఆలోచనను సోషల్ మీడియాలో తెలియపరచడం జరిగింది. తప్పు చేయని వాళ్ళు ఈ లోకంలో ఎవరు ఉండరనేది అందరి భావన. కాబట్టి ఎస్సీ ,ఎస్టీ ,బీసీ మరియు మైనార్టీ ఉద్యోగస్తులు ప్రభుత్వానికి అనుకూలంగా పనిచేస్తారని విన్నవిస్తున్నాము. ఇకనుంచి బడుగు బలహీన వర్గాల కు చెందిన ఉద్యోగస్తులు ఎవరు కూడా ఇటువంటి వాటికి దూరంగా ఉండాలని ఈ ప్రకటన ద్వారా తెలియజేస్తున్నాము. ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాన్ని మానవతా దృక్పథంతో వెనక్కి తీసుకోవాలని ప్రభుత్వాన్ని విన్నవిస్తున్నాం.

# రైతు పోరుబాటకు ఎనిమిదో తేదీ అనుమతి ఇవ్వండి కలెక్టర్ కు వినతి పత్రం

**అనంతపురం ప్రతినిధి 24:**ఆర్డిటి సంరక్షణ కొరకు 8వ తేదీన జరగబోయే ఉమ్మడి అనంతపురం జిల్లాల రైతు పోరుబాట కార్యక్రమానికి అనుమతి కొరకు జిల్లా కలెక్టర్. ఎస్పీ ని కలిసి అనుమతి మంజూరు కొరకు వినతి పత్రాన్ని అందివ్వడం జరిగినది ఈ కార్యక్రమము ఆర్ట్స్ కాలేజ్ గ్రౌండ్ నుండి టవర్ క్లాక్ మీదుగా శాంతియుతంగా ర్యాలీతో కలెక్టర్ ఆఫీసు వరకు వచ్చి కలెక్టర్ కు వినతి పత్రం ఇచ్చి ఆర్డిటి సంస్థ సంరక్షణ కొరకు రైతుల పక్షాన సంఘీభావం తెలపడం జరుగుతుంది ఎందుకనగా ఈ జిల్లాలో రైతుల కోసం భూగర్భ జలాల పెరుగుదల కోసం ఎన్నో చెక్ డాములు కుంటలను చెరువులను నిర్మించారు అదేవిధంగా ఎంతోమంది రైతులకు సూక్ష్మ నీటి పారుదల పద్ధతి ద్వారా డ్రిప్పులు స్ప్రింక్లర్లు చాలామందికి రైతులకు అందించారు అలాగే మహిళా రైతుల అభివృద్ధి కోసం






పాడి పరిశ్రమ అభివృద్ధి చెందేందుకు ఆవులు గేదెలను అందించడం జరిగినది కరెంటు అందుబాటులో లేని వారికి సోలార్ యూనిట్లను ఇచ్చి వ్యవసాయానికి ప్రోత్సహించినది భూమి అభివృద్ధి కార్యక్రమాలు మొక్కలు పెంచి పర్యావరణ కాపాడడం ఎంతో తోడ్పడినది ఇలా చాలా కార్యక్రమాలు రైతుల కోసం చేసినది అందుకు గాను రైతులు సంఘటితమై స్వచ్ఛందంగా రైతులు ఈ కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేసి ఆర్డిటి సంస్థని కాపాడుకోవాలని కోరారు ఈ కార్యక్రమంలో విజయ భాస్కర్ రెడ్డి కుల శేఖర నాయుడు సాకే రామాంజనేయులు గంగాధర్ నాయక్ లింగన్న యాదవ్ మల్లికార్జున యాదవ్ శివ లక్ష్మమ్మ తదితరులు రైతులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు

# అక్రమంగా ఇసుక తరలిస్తే చర్యలు తప్పవు

### ఇసుక లోడింగ్ కి సంబంధించి 5 కొత్త డీసిల్టేషన్ పాయింట్ లకు అనుమతులు జారీ జిల్లా కలెక్టర్ డా.ఏ.సిరి

**కర్నూలు ప్రతినిధి, సెప్టెంబర్ 24:** అక్రమంగా ఇసుక తరలిస్తే చర్యలు తప్పవని, ఎవరైనా అక్రమంగా ఇసుక తరలిస్తే వారిపై కేసులు నమోదు చేయాలని జిల్లా కలెక్టర్ డా.ఏ.సిరి అధికారులను ఆదేశించారు..బుధవారం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్ లో జిల్లా స్థాయి ఇసుక కమిటీ సమావేశాన్ని కలెక్టర్ నిర్వహించారు..ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ఇసుక అక్రమ రవాణా జరగకుండా పూర్తి స్థాయిలో చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సంబంధిత అధికారులను ఆదేశించారు. జిల్లా సరిహద్దు ప్రాంతాల్లో ఇసుక అక్రమ రవాణాను అరికట్టడానికి



టాస్క్ ఫోర్స్ కమిటీ లు సమర్థవంతంగా పని చేయాలన్నారు.. మండల స్థాయిలో టాస్క్ ఫోర్స్ కమిటీలు చురుగ్గా పని చేయాలన్నారు.. జిల్లాలో సి.బెళగల్ మండలంలో కొత్తకోట - 3, కే.సింగవరం-3, ఈర్లదిన్నె -3, ముదుమాల -3, పాలదొడ్డి -3 మొత్తం కలిపి జిల్లాలో 5 కొత్త డీసిల్టేషన్ పాయింట్ లకు అనుమతులు జారీ చేయడం జరిగిందన్నారు.. అదే విధంగా కొత్తగా హెూళగుంద మండలం కి సంబంధించి ముడతమాగి, నందవరం మండలం కి సంబంధించి నాగులదిన్నె, జోహరాపురం మొత్తం 3 రీచ్ లకు టెండర్ లను పిలవడం జరిగిందని కలెక్టర్ తెలిపారు.. జిల్లాలో 12 లక్షల టన్నుల ఇసుక అందుబాటులో ఉందన్నారు....సమావేశంలో కర్నూలు ఆర్డీఓ సందీప్ , మైనింగ్ అధికారి రవిచంద్, కర్నూలు టౌన్ డి.ఎస్.పి బాబు ప్రసాద్, పొల్యూషన్ కంట్రోల్ బోర్డ్ ఈ ఈ కిషోర్ రెడ్డి, డిపిఓ భాస్కర్, డిటిసి శాంత కుమారి, వీడియో కాన్ఫరెన్స్ ద్వారా జాయింట్ కలెక్టర్ డా.బి.నవ్య, ఆదోని సబ్ కలెక్టర్ మౌర్య భరద్వాజ్, పత్తికొండ ఆర్డీఓ భరత్ లు తదితరులు పాల్గొన్నారు

# రాప్తాడు నియోజకవర్గంలో రోడ్ల సమస్యలను పరిష్కరించండి అసెంబ్లీలో ఎమ్మెల్యే పరిటాల సునీత విజ్ఞప్తి

**అనంతపురం ప్రతినిధి 24:**ప్రజల ఇబ్బంది దృష్ట్యా చాలా చోట్ల రోడ్లు నిర్మించాల్సి ఉందన్న సునీతమొత్తం 150కోట్లు మంజూరు చేయాలని కోరారు రాప్తాడు నియోజకవర్గంలో రోడ్ల నిర్మాణాలకు నిధులు ఇవ్వాలని అసెంబ్లీ వేదికగా ఎమ్మెల్యే పరిటాల సునీత విజ్ఞప్తి చేశారు. బుధవారం జరిగిన సమావేశాల్లో జీరో అవర్లో ఎమ్మెల్యే సునీత మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక.రోడ్ల నిర్మాణాలకు నిధులు మంజూరు చేస్తున్నందుకు కృతజ్ఞతలు తెలిపారు. రాప్తాడు నియోజకవర్గంలో ఇప్పటికే చాలా చోట్ల రోడ్ల సమస్యలు లేకుండా చేసినప్పటికీ ఇంకా కొన్ని రోడ్ల నిర్మాణాలు చేపట్టాల్సి ఉందన్నారు. అనంతపురం సమీపంలోని టమోటా మండీల దగ్గర నుంచి వయా కనగానపల్లి మీదుగా చిగురచెట్టు వరకు, తగరకుంట నుంచి ఎగువపల్లి,



తగరకుంట నుంచి నూతిమడుగు, ఈనాడు ఆఫీస్ దగ్గర నుంచి చిగిచర్ల వరకు ఉన్న ప్రధాన రోడ్లు వేయాల్సి ఉందన్నారు.ముఖ్యంగా యాలేరు తగరకుంట గ్రామాల మధ్యలో ఓపెన్ చేసిన రోడ్డు పనులు ప్రస్తుతం ప్రారంభించామన్నారు. ఇంకనూ సుమారుగా 15కిలోమీటర్ల రోడ్డు పనులు నిధులు లేక ఆపాల్సి వస్తోందన్నారు. ఈ మార్గంలో ప్రయాణించే రైతులు, విద్యార్థులు, ప్రయాణికులు సౌకర్యం కోసం మరియు నియోజకవర్గంలోని ఇతర రోడ్ల నిర్మాణాలకు సుమారు 150కోట్ల నిధులు మంజూరు చేయాలని విజ్ఞప్తి చేశారు. ప్రజల ఇబ్బంది దృష్ట్యా దీనిని వెంటనే పరిగణలోకి తీసుకోవాలన్నారు

# పండగ వేల కలిసొచ్చే... కాసుల వర్షం కురిపించే...

### పేదల బియ్యం కొనేస్తూ కోట్లు ఘటిస్తున్న పెత్తందారులు...

**గార్లదిన్నె సెప్టెంబర్ 24 :**కథలు కథనాలు వార్తలు వాస్తవాలు ఎన్ని వచ్చినా ఏమి చేసినా ఏమి జరిగినా తమన ఆపివారు లేనట్టు, విచ్చలవిడిగా బియ్యం మఫియా చల్లరేగిపోతున్నారు. దానికి నిదర్శనం ప్రస్తుతం మండలంలో జరుగుతున్న పిడిఎస్ రైస్ అక్రమ రవాణా.పీపుల్ డిస్ట్రిబ్యూషన్ స్కీం కింద ప్రభుత్వం ప్రజలకు అందిస్తున్న చౌక బియ్యం అక్రమ మార్గంలో కోట్లు తెచ్చిపెడుతోంది అనడంలో ఎటువంటి అతిశయోక్తి లేదు. నెల ప్రారంభమయ్యిందంటే చాలు ఎలక్ట్రికల్ త్రాసు సంచులు వేసుకొని ఈ ముఠాలు గ్రామాల మీద పడిపోతా యి. ప్రజల దగ్గర నుంచి 15 నుంచి 20 రూపాయలతో కిలో లెక్కన ఈ చౌక బియ్యమును కొనుగోలు చేసి 40 నుంచి 50 రూపాయలతో




ఇతర రాష్ట్రాలు మరియు ఇతర ప్రాంతాలలో అమ్ముకుంటూ కోట్లల్లో గడిస్తున్నారు ఈ ముఠా నాయకులు. ఈ బియ్యాన్ని సేకరించడానికి ఇతర జిల్లాల నుంచి కూలీలను తెప్పించి డోన్ కి సంబంధించిన ఓ వ్యక్తి కనుసన్నల్లోనే ఈ వ్యాపారం మొత్తం చాలా పకడ్బందీగా నడుస్తుందని సమాచారం. పగలంతా సేకరించిన సౌక బియ్యాన్ని గార్లదిన్నె మండలంలో అయితే ముంటిమడుగు,కొత్తపల్లి, గుడ్డలపల్లి,కల్లూరు వివిధ ప్రాంతాల్లో డంపు చేసి రాత్రికి రాత్రి గుట్టు చప్పుడు కాకుండా సరిహద్దులు దాటిస్తున్నారని సమాచారం. ఇందులో కొందరు బడా నాయకుల అనుచరులు స్థానిక నాయకులు మరియు కొందరు నాయకుల హస్తం కూడా ఉందనే ప్రచారాలు జోరుగా సాగుతున్నాయి. అక్రమ మార్గంలో సేకరించినచౌకబియ్యాన్ని కొన్ని ప్రాంతాలలో అయితే రైస్ మిల్లుల ద్వారా పాలిసింగ్ చేస్తూ తిరిగి అదే బియ్యాన్ని ప్రజలకు అమ్మతో సొమ్ము చేసుకుంటూ ఉండడం అది ప్రజలు గమనించకపోవడం పెద్ద ట్విస్ట్. చూడటానికి అతి చిన్న వ్యాపారంలా కనిపించే ఈ దందా మొత్తం కోట్లు కట్టించి పెడుతోంది అనడం నమ్మలేని నిజం. 20 రూపాయలకు ప్రజలు అమ్మిన బియ్యాన్ని కొద్దిపాటి పాలిసింగ్ ప్రాసెస్ చేసిన తర్వాత 50 రూపాయలకి కొంటూ ఉండడం కూడా ప్రజలను ఆశ్చర్యపరిచే మరో నిజముగా చెప్పుకోవచ్చు.

# శ్రీ సాయి ఇంజనీరింగ్ కళాశాలలో ఎన్ఎస్ఎస్ దినోత్సవ కార్యక్రమం

**రాయచోటి సెప్టెంబర్ 24 :** అన్నమయ్య జిల్లా కేంద్రం రాయచోటి శ్రీ సాయి ఇంజనీరింగ్ కళాశాలలో బుధవారం నాడు ఎన్ఎస్ఎస్ దినోత్సవాన్ని బుధవారం నాడు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రాయచోటి పట్టణానికి చెందిన నవ్యత క్లినిక్ నిర్వాహకురాలు డాక్టర్.చమర్తి నవ్యత ఎంబిబిఎస్ ఎండి( డెర్మటాలజీ) హాజరయ్యారు. ఈ సందర్భంగా డాక్టర్ నవ్యత మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన స్వస్థనారి- శశక్తు పరివార అభియాన్ పథకం కింద ప్రతి కుటుంబంలోని మహిళల ఆరోగ్యం కోసం అనేక చర్యలు చేపట్టిందని, వివరిస్తూ ప్రతి కుటుంబంలో మహిళ ఆరోగ్యకరంగా ఉంటే అన్ని రంగాల్లో అభివృద్ధి సాధిస్తుందని, మహిళ సాధికారత సాధించినప్పుడే దేశం అన్ని రంగాల్లో ముందంజలోఉంటుందని అభిప్రాయపడ్డారు. పరిపూర్ణమైన ఆరోగ్యం కోసం యోగ, సమీకృత ఆహారం, రెగ్యులర్ హెల్త్ చెకప్ అంశాలపై సూచనలు సలహాలు వివరించారు. కళాశాల డైరెక్టర్ హీరా రాజపుత్ మాట్లాడుతూ విద్యార్థున దశలో జాతీయ సేవా పథకం ప్రతి విద్యార్థి జీవితాన్ని బంగారు భవిష్యత్తుకు పునాదులు వేస్తుందని వివరించారు. కళాశాల అసిస్టెంట్ డైరెక్టర్ డాక్టర్ ఎం.సుధాకర్ రెడ్డి మాట్లాడుతూ ఎన్ఎస్ఎస్ పథకం ద్వారా విద్యార్థుల్లో సేవా గుణాన్ని అలవర్చి, సమాజంలో ఐక్యత ఏర్పరిచి, ఆచార సంప్రదాయాలు పై అవగాహన ఏర్పరిచి గౌరవప్రదమైన పౌరునిగా తీర్చిదిద్దుతుందని వివరించారు. మహిళలకు స్వేచ్ఛ స్వతంత్రాలను కల్పించినప్పుడు అన్ని రంగాల్లో దేశం ప్రగతి సాధిస్తుందని వివరించారు. ఈ కార్యక్రమంలో రక్తదానం చేసిన ఎన్ఎస్ఎస్ సభ్య విద్యార్థులకు ప్రశంసా పత్రాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో అతిథిని మరియు విశిష్ట అతిథిగా హాజరైన ప్రజా చైతన్య సేవా సంఘం అధ్యక్షురాలు తుమ్మల స్వాతిని సన్మానించారు. ఈ కార్యక్రమం లో అధ్యాపకులు, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.




# పంతంగుల గూడెం గ్రామంలో సారా భట్టీలపై ఎక్సైజ్శాఖ అధికారులు దాడులు.

**ఏలూరు జిల్లా :**ఎస్ఎస్పంతంగుల గూడెం గ్రామంలో సారా భట్టీలపై ఎస్ఎస్ శాఖ అధికారులు శాఖ అధికారులుడిప్యూటీ కమిషనర్ ఆఫ్ ప్రోహిబిషన్ ఉన్నాడు ఎక్సైజ్ ,ఏలూరు బి.శ్రీలత,అసిస్టెంట్ కమిషనర్ ఆఫ్ ప్రోహిబిషన్ మరియు మరియు ఉన్నాడు ఎక్సైజ్ , ఎన్ఫోర్స్మెంట్ , ఏలూరు శ్రీ. కె.వి. ఎన్.ప్రభు కుమార్ , మరియు డిస్ట్రిక్ట్ ప్రోహిబిషన్ మరియుఎక్సైజ్ ఆఫీసర్, ఏలూరు జిల్లా , ఏలూరు ఏ.ఆవులయ్య వారి ఆదేశాలు ప్రకారము చింతలపూడి ఎక్సైజ్ స్టేషన్ పరిధిలోని చింతలపూడి మండలం పంతంగుల గూడెం గ్రామం లో ఎక్సైజ్ నేరములు కొరకు దాడులు నిర్వహించగా హాసవతు హీలి కు సంబంధించిన (50) లీటర్లు పులిసిన బెల్లపు ఊట ను ధ్వంసం చేసి ఆమె పై కేసు నమోదు చేయడమైనది! ఈ దాడులలో స్థానిక చింతలపూడి ఎక్సైజ్ స్టేషన్ ఎస్. ఐ. జె.జగ్గారావు లు మరియు సిబ్బంది పాల్గొన్నారని సి. ఐ అయిన పి.అశోక్ తెలిపినారు.

# మొబైల్ వెలుగులో డెలివరీ

**అల్లూరి: :** అల్లూరి సీతారామరాజు జిల్లా అడ్డతీగల మండలం రాయిపల్లి గ్రామంలో. 108 సిబ్బంది మొబైల్ ఫోన్ వెలుతురులో డెలివరీ చేసిన సంఘటన బుధవారం తెల్లవారుజామున జరిగింది. సిబ్బంది తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. రాయి పెల్లి గ్రామానికి చెందిన. అమ్మి రాజమ్మకు పురిటి నొప్పులు రావడంతో. 108 వాహనం వెళ్ళింది. వాహనంలోకి ఎక్కిస్తుండగా నొప్పులు ఎక్కువయ్యాయి. ఏజెన్సీలో వర్షాకాలం వచ్చిందంటే కరెంటు పోవడం జరుగుతుంది. 108.కో - ఆర్డినేటర్ శామ్యూల్. దినేష్ ప్రసాద్ మొబైల్ ఫోన్ వెలుగులో ఇంటి వద్దనే డెలివరీ చేశారు..



# రోడ్డు ప్రమాదంలో ఒకరు మృతి ఒకరికి తీవ్ర గాయాలు..



**రామాపురం సెప్టెంబర్ 24** :లక్కిరెడ్డిపల్లెమండలంలోని దప్పేపల్లి గ్రామం డి రామాపురం చెందిన కొప్పల్ లక్ష్మయ్య, కొప్పల ఈశ్వరయ్య అని ఇరువురు కడప నుండి లక్కిరెడ్డిపల్లి కు ద్విచక్ర వాహనంలో వస్తుండగా గూవలచెరువు ఘాట్ రోడ్లో టాయిలెట్ కోసం ద్విచక్ర వాహనాన్ని ఆపిన ఇరువురు పైకి లారీ దూసుకు రావడంతో లక్ష్మి కొప్పల లక్ష్మయ్య (65) అక్కడికక్కడే మృతిచెందగా కొప్పల ఈశ్వరయ్య తీవ్ర గాయాలతో బయటపడటంతో గమనించిన స్థానికులు హుటా హుటిన ప్రభుత్వ ఆసుపత్రికి తరలించినట్లు సమాచారం పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

# అల్లగడ్డ డిఎస్పీని కలిసిన ఏపీ ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధ్యక్షులు పీఎం రామాంజనేయులు

**అనంతపురం :**నంద్యాల జిల్లా ఆర్లగడ్డ డి ఎస్పీ ప్రమోద్ ని మర్యాదపూర్వం కలిసి శాలువతో సత్కరించిన ఏపీ ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధ్యక్షులు పి ఎం రామాంజనేయులు అనంతరం డిఎస్పి తో మాట్లాడుతూ ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసులలో దళితులకు న్యాయం చేయాలని కోరడమైనది



# అర్ కే వైటల్ వెల్ హెూమియోపతి క్లినిక్ ప్రారంభించిన వైసిపి నాయకులు చంద్రకాంత్ రెడ్డి

### ప్రజల మానసిక స్థితిగతులను సరించి చికిత్స చేస్తాం: డాక్టర్ రత్నాకర్








**ఆదోని :**ఆదోని పట్టణంలో వైటల్ వెల్ హెూమియోపతి క్లినిక్ ప్రారంభమైంది ముఖ్య అతిథిగా వైసిపి నాయకులు చంద్రకాంత్ రెడ్డి, పాస్టర్ భరత్ రెనాల్ట్ ఎమ్మెస్ రాజు మరియు ఆంథోనీ చేతుల మీదుగా ప్రారంభించారు. ఈ సందర్భంగా డాక్టర్ రత్నాకర మాట్లాడుతు ఆదోని నియోజకవర్గం ప్రజలకు మరియు ఇతర ప్రాంత ప్రజలకు హెూమియోపతి ద్వారా చికిత్స చేయబడుతుందని రోగి యొక్క సమస్య గురించి మాత్రమే కాకుండా వారి మన మానసిక స్థితిగతుల అనుసరించి చికిత్స అందిస్తామని తెలిపారు. ప్రతి ఒక్కరికి ఉపయోగపడేలా ఉంటుంది ముఖ్యంగా ప్రజలకుఆరోగ్య సమస్య మరియు మానసిక సమస్యచాలా ఉన్నాయని ఇందులో సోరియాసిస్ 'జాయింట్ పెయిన్ మైగ్రేనిక్ గ్యాస్ ట్రబుల్ కీళ్ల సమస్యలు నరాల సమస్యలు వెన్నునొప్పి జుట్టు రాలడం వంటి సమస్యలకు చికిత్స అందిస్తాం మరియు ప్రత్యేకంగా పిల్లలకు జుట్టు రాలడం చుండ్రు వంటి సమస్యలకు కంటి సమస్యలకు పక్కతడుపుట ఏకాగ్రత కిడ్నీ స్టోన్స్ అన్నీ జబ్బులకు వ్యాధులకు ఆస్తమా మొదలైన వాటికి చికిత్స చేయబడుతుందని. స్త్రీలకు స్త్రీ సమస్యలు పిసిఒడి మొదలైన రోగాలను చూడబడుతున్నాయని ప్రతి ఒక్కరు దీన్ని సద్వినియోగం చేసుకోవాలని వారి ఆరోగ్య మెరుగుపరుచుకోవాలని తెలిపారు.

# యూరియా కోసం పడి కాపులు కాస్తున్న ఇల్లూరు గ్రామ రైతులు

**గార్లదిన్నె :**గార్లదిన్నె మండలం ఇల్లూరు గ్రామంలో యూరియా కోసం రైతులు బారులు తీరారు ఉదయం 9:00 అధికారులు ఎప్పుడు వస్తారని వేచి చూస్తున్నారు టైం కి రావాల్సిన అధికారులు లేటుగా రావడమే కాకుండా రైతుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారు ఇల్లురు గ్రామంలో కనీసం 6000 ఎకరాలు మాగానుంది ఈ గ్రామానికి కనీసం 1000 బస్తాలు యూరియా అవసరమవుతాది అధికారులు ఆరాకొరగా కేవలం రెండు బస్తాలు మాత్రమే అందిస్తున్నారు ప్రభుత్వం అందించే ఈ రెండు బస్తాలు యూరియా తమకు చాలదని,ఇప్పుడు వరకు కేవలం 500 బస్తాలు మాత్రమే గ్రామానికి వచ్చిందని అది మా గ్రామానికి సరిపోదని అధికారులు వెంటనే స్పందించి రైతును రైతు పంటలు కాపాడవలసిందిగా కోరుచున్నారు



# ఆసియా కప్‌లో భారత్, బంగ్లా మ్యాచ్

ఆసియా కప్ 2025 సూపర్ ఫోర్ దశలో భారత్, బంగ్లాదేశ మధ్య హై వోల్టేజ్ మ్యాచ్ ఈ రోజు (సెప్టెంబర్ 24, 2025న) దుబాయ్ ఇంటర్నేషనల్ క్రికెట్ స్టేడియంలో జరగనుంది. ఈ మ్యాచ్ రెండు జట్లకు కీలకం. ఎందుకంటే ఇది ఫైనల్‌కు చేరే అవకాశాలను డిసైడ్ చేస్తుంది. భారత జట్టు సూర్యకుమార్ యాదవ్ నేతృత్వంలో ఈ టోర్నమెంట్‌లో ఇప్పటివరకు అన్ని మ్యాచుల్లో గెలిచింది. బంగ్లాదేశ్ కూడా శ్రీలంకపై విజయంతో ఆత్మవిశ్వాసంతో ఉంది. దీంతో ఈ మ్యాచ్ రసవత్తరంగా మారనుంది. భారత జట్టు ఫామ్‌సూర్యకుమార్ యాదవ్ నేతృత్వంలోని భారత జట్టు ఈ ఆసియా కప్‌లో మంచి ఫామ్‌లో ఉంది. ఇప్పటివరకు ఆడిన మూడు మ్యాచ్‌లలో మూడు గెలిచి, సూపర్ ఫోర్ పాయింట్స్ టేబుల్లో అగ్రస్థానంలో నిలిచింది. పాకిస్తాన్‌పై ఆరు వికెట్ల తేడాతో సాధించిన విజయంలో ఓపెనర్ అభిషేక్ శర్మ అద్భుతమైన బ్యాటింగ్‌తో అభిమానులను ఆకట్టుకున్నాడు. శుభ్‌మన్ గిల్, తిలక్ వర్మ, శివమ్ దూబే, హార్దిక్ పాండ్యా వంటి ఆటగాళు బ్యాటింగ్‌లో బలంగా ఉన్నారు. బౌలింగ్‌లో జస్ప్రీత్ బుమ్రా, కుల్దీప్ యాదవ్, వరుణ్ చక్రవర్తి లాంటి బౌలర్లు ప్రత్యర్థులను కట్టడి చేస్తున్నారు. ఈ మ్యాచ్‌లో కూడా భారత్ తమ ఆధిపత్యాన్ని కొనసాగించాలని భావిస్తోంది. బంగ్లాదేశ్ జట్టు ఆశలుబంగ్లాదేశ్ జట్టు లిట్టన్ దాస్ నాయకత్వంలో సూపర్ ఫోర్ దశలో శ్రీలంకపై గెలిచి ఊపు మీద ఉంది. టాంజిద్





హసన్, తౌహిద్ హృదయ్, షమీమ్ హుస్సేన్ లాంటి బ్యాట్స్‌మెన్ జట్టుకు మంచి సపోర్ట్ ఇస్తున్నారు. బౌలింగ్‌లో టాస్కిన్ అహ్మద్, షోరిఫుల్ ఇస్లాం, ముస్తాఫిజుర్ రహ్మాన్ లాంటి పేసర్లు భారత బ్యాట్స్‌మెన్‌లను ఇబ్బంది పెట్టే సత్తా కలిగి ఉన్నారు. ఈ మ్యాచ్‌లో బంగ్లాదేశ్ ఫైనల్‌కు చేరే అవకాశం ఉంది. హెడ్-టు-హెడ్ రికార్డ్‌భారత్, బంగ్లాదేశ్ ఆసియా కప్‌లో ఇప్పటివరకు 17 సార్లు తలపడ్డాయి. అందులో భారత్ 16 మ్యాచ్‌లలో విజయం సాధించగా, బంగ్లాదేశ్ కేవలం ఒక్కసారి మాత్రమే గెలిచింది. గూగుల్ ప్రిడిక్షన్ ప్రకారం చూస్తే ఈ మ్యాచులో భారత్ గెలిచేందుకు 91 శాతం అవకాశం ఉండగా, బంగ్లా జట్టుకు 9 శాతం ఛాన్స్ ఉంది. ఒకవేళ భారత్ ఓడినా, ఫైనల్‌కు చేరే అవకాశం ఇంకా ఉంటుంది. ఎందుకంటే ఇప్పటికే మూడు వరుసగా గెలిచి అగ్రస్థానంలో ఉంది. కానీ బంగ్లాదేశ్‌కు ఈ విజయం ఫైనల్‌కు చేరేందుకు చాలా కీలకం. ఈ రోజు రాత్రి 8 గంటలకు సోనీ స్పోర్ట్స్ నెట్‌వర్క్, సోనీలివ్ యప్‌టీవీలలో ఈ ఉత్కంఠభరిత మ్యాచ్‌ను చూడవచ్చు.

# పుత్తడి ఏ 1.19 లక్షలకు దేశీయ మార్కెట్లో చారిత్రక గరిష్ఠ స్థాయికి చేరిక

బంగారం సామాన్యుడికి అందనంటున్నది. రోజుకొక గరిష్ఠ స్థాయిలో కదలాడుతున్న పుత్తడి మరో ఉన్నత శిఖరాలకు చేరుకున్నది. అమెరికా హెచ్-1బీ వీసా ఫీజును పెంచుతూ ఆ దేశ అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ తీసుకున్న నిర్ణయం ఇతర కరెన్సీలు భారీగా పతనమవుతున్నాయి. దీంతో మదుపరులు తమ పెట్టుబడులను సురక్షితమైన అతి విలువైన లోహాలకు మళ్లించడంతో వీటి ధరలు ఆకాశమే హద్దుగా దూసుకుపోతున్నాయి. దేశ రాజధాని న్యూఢిలీలో 99.9 శాతం స్వచ్ఛత కలిగిన పుత్తడి ధర మంగళవారం ఒకేరోజు రూ.2 ,700 ఎగబాకి రూ.1,18,900 పలికింది. సోమవారం రూ.2,200 పెరిగిన ధర ఆ మరుసటి రోజు ఇంతకంటే అధికంగా నమోదైంది. దీంతో గడిచిన రెండు రోజుల్లోనే పుత్తడి ఏకంగా రూ.5 వేలకు పైగా ఎగబాకినట్టు అయింది. అలాగే 99.5 శాతం స్వచ్ఛత కలిగిన పదిగ్రాముల ధర రూ.2,650 అందుకొని మరో చారిత్రక గరిష్ఠ స్థాయి రూ.1,18,300కి చేరుకున్నది. ఇటు హైదరాబాద్ బులియన్ మార్కెట్లో 99.9 శాతం స్వచ్ఛత కలిగిన గోల్డ్ ధర రూ.2 వేలు అందుకొని రూ.1,19,00 పలికిందిరూ.1.40 లక్షలకు వెండిపారిశ్రామిక వర్గాలు, నాణేల తయారీదారుల నుంచి కొనుగోళ్లు అంతంత మాత్రంగానే ఉన్నప్పటికీ



వెండి మరో ఉన్నత శిఖరాలను అధిరోహించింది. కిలో వెండి రూ. 3,220 ఎగబాకి ఆల్‌టైం హై రూ.1,39, 600కి చేరుకున్నది. డాలర్‌తో పోలిస్తే రూపాయి బక్కచిక్కడం, హెచ్1-బీ వీసా ఫీజు పెంచడంతో దేశీయ ఐటీ సంస్థలపై పిడుగుపడ్డట్టు అయిందని దీంతో మదుపరులు తమ పెట్టుబడులను అతి విలువైన లోహాలవైపు మళ్లించడంతో వీటి ధరలు పరుగెత్తుతు న్నాయని హెచ్‌డీఎఫ్‌సీ వర్గాలు వెల్లడించాయి. ఐదేండ్లలో 2 లక్షలకు.బంగారం ధరలు త్వరలో 2 లక్షలకు చేరుకునే అవకాశాలున్నాయని మార్కెట్ వర్గాలు అంచనావేస్తున్నాయి. గడిచిన ఐదేండ్లలో 50 శాతం వరకు పెరిగిన ధరలు వచ్చే ఐదేండ్లలో ఇదే స్పీడ్‌తో రూ.2 లక్షలను అధిగమించవచ్చని విశ్లేషకులు పేర్కొన్నారు. అంతర్జాతీయంగా నెలకొన్న అనిశ్చిత పరిస్థితులు, అమెరికా ఆర్థిక పరిస్థితులు, సెంట్రల్ బ్యాంకులు ఎగబడి పుత్తడిని కొనుగోలు చేయడం కూడా ధరలు పెరగడానికి ప్రధాన కారణాలని పేర్కొన్నారు.

# మ్యాచ్‌ను ఆపే హక్కు పాక్‌కు లేదు

ఆసియాకప్‌లో భాగంగా భారత్-పాకిస్తాన్ మధ్య చెలరేగిన షేక్ హ్యాండ్ వివాదం ఇప్పట్లో సద్దుమణిగేలా లేదు. కెప్టెన్ సూర్య కుమార్ యాదవ్ నేతృత్వంలోని భారత జట్టు పాకిస్తాన్‌తో జరిగిన రెండు మ్యాచుల్లోనూ కరచాలనం చేసేందుకు నిరాకరించింది. గ్రూప్ దశ మ్యాచ్ తర్వాత పాకిస్తాన్ క్రికెట్ బోర్డు (%ూజదీ%) మ్యాచ్ రిఫరీ ఆండీ పైక్రాఫ్ట్‌ను తొలగించాలని డిమాండ్ చేస్తూ ఐసీసీకి అధికారికంగా ఫిర్యాదు చేసింది. అయితే, ఈ డిమాండ్‌ను ఐసీసీ తిరస్కరించింది. తాజాగా భారత మాజీ కెప్టెన్ సునీల్ గవాస్కర్ ఈ విషయంపై అసంతృప్తి వ్యక్తం చేస్తూ పాక్‌పై విమర్శలు గుప్పించారు. పీసీబీ చేసిన ఫిర్యాదు అర్థం లేనిదని, ఎందుకంటే నిబంధనల్లో ఎక్కడా షేక్ హ్యాండ్ తప్పనిసరి అని పేర్కొనలేదు అని గుర్తు చేశారు. క్రీడల్లో జట్లు మ్యాచుల తర్వాత కరచాలనం చేయని సందర్భాలు ఉన్నాయన్నారు. నిజంగా పీసీబీ ఫిర్యాదు చేసి ఉంటే.. ఐసీసీ తిరస్కరించడం సరైందేనన్నారు. కరచాలనం వివాదంతో పాటు ప్రెస్‌మీట్‌కు హాజరయ్యేందుకు పాక్ నిరాకరించడంపై ప్రశ్నలు లేవనెత్తారు గవాస్కర్. పాకిస్తాన్ మ్యాచ్‌కు ముందు తప్పనిసరి ప్రెస్ కాన్ఫరెన్స్‌కు దూరంగా ఉన్న విషయం తెలిసిందే. కెప్టెన్, ఆటగాళ్లు, కోచ్‌ను







పంపాల్సిన అవసరం లేదని.. వారి సీనియర్ సపోర్ట్ స్టాఫ్‌లోని ఎవరైనా మీడియాతో మాట్లాడి ఉండవచ్చన్నారు. ఈ ఉల్లంఘనకు ఏదైనా చర్య తీసుకుంటారా? లేదా అనేది ఆసక్తికరంగా ఉంటుందని పేర్కొన్నారు. యూఏఈతో మ్యాచ్ ప్రారంభ మ్యాచ్ ఆలస్యంగా మొదలుకావడంపై గవాస్కర్ తీవ్రంగా స్పందించారు. ఒక గంట మ్యాచ్‌ను ఆలస్యంగా ప్రారంభించడం తప్పని పేర్కొన్నారు. మ్యాచ్ రిఫరీతో పీసీబీకి ఏవైనా ఫిర్యాదులు ఉంటే.. భారత్ చేతిలో ఓడిపోయిన తర్వాత ఆ సమస్యను లేవనెత్తడానికి వారికి రెండు పూర్తి రోజులు సమయం ఉంటుందని.. కానీ టాస్ వేసే ముందు మొదలుకావడంపై గవాస్కర్ తీవ్రంగా వరకు మైదానంలోకి రాకుండా మొత్తం మ్యాచ్‌ను వారు తాకట్టు పెట్టారని స్పోర్ట్స్ కాలామ్‌లో విమర్శించారు. క్రికెట్ చట్టాల్లో ఎక్కడా మ్యాచ్ రిఫరీ క్షమాపణ చెప్పాలని పేర్కొనలేదని గవాస్కర్ గుర్తు చేశారు. మ్యాచ్ ప్రారంభం ఆలస్యం కావడానికి ఎలాంటి కారణం లేదని.. ఐసీసీ క్షమాపణ చెప్పలేదని స్పష్టంగా చెప్పిందన్నారు.

# మనం ఇంట్లో నగదు ఎంత ఉంచుకోవచ్చు

ప్రపంచం డిజిటలైజేషన్ వైపు కదులుతోంది, షాపింగ్ నుండి చెల్లింపుల వరకు ప్రతిదీ ఆన్‌లైన్ అవుతోంది. అయినప్పటికీ చాలా మంది ఇప్పటికీ ఇంట్లో నగదు ఉంచుకుని లావాదేవీల కోసం ఉపయోగిస్తున్నారు. ఆదాయపు పన్ను శాఖ దాడులు నిర్వహించి భారీ మొత్తంలో నగదును స్వాధీనం చేసుకున్న వార్తలను కూడా మనం చూస్తున్నాం. అటువంటి పరిస్థితిలో అసలు ఇంట్లో మన ఎంత నగదు ఉంచుకోవచ్చు? చట్టం ఏం చెబుతోంది? అనే విషయాన్ని ఇప్పుడు తెలుసుకునే ప్రయత్నం చేద్దాం..ఇంట్లో నగదు నిల్వపై పరిమితి ఉందా?ఆదాయపు పన్ను శాఖ ఇంట్లో నగదు నిల్వపై ఎటువంటి పరిమితిని నిర్ణయించలేదు. మొత్తం చిన్నదైనా లేదా పెద్దదైనా ఇంట్లో నగదు ఉంచుకోవడం చట్టవిరుద్ధం కాదు. అయితే ఆ నగదుకు లెక్క ఉండాలి. చట్టబద్ధంగా సంపాదించినదై ఉండాలి. ఇంట్లో ఉంచిన డబ్బు మీ జీతం, వ్యాపార ఆదాయం లేదా చట్టపరమైన లావాదేవీలో భాగం అని మీరు నిరూపించగలిగితే, మీరు ఏదైనా మొత్తాన్ని ఇంట్లో సురక్షితంగా ఉంచుకోవచ్చు. ఆదాయ



మూలాన్ని మీరు నిరూపించలేనప్పుడు సమస్యలు తలెత్తుతాయి. ఆదాయపు పన్ను చట్టం ఏం చెబుతోంది?ఆదాయపు పన్ను చట్టంలోని సెక్షన్లు 68, 69%దీ% నగదు, ఆస్తికి సంబంధించిన నియమాలను వివరిస్తాయి. సెక్షన్ 68: మీ పాస్‌బుక్ లేదా క్యాష్‌బుక్‌లో ఒక మొత్తం నమోదు చేయబడి, దాని మూలాన్ని మీరు వివరించలేకపోతే, అది క్లెయిమ్ చేయని ఆదాయంగా పరిగణిస్తారు. సెక్షన్ 69: మీ దగ్గర నగదు లేదా పెట్టుబడులు ఉండి, వాటికి లెక్కలు చెప్పలేకపోతే, దానిని వెల్లడించని ఆదాయంగా పరిగణిస్తారు. సెక్షన్ 69%దీ%: మీరు ప్రకటించిన ఆదాయానికి మించి ఆస్తులు లేదా నగదు కలిగి ఉండి, వాటి మూలాన్ని వెల్లడించలేకపోతే, పన్ను, జరిమానాలు విధిస్తారు.

# హారీస్ రౌఫ్ సంజ్ఞలకు అర్షదీప్ కౌంటర్

దుబాయ్: పాకిస్థాన్ బౌలర్ హరీస్ రౌఫ్ అనుచిత రీతిలో సంకేతాలతో క్రికెట్ అభిమానులు రెచ్చగొట్టిన విషయం తెలిసిందే. ఆసియా కప్‌లో సూపర్ ఫోర్ మ్యాచ్‌లో అతను బౌండరీ వద్ద ఫీల్డింగ్ చేస్తూ తన చేతి వేళ్లతో 6-0 అని సంకేతం ఇచ్చాడు. ఆ తర్వాత విమానం కూలుతున్నట్లు సంజ్ఞ చేశాడు. బౌండరీ వద్ద ప్రేక్షకులు వేధిస్తున్న సమయంలో రౌఫ్ ఆ సంకేతాలు ఇచ్చాడు. అయితే ఇటీవల ఆపరేషన్ సింధూర్‌లో భారత్‌కు చెందిన యుద్ధ విమానాలు కూలయన్న ఉద్దేశంతో పాక్ బౌలర్ ఆ సంజ్ఞ చేశాడుహరీస్ రౌఫ్ చేసిన సంకేతానికి ఇండియన్ బౌలర్ అర్షదీప్ సింగ్ కౌంటర్ ఇచ్చాడు. ఆ కౌంటర్‌కు చెందిన వీడియో ఇప్పుడు వైరల్ అవుతున్నది. రౌఫ్ చేసిన సంకేతాలకు దీటుగా అర్షదీప్ తన చేతులతో కొన్ని సంజ్ఞలు చేశాడు. ఆ సంకేతాలకు చెందిన వీడియో ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నది. పాక్ బౌలర్ రౌఫ్‌కు




వెటకారంగా అర్షదీప్ కౌంటర్ ఇచ్చాడని ఆన్‌లైన్ అభిమానులు ప్రశంసిస్తున్నారు. సూపర్ ఫోర్ మ్యాచ్‌లో రౌఫ్ బౌండరీ వద్ద ఫీల్డింగ్ చేస్తున్న సమయంలో అక్కడ ఉన్న అభిమానులు కోహ్లీ, కోహ్లీ అంటూ అరిచారు. టీ20 వరల్డ్‌కప్‌లో జరిగిన సంఘటనను ప్రేక్షకులు గుర్తు చేస్తూ కేకలు పెట్టారు. దాంతో సహనం కోల్పోయిన రౌఫ్.. సంకేతాలు చేశాడు

# వరుసగా మూడో రోజూ నష్టాలే

అమెరికా అధ్యక్షుడు హెచ్1బీ వీసాల విషయంలో తీసుకున్న నిర్ణయం ఐటీ రంగ షేర్లను తీవ్ర ఒత్తిడికి గురి చేస్తోంది. అలాగే డాలర్‌తో పోల్చుకుంటే రూపాయి బలహీనపడడం, ఇండియన్ ఈక్విటీ మార్కెట్లు ఓవర్ వెయిట్ జోన్‌లో ఉన్నట్టు హెచ్‌ఎస్‌బీసీ ప్రకటించడంతో మదుపర్లలో ఆందోళన కలిగిస్తోంది. ఈ నేపథ్యంలో సోమ, మంగళ వారాల్లో నష్టాలను చవిచూసిన సూచీలు బుధవారం కూడా అధే దోరణిలో కదలాడుతున్నాయి. ఈ నేపథ్యంలో సెన్సెక్స్, నిఫ్టీ నష్టాలను ఎదుర్కొంటున్నాయి %మంగళవారం ముగింపు (82, 102)తో పోల్చుకుంటే బుధవారం ఉదయం ఫ్లాట్‌గా మొదలైన సెన్సెక్స్ ఆ తర్వాత నష్టాల్లోకి జారుకుంది. ఒక దశలో 400 పాయింట్లకు పైగా కోల్పోయింది. ప్రస్తుతం ఉదయం 10:05 గంటల సమయంలోకొనసాగుతోందిసెన్సెక్స్‌లో ఏబీ క్యాపిటల్, కేన్స్ సెన్సెక్స్ 295 పాయింట్ల నష్టంతో 81, 810 వద్ద కొనసాగుతోంది. మళ్లీ 82 వేల మార్క్ దిగువకు వచ్చేసింది. మరో వైపు నిఫ్టీ కూడా




సెన్సెక్స్ బాటలోనే సాగుతోంది. ప్రస్తుతానికి 75 పాయింట్ల నష్టంతో 25, 094 వద్ద కొనసాగుతోందిసెన్సెక్స్‌లో ఏబీ క్యాపిటల్, కేన్స్ టెక్నాలజీస్, కెనరా బ్యాంక్, మారుతీ సుజుకీ, మాజగాన్ డాక్ షేర్లు లాభాల్లో ఉన్నాయి అశోక్ లేలాండ్, ఫియోనిక్స్ మిల్స్, భారత్ ఫోర్జ్, కోఫోర్జ్ లిమిటెడ్, కేఈఐ ఇండస్ట్రీస్ షేర్లు నష్టాల బాటలో కొనసాగుతున్నాయి. నిఫ్టీ మిడ్ క్యాప్ ఇండెక్స్ 170 పాయింట్ల నష్టంతో ఉంది. బ్యాంక్ నిఫ్టీ 184 పాయింట్ల నష్టంతో కొనసాగుతోంది. డాలర్‌తో పోల్చుకుంటే రూపాయి మారకం విలువ 88.70గా ఉంది.

# ఫైనల్ చేరే ఛాన్సుందా, నెక్ట్స్ ఏంటి

మొదట బ్యాటింగ్ చేసిన శ్రీలంక, పవర్‌ప్లేలో 53 పరుగులు సాధించినప్పటికీ, మూడు కీలక వికెట్లు కోల్పోయింది. ఓపెనర్ కుసల్ మెండిస్‌ను రెండో బంతికే ఔట్ చేసిన పాకిస్తాన్ యువ పేసర్ షాహీన్ అఫ్రిదీ, శ్రీలంక ఇన్నింగ్స్‌కు గట్టి షాక్ ఇచ్చాడు. ఎనిమిదో ఓవర్‌లో చరిత్ అసలంక, దసున్ షనక వరుసగా ఔట్ కావడంతో శ్రీలంక 58-5తో నీరసంగా మారింది. ఆ తర్వాత కమిందు మెండిస్ (50) అర్ధసెంచరీతో జట్టును ఆదుకున్నాడు. అతని పోరాటంతో శ్రీలంక 133-8 వద్ద ఇన్నింగ్స్ ముగించింది. షాహీన్ అఫ్రిదీ 3-28తో బౌలింగ్‌లో మెరిశాడు. పాకిస్తాన్ బౌలర్లలో ముఖ్యంగా షాహీన్, శ్రీలంకను పెద్ద స్కోరు చేయకుండా కట్టడి చేశాడు. చివరి ఓవర్లలో శ్రీలంక ఊపును పాక్ బౌలర్లు అడ్డుకోవడంతో వారు స్వల్ప స్కోరుకే పరిమితమయ్యారుపాకిస్తాన్ ఛేజింగ్134 పరుగుల లక్ష్యాన్ని ఛేదించేందుకు బరిలోకి దిగిన




పాకిస్తాన్, ఆరంభంలోనే వికెట్లు కోల్పోయి 80-5తో కష్టాల్లో పడింది. శ్రీలంక స్పిన్నర్ వనిందు హసరంగ (2-5) ఒత్తిడి తెచ్చినప్పటికీ, హుస్సేన్ తలత్, మహ్మద్ నవాజ్ జోడీ 58 పరుగుల భాగస్వామ్యంతో జట్టును గట్టెక్కించింది. 40 బంతుల్లో 46 పరుగులు అవసరమైన సమయంలో, నవాజ్ హసరంగ బౌలింగ్‌లో వరుస బౌండరీలు బాదాడు. 17వ ఓవర్‌లో తలత్ మరో రెండు ఫోర్లు కొట్టడంతో లక్ష్యం 24 బంతుల్లో 26 నుంచి 18 బంతుల్లో 14కి తగ్గింది. ఆ తర్వాత నవాజ్ మూడు సిక్సర్లతో మ్యాచ్‌ను ముగించాడు. రెండు ఓవర్లు మిగిలి పాకిస్తాన్ విజయం సాధించింది. ఈ విజయంతో పాకిస్తాన్ ఆసియా కప్ ఫైనల్‌కు చేరే అవకాశాలను బలోపేతం చేసుకుంది. ఈ ఓటమితో శ్రీలంక ఫైనల్ రేసులో వెనుకబడింది. వారికి ఇప్పుడు ఇతర మ్యాచ్‌ల ఫలితాలపై ఆధారపడాల్సి ఉంది. సూపర్ ఫోర్‌లో ఇప్పటికే భారత్, బంగ్లాదేశ్ తమ తొలి మ్యాచ్‌లలో గెలిచాయి. బుధవారం దుబాయ్‌లో భారత్, బంగ్లాదేశ్ తలపడనున్నాయి. సూపర్ ఫోర్‌లో టాప్-2 జట్లు ఆదివారం జరిగే ఫైనల్లో పోటీపడతాయి.

# జీఎస్టీ బూస్ట్ భారత్ వృద్ధి అంచనాలను పెంచిన రేటింగ్ సంస్థలు, సాధ్యమేనా

భారత ఆర్థిక వ్యవస్థకు ఇటీవల కొత్త జీఎస్టీసంస్కరణలు, ఆర్థిక, ద్రవ్య విధానాల సడలింపు దేశ వృద్ధి అంచనాలను ఊపందుకునేలా చేస్తున్నాయి. ఎందుకంటే తాజాగా ఆర్గనైజేషన్ ఫర్ ఎకనామిక్ కో-ఆపరేషన్ అండ్ డెవలప్‌మెంట్ భారత్ 2025-26 ఆర్థిక సంవత్సరం వృద్ధి అంచనాను 40 బేసిస్ పాయింట్లు పెంచి 6.7గా నిర్ణయించింది. దీని వెనుకలో కోతలు, ఆదాయపు పన్ను సడలింపు, ప్రభుత్వ పెట్టుబడుల వేగవంతం కీలక కారణాలుగా ఉన్నాయి. కానీ అధిక సుంకం రేట్లు ఎగుమతి రంగంపై ఒత్తిడి తెచ్చే అవకాశం ఉందని ప్రస్తావించింది. ప్రభుత్వ పెట్టుబడుల వేగంమంవైపు ప్రపంచ క్రెడిట్ రేటింగ్ సంస్థ గ్లోబల్ భారత వృద్ధి అంచనాను 6.5% వద్ద స్థిరంగా ఉంచింది. దేశీయ డిమాండ్ బలంగా కొనసాగుతుందని, అనుకూలమైన రుతుపవ




పెట్టుబడుల వేగం దీనికి ఊతమిస్తాయని తెలిపింది. దేశంలో అధిక సుంకం రేట్లు ఎగుమతి రంగంపై ఒత్తిడి తెస్తాయి. కానీ కొత్త జీఎస్టీ సంస్కరణలతో ద్రవ్య ఆర్థిక విధానం సపోర్ట్ చేస్తుందని తన నివేదికలో తెలిపింది. అయితే, 2026-27 ఆర్థిక సంవత్సరం కోసం అంచనాను 20 తగ్గించి 6కి నిర్ణయించింది. ఇది కొంత జాగ్రత్తను సూచిస్తుంది. అయితే, అమెరికా, ఫ్రాన్స్, ఇటలీ వంటి ప్రాంతాలలో ప్రైవేట్ వినియోగ వృద్ధి బలహీన పడింది. అభివృద్ధి చెందుతున్న ఆర్థిక వ్యవస్థలలో కొన్ని ఊహించని వృద్ధిని సాధించాయి. కానీ బ్రెజిల్లో వ్యవసాయ ఉత్పత్తి గణనీయంగా పెరగడం, భారతదేశంలో జీడీపీ డిఫ్లేటర్ తగ్గడం వంటి అంచనా వేసిన 4.1% కంటే తక్కువలో కూడా ఇది 3% సమీపంలోనే ఉంటుందని తెలిపింది. ఆహార ధరల ద్రవ్యోల్బణం తగ్గడం, బలమైన దేశీయ సరఫరా, ఎగుమతి ఆంక్షలు దీనికి కారణాలుగా ఉన్నాయి. కూడా భారత ద్రవ్యోల్బణ అంచనాను 3.2%కి తగ్గించింది. మొత్తంగా సంస్కరణలు, ద్రవ్య విధాన సడలింపు, ప్రభుత్వ పెట్టుబడులు భారత ఆర్థిక వ్యవస్థను బలోపేతం నివేదికలు చెబుతున్నాయి.

# హైయ్యస్ట్ బిజినెస్ చేసిన సినిమాల్లో ఓజి ప్లేస్ ఎక్కడ ఉంది అంటే



ఒకప్పుడు 50 కోట్ల ప్రీ రిలీజ్ బిజినెస్‌కే ఆశ్చర్యపోయేవాళ్ళు కానీ ప్యాన్ ఇండియన్ ట్రెండ్ మొదలైన తర్వాత బిజినెస్ రేంజ్ వందల కోట్లకు చేరిపోయింది. మరీ ముఖ్యంగా స్టార్ హీరోల సినిమాల రేంజ్ అమాంతం అలా పై పైకి వెళ్లిపోతుంది. మరి ఈ లిస్టులో ఓజి ప్లేస్ ఎక్కడుంది..? అసలు టాలీవుడ్‌లో హైయ్యస్ట్ బిజినెస్ చేసిన సినిమాలేంటి..?ఓజి.. ఓజి.. తెలుగు సినిమాకు ఇప్పుడు ఓజి ఫీవర్ పట్టుకుంది. ట్రైలర్ విడుదలయ్యాక అంచనాలు మరింత పెరిగిపోయాయి. సుజీత్ స్టైలిష్ మేకింగ్, పవన్ గ్యాంగ్ స్టర్ లుక్.. మాఫియా బ్యాక్‌డ్రాప్ అన్నీ టెంప్ట్ చేస్తున్నాయి. ఓజి.. ఓజి.. తెలుగు సినిమాకు ఇప్పుడు ఓజి ఫీవర్ పట్టుకుంది. ట్రైలర్ విడుదలయ్యాక అంచనాలు మరింత పెరిగిపోయాయి. సుజీత్ స్టైలిష్ మేకింగ్, పవన్ గ్యాంగ్ స్టర్ లుక్.. మాఫియా బ్యాక్‌డ్రాప్ అన్నీ టెంప్ట్ చేస్తున్నాయి. మామూలుగానే పవన్ సినిమా అంటే బిజినెస్‌కు రెక్కలొస్తాయి.. ఓజికి ఇంకాస్త ఎక్కువే. వరల్డ్ వైడ్‌గా 170 కోట్లకు పైగానే బిజినెస్ చేసింది ప్యాన్ ఇండియన్ రిలీజ్ అవుతున్నా.. మిగిలిన హీరోలతో పోలిస్తే పెద్దగా ఓజిని ప్రమోట్ చేయలేదు పవన్. మామూలుగానే పవన్ సినిమా అంటే బిజినెస్‌కు రెక్కలొస్తాయి.. ఓజికి ఇంకాస్త ఎక్కువే. వరల్డ్ వైడ్‌గా 170 కోట్లకు పైగానే బిజినెస్ చేసింది %ూ+%. ప్యాన్ ఇండియన్ రిలీజ్ అవుతున్నా.. మిగిలిన హీరోలతో పోలిస్తే పెద్దగా ఓజిని ప్రమోట్ చేయలేదు పవన్.దాంతో మేజర్ షేర్ తెలుగు నుంచే రావాలి. 300 కోట్లకు పైగా వసూలు చేస్తేనే ఓజి సేఫ్ అవుతుంది. టాలీవుడ్ టాప్ 10 హైయ్యస్ట్ బిజినెస్ చేసిన సినిమాల్లో ఓజి కూడా ఒకటి. దాంతో మేజర్ షేర్ తెలుగు నుంచే రావాలి. 300 కోట్లకు పైగా వసూలు చేస్తేనే ఓజి సేఫ్ అవుతుంది. టాలీవుడ్ టాప్ 10 హైయ్యస్ట్ బిజినెస్ చేసిన సినిమాల్లో ఓజి కూడా ఒకటి.దీనికంటే ముందు దేవర 182 కోట్లు, సైరా 187 కోట్ల బిజినెస్ చేసాయి.200 కోట్లకు పైగా బిజినెస్ చేసిన సినిమాలు కూడా తెలుగులో చాలానే ఉన్నాయి. దీనికంటే ముందు దేవర 182 కోట్లు, సైరా 187 కోట్ల బిజినెస్ చేసాయి.200 కోట్లకు పైగా బిజినెస్ చేసిన సినిమాలు కూడా తెలుగులో చాలానే ఉన్నాయి. రాధే శ్యామ్ 202 కోట్లు.. గేమ్ ఛేంజర్ 221 కోట్లు.. ఆదిపురుష్ 240 కోట్లు.. సాహో 270 కోట్లు.. సలార్ 345 కోట్లు.. బాహుబలి 2 సినిమాకు 352 కోట్లు.. కల్కి 370 కోట్లు.. ట్రిపుల్ ఆర్ 451 కోట్లు.. పుష్ప 2 సినిమా 617 కోట్లతో ముందున్నాయి. ఇప్పుడు ఓజి రేసులోకి వచ్చింది. రాధే శ్యామ్ 202 కోట్లు.. గేమ్ ఛేంజర్ 221 కోట్లు.. ఆదిపురుష్ 240 కోట్లు.. సాహో 270 కోట్లు.. సలార్ 345 కోట్లు.. బాహుబలి 2 సినిమాకు 352 కోట్లు.. కల్కి 370 కోట్లు.. ట్రిపుల్ ఆర్ 451 కోట్లు.. పుష్ప 2 సినిమా 617 కోట్లతో ముందున్నాయి. ఇప్పుడు ఓజి రేసులోకి వచ్చింది.

# తన దగ్గరకు వచ్చిన సినిమాను గోపీచంద్‌కు ఇచ్చేసిన ప్రభాస్.



ప్రస్తుతం పాన్ ఇండియా సినిమాలకు కేరాఫ్ అడ్రస్ గా మారిపోయాడు ప్రభాస్. బాహుబలితో మొదలై మొన్నటి కల్కి వరకు ప్రభాస్ చేసిన సినిమాలన్నీ పాన్ ఇండియా చిత్రాలే. ఇప్పుడు డార్లింగ్ చేతిలో ఉన్న అరడజను సినిమాలు కూడా పాన్ ఇండియా మూవీసే. ది రాజా సాబ్, ఫౌజి, స్పిరిట్, సలార్ 2, కల్కి 2 తో పాటు ప్రశాంత్ వర్మతోనూ ఓ క్రేజీ మూవీ చేస్తున్నాడు ప్రభాస్. మరోవైపు డార్లింగ్ క్లోజ్ ఫ్రెండ్ అయిన గోపీచంద్ మాత్రం ఈ మధ్యన వరుస పరాజయాలతో సతమతవుతున్నాడు. సిటీమార్ తర్వాత అతను చేసిన సినిమాలన్నీ బాక్సాఫీస్ వద్ద బోల్తా కొట్టాయి. ఆరడగుల బుల్లెట్టు, పక్కా కమర్షియల్, రామబాణం, భీమా సినిమాలన్నీ ఆడియెన్స్ ను నిరాశపర్చాయి. అయితే గతేడాది రిలీజైన విశ్వం మాత్రం యావరేజ్ గా నిలిచింది. శ్రీను వైట్ల తెరకెక్కించిన ఈ కామెడీ ఎంటర్ టైనర్ గోపీచంద్ కెరీర్ ను కాస్త గాడిలో పెట్టింది. ఇదిలా ఉంటే ప్రభాస్ ఫ్రెండ్స్ యువీ క్రియేషన్స్ అనే ప్రొడక్షన్ బ్యానర్ ను నడుపుతున్నారు. ఈ బ్యానర్ లో తెరకెక్కే సినిమాల విషయంలో ప్రభాస్ ఇన్వాల్వ్‌మెంట్ డైరెక్ట్ గా లేకపోయినప్పటికీ ఆయన సలహాలు సూచనలు మాత్రం తప్పక ఉంటాయి.అలా సుమారు పదేళ్ల క్రితం ఒక సినిమా కథ ప్రభాస్ దగ్గరకు వచ్చిందట. కొత్త దర్శకుడు అయినా కథ బాగా నచ్చిందట. అయితే అప్పటికే తాను బాహుబలి సినిమాతో బిజీగా ఉన్నాడట. దీంతో డైరెక్టర్ ను వెయిట్ చేయించడం ఇష్టం లేని ప్రభాస్ ఇదే సినిమా కథను తన స్నేహితుడు గోపీచంద్ కు చేయమని చెప్పాడట. ప్రభాస్ సూచనల మేరకు గోపీచంద్ కూడా కథ విన్నాడట. అతనికి కూడా స్టోరీ తెగ నచ్చేసిందట. దీంతో వెంటనే ఓకే చెప్పాడట. ఆ తర్వాత సినిమా పట్టాలెక్కడం, సూపర్ హిట్ అవ్వడం చకా చకా జరిగిపోయాయి. పైగా ఈ సినిమాలో గోపీచంద్ అప్పియరెన్స్ అప్పట్లో సెన్సేషన్ అయ్యింది. స్టైలిష్ లుక్ లో అదరగొట్టేశాడు మ్యాచో స్టార్. ఇంతకీ ఆ సినిమా ఏంటో చాలా మందికి అర్థమై ఉంటుంది. యస్. ఆ మూవీ పేరు జిల్.'మా వందే' హీరోకు కేరళ కోర్టు నోటీసులు.. కారణమిదే2014లో రిలీజైన గోపీచంద్ స్టైలిష్ యాక్షన్ ఎంటర్ టైనర్ జిల్. రాధా కృష్ణ తెరకెక్కించిన ఈ సినిమాలో రాశీ ఖన్నా హీరోయిన్ గా నటించింది. కాగా దీని తర్వాత ఇదే రాధాకృష్ణ డైరెక్షన్ లో రాధేశ్యామ్ అనే సినిమా చేశాడు ప్రభాస్. కానీ ఇది అంచనాలను అందుకోలేకపోయింది.

# బిగ్ బాస్ ఫేమ్ రీతూ చౌదరితో రిలేషన్ నిజమేనా





ప్రస్తుతం బిగ్ బాస్ లో ఉంటోన్న రీతూ చౌదరిపై టాలీవుడ్ హీరో ధర్మమహేష్ భార్య గౌతమి సంచలన ఆరోపణలు చేసింది. తన భర్తతో రీతూ అఫైర్ పెట్టుకుందంటూ ఎన్నోసార్లు అర్ధరాత్రి ఇంటికి తీసుకొచ్చాడంటూ సీసీటీవీ వీడియోలు షేర్ చేసింది. ముఖ్యంగా తాను గర్భంతో ఉన్నప్పుడు మహేశ్, రీతూ బాగా దగ్గరైపోయరని గౌతమి వాపోయింది. ప్రస్తుతం ధర్మ మహేష్– రీతూ చౌదరీల ప్రైవేట్ వీడియోలు సామాజిక మాధ్యమాల్లో వైరల్ గా మారాయి. దీనిపై నెటిజన్లు భిన్న రకాలుగా స్పందిస్తున్నారు. అయితే బయట జరుగుతున్న ఈ వ్యవహారం గురించి బిగ్ బాస్ లో ఉన్న రీతూ చౌదరికి తెలిసే అవకాశం లేదు. ఒకవేళ తెలిసినా ఆమె ఎలా స్పందిస్తుందో చూడాలి. అయితే గౌతమి ఆరోపణలు, రీతూ చౌదరితో రిలేషన్ షిప్ లపై హీరో ధర్మ మహేశ్ స్పందించాడు. ఓ మీడియాతో మాట్లాడిన అతను..' బయట ఎవరో ఏదో అనుకుంటున్నట్లు నాకు, రీతూకు మధ్య ఏం లేదు. మేమిద్దరం మంచి ఫ్రెండ్స్ మాత్రమే! తనను ఒక ఫ్రెండ్‌లా మాత్రమే చూస్తాను. మా బెడ్‌రూమ్ ఫుటేజీలు ఉన్నాయంటోంది కదా.. కావాలంటే రిలీజ్ చేసుకోమనండి. తను (గౌతమి) నా కొడుకుని నాకు చూపించడం లేదు. ఈ వ్యవహారంతో నేను పూర్తిగా డిప్రెషన్‌లో మునిగిపోయాను. సెటిల్మెంట్ చేస్తేనే నా బిడ్డను చూపిస్తామన్నారు. ఈ లాగుతున్నారో అర్థం కావడం లేదు. నేను ఎంతో కష్టపడి సంపాదించుకున్న పేరును నాశనం చేసింది. తను అన్నీ అబద్ధాలే చెప్తోంది. నేనున్న ఇంటిని కూడా ఖాళీ చేయించింది. నేనుండే ఇంటి యజమానికి నేను డ్రగ్స్ వ్యాపారం చేస్తానని అబద్ధాలు చెప్పింది. దాంతో అతడు భయపడిపోయి ఇంట్లో నుంచి వెళ్లిపోమన్నాడు. నేను డ్రగ్స్ తీసుకోవడం కాదు కదా.. కనీసం వాటిని ఎప్పుడూ చూడలేదు. సరే.. ఆమె విడాకులు కావాలంటోంది కదా. అందుకు నేను కూడా రెడీగా ఉన్నాను. ప్రశాంతంగా విడిపోదామంటున్నాను. నా కొడుకుని నేనే చూసుకుంటాను' అని ధర్మ మహేశ్ చెప్పుకొచ్చాడు.

# ప్రియుడితో దొరికిపోతున్న సమంత.



గాడ్‌ఫాదర్‌లోని ఓ సీన్‌లో.. దొరికిపోయాం అన్నా అంటే.. అయితే అందరూ దొరికిపోండి అంటారు చిరంజీవి. సమంతను చూస్తుంటే ఈ డైలాగే గుర్తొస్తుందిప్పుడు. తన రిలేషన్ తెలిసేలా కావాలనే ఓపెన్ అవుతున్నారేమో.. ఇక తాను సింగిల్ కాదని చెప్పడానికే ప్రయత్నిస్తున్నారేమో అనిపిస్తుంది ఈమె తీరు చూస్తుంటే..! సేమ్ వీడియోతో మళ్లీ ట్రెండ్ అవుతున్నారు స్యామ్.విడాకుల తర్వాత సమంత కాన్సన్‌ట్రేషన్ అంతా బాలీవుడ్‌పైనే ఉంది. తెలుగు ఇండస్ట్రీకి రమ్మన్నా రావట్లేదు. పైగా సినిమాల కంటే ఎక్కువగా వెబ్ సిరీస్‌లు మాత్రమే చేస్తున్నారీమే. విడాకుల తర్వాత సమంత కాన్సన్‌ట్రేషన్ అంతా బాలీవుడ్‌పైనే ఉంది. తెలుగు ఇండస్ట్రీకి రమ్మన్నా రావట్లేదు. పైగా సినిమాల కంటే ఎక్కువగా వెబ్ సిరీస్‌లు మాత్రమే చేస్తున్నారీమే.రెండేళ్ల కింద విజయ్ దేవరకొండ ఖుషీ సినిమాలో నటించాక.. తెలుగులో కనిపించడమే మానేసారు స్యామ్. ప్రస్తుతం ఈమెపై క్రేజీ రూమర్స్ వస్తున్నాయి. కొన్నేళ్లుగా బాలీవుడ్ దర్శకుడు రాజ్ నిడిమోరుతో సమంత డేట్ చేస్తున్నట్లు ప్రచారం జరుగుతుంది. రెండేళ్ల కింద విజయ్ దేవరకొండ ఖుషీ సినిమాలో నటించాక.. తెలుగులో కనిపించడమే మానేసారు స్యామ్. ప్రస్తుతం ఈమెపై క్రేజీ రూమర్స్ వస్తున్నాయి. కొన్నేళ్లుగా బాలీవుడ్ దర్శకుడు రాజ్ నిడిమోరుతో సమంత డేట్ చేస్తున్నట్లు ప్రచారం జరుగుతుంది.సమంత నటించిన ఫ్యామిలీ మ్యాన్ 2, సిటాడెల్ సిరీస్‌లను తెరకెక్కించిన దర్శకుల్లో రాజ్ ఒకరు. మరో దర్శకుడు. ఈ ఇద్దరూ తెలుగు వాళ్లు. కొన్ని రోజులుగా దర్శకుడు రాజ్ నిడుమోరుతో తరుచూ జంటగా కనిపిస్తున్నారు సమంత. తాజాగా ఒకే జిమ్‌లో కలిసి కనిపించారు ఈ ఇద్దరూ.సమంత నటించిన ఫ్యామిలీ మ్యాన్ 2, సిటాడెల్ సిరీస్‌లను తెరకెక్కించిన దర్శకుల్లో రాజ్ ఒకరు. మరో దర్శకుడు ఈ ఇద్దరూ తెలుగు వాళ్లు. కొన్ని రోజులుగా దర్శకుడు రాజ్ నిడుమోరుతో తరుచూ జంటగా కనిపిస్తున్నారు సమంత. తాజాగా ఒకే జిమ్‌లో కలిసి కనిపించారు ఈ ఇద్దరూ.ఆ మధ్య ఓ పార్టీలో.. ఆ తర్వాత పికిల్‌బాల్ స్పోర్ట్స్ ఈవెంట్, కామన్ ఫ్రెండ్స్ పార్టీ, తర్వాత తిరుమలలో.. మొన్నామధ్య ఒకే కార్‌లో కలిసే కనిపించారు రాజ్ సమంత. తాజాగా ముంబైలోని జిమ్ దగ్గర కలిసి కనిపించారు. ఆ మధ్య ఓ పార్టీలో.. ఆ తర్వాత పికిల్‌బాల్ స్పోర్ట్స్ ఈవెంట్, కామన్ ఫ్రెండ్స్ పార్టీ, తర్వాత తిరుమలలో.. మొన్నామధ్య ఒకే కార్‌లో కలిసే కనిపించారు రాజ్ సమంత. తాజాగా ముంబైలోని జిమ్ దగ్గర కలిసి కనిపించారు.ఈ వీడియో వైరల్ అవుతుందిప్పుడు. ప్రస్తుతం స్యామ్ నటిస్తున్న రక్త్ బ్రహ్మండ్ తెరకెక్కిస్తున్నది రాజ్ డికే ద్వయమే. ఇదంతా చూస్తుంటే తాను సింగిల్ కాదని స్యామ్ హింట్ ఇస్తున్నట్లే అనిపిస్తుంది. ఈ వీడియో వైరల్ అవుతుందిప్పుడు. ప్రస్తుతం స్యామ్ నటిస్తున్న రక్త్ బ్రహ్మండ్ తెరకెక్కిస్తున్నది రాజ్ డికే ద్వయమే. ఇదంతా చూస్తుంటే తాను సింగిల్ కాదని స్యామ్ హింట్ ఇస్తున్నట్లే అనిపిస్తుంది.

# రోజు రోజుకు గ్లామర్ డోస్ పెంచుతున్న చిట్టి.



చాలా మంది ముద్దుగుమ్మలు ఒకటి రెండు సినిమాలతో క్రేజ్ తెచ్చుకొని బిజీ హీరోయిన్స్ గా మారిపోతున్నారు. ఈమధ్యటాలీవుడ్ ఇండస్ట్రీలో కొత్త అందాలు ప్రేక్షకులను ఆకట్టుకుంటున్నాయి. యంగ్ హీరోయిన్స్ వరుస సినిమాలతో రఫ్ఫాడిస్తున్నారు.శ్రీలీల, రష్మిక, మీనాక్షి చౌదరి.. ఇలా యంగ్ బ్యూటీస్ అందరూ బిజీ బిజీగా గడిపేస్తున్నారు. చాలా మంది ముద్దుగుమ్మలు ఒకటి రెండు సినిమాలతో క్రేజ్ తెచ్చుకొని బిజీ హీరోయిన్స్ గా మారిపోతున్నారు. ఈమధ్యటాలీవుడ్ ఇండస్ట్రీలో కొత్త అందాలు ప్రేక్షకులను ఆకట్టుకుంటున్నాయి. యంగ్ హీరోయిన్స్ వరుస సినిమాలతో రఫ్ఫాడిస్తున్నారు. చాలా మంది ముద్దుగుమ్మలు ఒకటి రెండు సినిమాలతో క్రేజ్ తెచ్చుకొని బిజీ హీరోయిన్స్ గా మారిపోతున్నారు. ఈమధ్యటాలీవుడ్ ఇండస్ట్రీలో కొత్త అందాలు ప్రేక్షకులను ఆకట్టుకుంటున్నాయి. యంగ్ హీరోయిన్స్ వరుస సినిమాలతో రఫ్ఫాడిస్తున్నారు.శ్రీలీల, రష్మిక, మీనాక్షి చౌదరి.. ఇలా యంగ్ బ్యూటీస్ అందరూ బిజీ బిజీగా గడిపేస్తున్నారు. అలాగే పై ఫొటోలో కనిపిస్తున్న వయ్యారి కూడా.. తొలి సినిమాతోనే భారీ హిట్ అందుకుంది. తన అందంతో కుర్రాళ్ళ గుండెల్లో ప్రింట్ అయ్యింది ఫరియా అబ్దుల్లా.శ్రీలీల, రష్మిక, మీనాక్షి చౌదరి.. ఇలా యంగ్ బ్యూటీస్ అందరూ బిజీ బిజీగా గడిపేస్తున్నారు. అలాగే పై ఫొటోలో కనిపిస్తున్న వయ్యారి కూడా.. తొలి సినిమాతోనే భారీ హిట్ అందుకుంది. తన అందంతో కుర్రాళ్ళ గుండెల్లో ప్రింట్ అయ్యింది ఫరియా అబ్దుల్లా.అందం అమాయకత్వం కలబోసినా అందాల భామ ఫరియా అబ్దుల్లా. ఈ ముద్దుగుమ్మను అంత ఈజీగా ఆమెను మర్చిపోలేరు ఆడియన్స్. జాతిరత్నాలు సినిమాతో ప్రేక్షకులను గిలిగింతలు పెట్టి కవ్వించి నవ్వించింది ఫరియా అబ్దుల్లా.అందం అమాయకత్వం కలబోసినా అందాల భామ ఫరియా అబ్దుల్లా. ఈ ముద్దుగుమ్మను అంత ఈజీగా ఆమెను మర్చిపోలేరు తొలి సినిమాలో అమాయకంగా కనిపించి ఆకట్టుకుంది. ఆతర్వాత వరుసగా సినిమాలు చేసింది. లైక్ షేర్ అండ్ సబ్‌స్క్రైబ్, రావణాసుర, ఆ ఒక్కటీ అడక్కు,మత్తు వదలరా 2 సినిమాల్లో నటించింది ఈ బ్యూటీ. ఈ సినిమాల్లో రెండే హిట్స్.ఈ ముద్దగుమ్మ తొలి సినిమాలో అమాయకంగా కనిపించి ఆకట్టుకుంది. ఆతర్వాత వరుసగా సినిమాలు చేసింది. లైక్ షేర్ అండ్ సబ్‌స్క్రైబ్, రావణాసుర,హిట్ అయ్యాయి. ఇక సోషల్ మీడియాలో ఈ అమ్మడు చాలా యాక్టివ్ గా ఉంటుంది. గ్లామర్ డోస్ పెంచేసి ప్రేక్షకులను కవ్విస్తుంది ఈ వయ్యారి భామ. నెట్టింట ఓ రేంజ్ లో రచ్చ చేస్తోంది.హీరోయిన్ గా 5 సినిమాలు చేస్తే కేవలం రెండు సినిమాలు మాత్రమే హిట్ అయ్యాయి. ఇక సోషల్ మీడియాలో ఈ అమ్మడు చాలా యాక్టివ్ గా ఉంటుంది. గ్లామర్ డోస్ పెంచేసి ప్రేక్షకులను కవ్విస్తుంది ఈ వయ్యారి భామ. నెట్టింట ఓ రేంజ్ లో రచ్చ చేస్తోంది.

# దాదాసాహెబ్ ఫాల్కే అవార్డ్ అందుకున్న మోహన్ లాల్

## వరల్డ్ మలయాళీ కౌన్సిల్ శుభాకాంక్షలు.



మలయాళీ సూపర్ స్టార్ మోహన్ లాల్ గురించి ప్రత్యేకంగా చెప్పక్కర్లేదు. దక్షిణాదిలో అత్యధిక డిమాండ్ ఉన్న హీరోలలో ఒకరు. అద్భుతమైన నటనతోపాటు విభిన్న కంటెంట్ ప్రాధాన్యత ఉన్న సినిమాలతో ప్రేక్షకులను అలరిస్తున్నారు. భాషతో సంబంధం లేకుండా సినీప్రియులను మెప్పిస్తున్నారు. తాజాగా ఆయనకు కేంద్ర ప్రభుత్వం దాదాసాహెబ్ ఫాల్కే అవార్డ్ ప్రకటించిన సంగతి తెలిసిందే.ప్రతిష్టాత్మక దాదాసాహెబ్ ఫాల్కే అవార్డు అందుకున్న మలయాళ నటుడు, దర్శకుడు, నిర్మాత మోహన్‌లాల్‌కు వరల్డ్ మలయాళీ కౌన్సిల్, ఆల్ ఇండియా మలయాళీ అసోసియేషన్ అభినందనలు తెలియజేశాయి. ఢిల్లీలోని విజ్ఞాన్ భవన్ లో మంగళవారం (సెప్టెంబర్ 23న) 71వ జాతీయ చలనచిత్ర అవార్డుల ప్రదానోత్సవం అట్టహాసంగా జరిగింది. ఈ కార్యక్రమంలో రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము అవార్డులతోపాటు ప్రశంసాపత్రాలను అందజేశారు. ఈ క్రమంలోనే మలయాళీ సూపర్ స్టార్ మోహన్ లాల్ ప్రతిష్టాత్మక దాదాసాహెబ్ ఫాల్కే పురస్కారం అందుకున్నారు. దాదాపు 40 ఏళ్లుగా సినిమా ప్రపంచంలో ఆయన చేస్తున్న కృష్టికి కేంద్ర ప్రభుత్వం ఈ పురస్కారంతో సత్కరించింది. జవాన్ చిత్రానికి గానూ షారుఖ్ ఖాన్, ట్వల్త్ ఫెయిల్ సినిమాకు గానూ విక్రాంత్ మాస్సే ఉత్తమ నటులుగా అవార్డ్స్ అందుకున్నారు. మిసెస్ ఛటర్జీ వర్సెస్ నార్వే సినిమాకు గానూ ఉత్తమ నటిగా రాణీ ముఖర్జీ జాతీయ అవార్డ్ అందుకున్నారు. షనల్ అవార్డు మెడల్‌ని మెడలో వేసుకోవడానికి ప్రయత్నిస్తూ ఇబ్బంది పడుతుండగా.. పక్కనే కూర్చున్న రాణి ముఖర్జీ ఆ విషయాన్ని గమనించి షారుఖ్‌కి సాయం చేసింది. షారుఖ్ మెడల్‌ని రాణి సరిచేసి అతడి మెడలో వేసింది. ఆ తర్వాత, రాణి తన ఫోన్‌లో సెల్ఫీ కెమెరాను ఆన్ చేసి, మెడల్ ఎలా ఉందో షారుఖ్‌కు చూపించింది. అనంతరం షారుఖ్ కూడా తనకు మెడల్ వచ్చిందంటూ తన పర్సనల్ మేనేజర్ పూజా దాద్లానీకి చూపించాడు. ప్రస్తుతం ఇందుకు సంబంధి ,ంచిన వీడియో వైరల్‌గా మారింది.భారతదేశ చలనచిత్ర పరిశ్రమలో అత్యున్నత గౌరవమైన ఈ అవార్డు, భారతీయ సినిమా వృద్ధి, అభివృద్ధికి గణనీయమైన కృషి చేసిన వ్యక్తులను గుర్తిస్తుంది.వరల్డ్ మలయాళీ కౌన్సిల్ గ్లోబల్ వైస్ చైర్మన్, గుజరాత్‌లోని ఆల్ ఇండియా మలయాళీ అసోసియేషన్ అధ్యక్షుడు దినేష్ నాయర్, మోహన్‌లాల్ సాధించిన విజయానికి ప్రశంసలను వ్యక్తం చేశారు. ఆయన అంకితభావం, కృషి మలయాళీలు, కేరళీయులు గర్వపడేలా చేశాయని పేర్కొన్నారు. "నాలుగు దశాబ్దాలుగా 400 కి పైగా చిత్రాలతో తనదైన ముద్ర వేశారు మోహన్‌లాల్. ఆయన అద్భుతమైన సినిమా ప్రయాణం ఇది, ఆయన ప్రతిభ, బహుముఖ ప్రజ్ఞ, నిరంతర శ్రేష్ఠత సాధనకు ఇది నిదర్శనం" అని నాయర్ అన్నారు.

Printed, Published & Owned by CH. Rajkumar, Published at H.no. 5-5-616, Kothirampur.Dist- Karimnagar 505001. TELANGANA State printed at SRI BALAJI PRINTING PRESS, H.NO.4-4-55, Tilak Road, Karimnagar -505001,
Head office: 2-66-121/122 near ramky one Marvel gajullaramaram Quthbulapur medchal Malkajgiri district. TELANGANA STATE. CHIEF EDITOR : K.SRAVAN KUMAR 9866330400 , RNI. NO. APTEL/2010/35724. EMAIL:Peoplesnews0909@gmail.com